ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : మొదటి రోజు)

శుక్రవారము, 12 ఫిబ్రవరి, 1993

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు·)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

వ్యవసాయానికి పరిశ్రమ హోదా

*7984–సర్వశ్రీ డి· ముకుందరెడ్డి (పెదపల్లి), జె· రత్నాకరరావు (బుగ్గారం):– వ్యవసాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయానికి పరిశ్రమ హోదాను యిమ్మనుకు కేంద్రప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దాని ప్రధానలక్షణాలేవి;

(ఇ) అందుమ్మై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడిగిందా; అయినచో, అందుకు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రత్యుత్తరమేమి?

వ్యవసాయశాఖమంత్రి (శ్రీ కె· జనారెడ్డి):– (అ) ఈ విషయమ్మై రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎటువంటి అధికార సమాచారం అందలేదు·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

శ్రీ జె· రత్నాకరరావు:– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడిగిందా, లేదా అనేది మంత్రిగారు చెప్పలేదు· కేంద్ర ప్రభుత్వం అడిగితే ఏమి చెప్పారో సవివరంగా చెప్పాలి· ఇంతకుముందు కేంద్ర మంత్రి శ్రీ బలరాం జక్కరీగారు పేపర్లలో స్టేటుమెంటు కూడా ఇచ్చారు· కనుక కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయానికి పరిశ్రమ హోదాను ఇమ్మని విషయంలో ఏమ్మైనా అడిగారా, లేదా?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కె. జానారెడ్డి:– ఈ ప్రశ్న వేసేప్పటికి, మున్న సమాధానం చెప్పడప్పటికి మాకు ఎటువంటి సమాచారం కేంద్ర ప్రభుత్వం నుంచి అందలేదు అందుచేత ఈ విధంగా సమాధానం చెప్పడం జరిగింది. కాని నిన్న రాత్రి అందలేదు . అందుచేత ఈ రోజు సమాధానం చెప్పడం జరిగింది. కాని నిన్న రాత్రి సమాచారం అందింది మార్నింగ్ ఒక టీఫ్ మినిష్టర్స్‌తో ఒక కాన్ఫరెన్స్ ఉంటుంది. డాక్టర్ల అగ్రికల్చర్ మినిస్టర్ అందులో ఎజెండాను కూడా పంపుతామని సమాచారం అందింది. ఆ తరువాత చర్చించి తగినటువంటి సమాధానం ఇవ్వడం జరుగుతుంది

శ్రీ కె. సాయిరెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, ప్రశ్నలోని మొదటి భాగానికి సమాధానం చెబుతూ నిన్న సాయంత్రం సమాచారం అందింది, ఎందుకని మళ్ళీ ప్రశ్నలు వేస్తారంటే కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని చెప్పారు. అధ్యక్షా, ప్రశ్నలోని (ఇ) భాగమును చూడండి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడిగిందా వ్రాతపూర్వకంగానో పరిశ్రమ పోదా ఇటు విషయంలో, మీరు ఏమ్మైనా చెప్పారా, చేసారో ఏమి చెప్పారో మాకు చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి:– ఆ విషయం స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎటువంటి సూచనలు, అభిప్రాయాలు అడగలేదని చెప్పాను.

శ్రీ ఎమ్ రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– నేను అవకాశం ఇవ్వడం లేదు.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– మీరు అగ్రికల్చరిస్టు కాదు. మీకు మన్ను తెలియదు, దుబ్బ తెలియదు.

మిస్టర్ స్పీకర్:– జీవితంలో మీరు ఒక్కరూ తప్ప మేమంతా అగ్రికల్చరిస్టులం. అగ్రికల్చరిస్టులు ఎవరో తెలుసుకోవాలని చెబుతున్నాను. మన్ను తెలియదు, దుబ్బ తెలియదు అనడం ఏమిటి? You must say apology.

మానవుని అవయవాలు తొలగింపుపై నియంత్రణ

2– *5669–సర్వశ్రీ పి. అశోకగజపతిరాజు (విజయనగరం), టి. ఆదినారాయణ (కోదూరు), టి. పెంచలయ్య:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్యకీయ సంబంధమైన వినియోగము కొరకు మానవశరీరధాతువులను (టిష్యూ) అవయవాలను ఉపయోగించుటకు, శరీరముల నుండి వాటిని తొలగించుటకు, వ్యాపార నిమిత్తమునకు, వ్యాప్తి నియంత్రణలేని విషయం వాస్తవమేనా;

(ఆ) వీరవారు మానవుని అవయవాల వ్యాపారంపట్ల ప్రలోభంచెంది, మైనర్ పిల్లల దోపిడీకి పాల్పడుచున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయినచో, దీనిని నివారించుటకు లేక కనీసం ఈ అలవాటును నియంత్రణ చేయుటకు ప్రభుత్వం కైకొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరపున శ్రీ ఎం., ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):- (ఆ) అవునండి

ఇట్టి సంఘటనలు ఎవీ ప్రభుత్వం దృష్టికి ఇప్పటివరకు రాలేదు·

(ఇ) కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై ఒక శాసనాన్ని తీసుకువస్తున్నది·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this is a very serious matter. It deals with the sale of human organs. For part (a) of the question, the Minister has replied 'yes', admitting that there is this evil practice is continuing in the state of Andhra Pradesh. For answer to (b) No such incident was brought to the notice of Government and for (c) Legislation has been contemplated by Government of India.This evil practice is in the weaker Sections and poorer Sections in the State of Andhra Pradesh. It is a permanent incapacitation for life; it is a very serious matter. The Government must definietly create an awareness to this problem pending legislation. The Minister has stated that a legislation is pending with Government of India. Is the State Government sleeping over this matter? Let the Government atleast getup as a responsible Government.

[illegible] ఈ విషయమై ప్రభుత్వమెంటు రెస్పాన్సిబులిటీ ఫీల్ అవుతున్నది [illegible] ఎముల్లో 5-2-1990 వ తేదీన డెసిషన్ తీసుకున్నది· ఈ విషయంలో ఎంత నుండి ఇన్నప్పటికీ – 9-2-90వ తేదీన కేబినెట్ మొట్టమొదటి సారిగా బిల్లును తీసుకుని రావాలని తీర్మానము చేయడం జరిగింది· స్టేట్ లెవల్‌లో 28-2-90 తేదీన డ్రాఫ్ట్ బిల్ తయారు చేయడం జరిగింది· కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది· దాని మీదట కేంద్ర ప్రభుత్వము ఇమిడియేట్‌గా ఒక బిల్లును తీసుకుని వస్తున్నాము, రాజ్యసభలో ప్రవేశపెట్టాము, కానిస్టిట్యూషనల్‌గా – స్టేట్ గవర్నమెంటు ప్రత్యేకముగా బిల్లును తీసుకుని రావాలసిన అవసరం లేదు, కానిస్టిట్యూషను 252 సెక్షను ప్రకారం – స్టేట్ గవర్నమెంటు తీర్మానము పాసు చేసినట్లయితే స్టేట్ కూడా కవరు అవుతుందని చెప్పారు· రాష్ట్ర ప్రభుత్వము దీని మీద పరిశీలన చేసి దీనిలో ఉన్నటువంటి

ప్రధానమైన అంశాలు పోలీసు అనే ఉపకోవడమే కాదు – లీగల్‌గా రాష్ట్ర లిస్టులో ఉంటే ఉపయోగంగా ఉంటుంది అనుకుంటూ లీగల్ ఒపినియన్ కూడా దీని మీద తీసుకున్నాము· కేంద్ర ప్రభుత్వము చట్టము – కానిస్టిట్యూషనల్‌గా మార్పు వచ్చే వరకూ – చల్లుబడి అవుతుంది· అవరోధము ఏమీ లేదు· బిల్లు తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తున్నాము· అవరోధం ఏమీ లేదు·

శ్రీ డి· శివరామరాజు:– మైనర్ పిల్లలను ఈ వ్యాపారానికి ఉపయోగించుకుంటున్న విషయం నిజమేనా అని ప్రశ్నించినప్పుడు మంత్రిగారి సమాధానంలో అట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వ దృష్టికి యిప్పటివరకు రాలేదు అని చెప్పారు· పిల్లలను ఎత్తుకుని పోయారని (ఎ) కు సమాధానం చెప్పారు· కేంద్ర మంత్రి శ్రీ జి· ఎంకటస్వామిగారి మునుమడును ఎత్తుకుని పోయారు· రోజూ పత్రికలలో యిటువంటి సంఘటనలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి· ఈ గుడ్డి ప్రభుత్వానికి యివేమీ తెలియవా····

శ్రీ కె· రోశయ్య:– ఈ ప్రభుత్వము గుడ్డిది కాదు, అవిటిది కాదు, చవిటిది కాదు· ఈ ప్రభుత్వము శక్తివంతమైనది· ప్రశ్నల ద్వారా ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినది· పత్రికల వారు వ్రాస్తూ ఉంటారు – ఆ వార్తలు ఆధారము చేసుకుని నేను జవాబు చెప్పే దానికి ప్రయత్నం చేస్తే మరొక తీవ్రమైన ఆరోపణ చేస్తారు· ఏదైనా కంప్లయింటు ఉంటే – పోలీసు పరిధిలోనికి వస్తుంది· అది పోలీసు మీనిష్టరుగారు చూస్తారు· అటువంటి కేసులు కనుక ఉన్నట్లయితే – We will get correct answer ప్రాక్టీసు ఉన్నది, పత్రికలలో వస్తున్నవి వార్తలు అని అంటే – దేశంలో అన్ని రాష్ట్రాలలో జరుగుతున్నటువంటి పత్రికలలో వార్తలు చదువుతున్నాము, చూస్తున్నాము· ఆ వార్తలు యదార్థము అనే చెప్పే దానికి – నేను సిద్ధంగా లేను· ఈ దురలవాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము పెట్టినటువంటి· పనిష్‌మెంట్ మా దృష్టిలో చాలా తక్కువగా కనపడుతున్నది· వాళ్లకంటే మా బిల్లులో పెట్టినటువంటి నిబంధన అక్రమంగా వ్యవహరించిన వారి మీద కఠినంగా వ్యవహరించే నిబంధనలు ఉన్నాయి· కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేసిన డ్రాఫ్ట్ బిల్లులు పెట్టుకుని మాశాము· ఆ దృష్టితో ఈ రాష్ట్ర ప్రభుత్వము ఆలోచిస్తుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను·

సికింద్రాబాద్ జగదలహూర్‌ల మధ్య ఎస్·కోవ· 16 పై రాకపోకల రద్దు

3–

*7905–శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి (బాలకొండ):– రోడ్లు, భవనములశాఖామంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) సికింద్రాబాద్, జగదల్‌హూర్‌ల మధ్య జాతీయరహదారి నెం· 16 దాల రద్దుగా నున్న విషయం వాస్తవమేనా;

(ఆ) రోడ్డు అధ్వాన్న పరిస్థితిలో వున్నందున పరకిటి, కరీంనగర్‌ల మధ్య చాలా ప్రమాదాలు జరిగిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ)· అయినవో, రాకపోకలు· కదిపిని -తగ్గించుటకు· తోడ్పు పాడ్డానంతవరకు మరమ్మతులను చేపట్టుటకు తీసికొన్న చర్యలేవి?

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి):– (అ) అవునండీ·

(ఆ, ఇ):– లేదండీ· ప్రస్తుతం ఉన్న సింగిల్ టిన్ క్యారేజీ మూలంగా వాహనాల రాకపోకలకు అసౌకర్యం కలుగుతున్నది· దానిని జాతీయ రహదారుల ప్రమాణం మేరకు ఇంకా పటిష్టపరచడం జరగలేదు· జాతీయ రహదారులపైన ఎప్పటికప్పుడు అవసరమయిన మరమ్మత్తులను నిర్వహిస్తున్నారు·

Sri K.B. Suresh Reddy:- Sir, the National Highway No.16 between Nizamabad and Jagadalpur, as rightly pointed out by the Minister, has become very busy. Many accidents took place between Perkit and Karimnagar because of the single lane. The Minister has pointed out that the road is a single lane and due to that many accidents are taking place. This road has been upgraded as National Highway but still it is a single line road. I would like to know from the Minister when this road will be upgraded; what is the quantum of funds allocated for upgradation and the steps taken to ease the traffic flow. Is there any proposal to construct a bridge across Pedavagu? Is there any proposal with the Government to extend the National Highway from Nizamabad to Nanded because Nanded is a pilgrim centre and also a big business centre?

శ్రీ జ·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, 1990 ఫిబ్రవరిలో ఈ రోడ్డును నేషనల్ హైవేగా మార్చడం జరిగింది· అనాటి నుంచి ఈ రోడ్డు మీద 4·5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది· ఈ కరెంట్ సంవత్సరంలో 1·5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలనే తలంపుతో ప్రభుత్వము ఉన్నది· ఎక్సిడెంట్స్ జరిగిన మాట నిజమే· కాని అవి రోడ్డు వలన జరిగిన ఏక్సిడెంట్స్ కాదని మనవిచేస్తున్నాను· 182 యాక్సిడెంట్స్ 1990 నుంచి జరిగితే నిజాంబాదు నుంచే ఈ రోడ్డు మీద 14 మాత్రమే రోడ్డు వలన జరిగినట్లుగా మా రికార్డ్స్ వలన తెలుస్తున్నది· 11·5 పర్సంటు మాత్రమే· 70 కోట్ల రూపాయలతో బాగు చేయాలనే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది· కొత్తగా 9 జాతీయరహదారుల్ని తీసుకోవాలనే మాట ఉన్నది· అందులో నిజామాబాదు – జగదల్‌పూర్ రహదారి ఒకటి· విత్తూరు – కర్నూలు జాతీయ రహదారి వేయడం జరిగింది· పెద్దవాగుపై వంతెన నిర్మాణము పరిశీలనలో ఉన్నది· అవ్వగానే – వంతెన నిర్మాణము ఇమిడియేట్‌గా తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ వి· నాగేశ్వరరావు (ఖమ్మం):- నిజాంబాదు నుంచి ఖమ్మంమీదుగా సూర్యాపేట ఖమ్మం నుంచి భద్రాచలం మీదుగా వెళ్ళుతుంది· భద్రాచలం చాలా పవిత్రమైన స్థలం· స్పీకరుగారు, ముఖ్యమంత్రిగారు తరచు భద్రాచలం సందర్శిస్తూ ఉంటారు శ్రీరామనవమికి వెడతారు· ఏక్సిడెంట్స్ జరిగినప్పుడల్లా చెబుతున్నాయి ఈ రోడ్డు సింగిల్ రోడ్డు ఉన్నది· ఈ రోడ్డు డబుల్ రోడ్డు చేయవలసిన అవసరం ఉన్నది భద్రాచలం వరకు రోడ్డు వెడల్పు చేయడానికి మీరు దీనికి ఫండ్స్ రిలీజ్ చేయిస్తారా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- దీనిని నేషనల్ హైవేగా ప్రపోజల్ పంపించాము ఫండ్స్ రావడాన్ని బట్టి ఈ కార్యక్రమం చేపడతాము·

శ్రీ వి· నాగేశ్వరరావు:- భద్రాచలం పవిత్రమైన స్థలము ముఖ్యమంత్రిగారు స్పీకరుగారు, ముఖ్యమంత్రిగారు వస్తూ ఉంటారు ఈ రోడ్డు [illegible] మీదుగా - మా కానిస్టిట్యూయన్సీలో ఉంది - భద్రాచలం నుండి [illegible] జగదల్‌పూర్ వరకు పోతుంది భద్రాచలం వరకు ఈ రోడ్డు వెడల్పు చేయడానికి [illegible] ఫండ్ కెటాయించుతారా? అని అడుగుతున్నాను

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:- ఈ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి [illegible] తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను 70 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది ఈ ప్రతిపాదనల వలన· నిధులు వచ్చిన వెంటనే రోడ్డు వెడల్పు, స్ట్రెంథనింగ్ చేయడం జరుగుతుంది·

శ్రీ యస్· వందేబాబునాయుడు (కుప్పం):- కొత్తగా నేషనల్ హైవే రోడ్ గురించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు ఏ ఏ రోడ్లు పంపించారు· వీటూరులో కర్నూలు - నీటూరు రోడ్డును నేషనల్ హైవేగా చేస్తున్నట్లుగా ప్రకటించారు· వర్క్స్ ఎప్పుడు ప్రారంభిస్తారు? ఫండ్స్ ఏవిధంగా? మన రాష్ట్రానికి నేషనల్ హైవేకు సంబంధించి రావలసినటువంటి ఫండ్స్ పూర్తిగా రావడం లేదు [illegible] ఉన్నది· ఈ ప్రభుత్వము ఏ విధంగా ఆ ఫండ్స్ రాబట్టడానికి ప్రయత్నం [illegible]

50 శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి.- వీటూరు, కర్నూలు రోడ్డు [illegible] కోసము అర్డర్స్ ఇవ్వడం జరిగింది· దాన్ని నేషనల్ హైవే 18 గా ప్రభుత్వము గుర్తించడం జరిగింది· బహుశా మార్చి ఆఖరినాటికి దీన్ని కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనం చేయడం జరుగుతుంది· నిధుల కోసము ప్రతివారము కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరుగుచున్నది· కావలసిన నిధులు రాకపోయినా, మినిమమ్ మెయింటెనెన్స్ చేయడానికి కావలసిన నిధులు మంజూరు కాబోతున్నాయని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎస్· వందేబాబునాయుడు:- మనకు రావలసిన నిధులు సక్రమంగా రావడం లేదు· అందువల్ల కొత్త రోడ్లు వెయడానికి వీలులేకపోతున్నది· 9 నేషనల్ హైవేస్ రోడ్లు

వివరాలను చెప్పమనండి. ప్రధానమంత్రిగా మన రాష్ట్రానికి చందినవారున్నారు. కనుక ఫండ్సు మీరు ఇప్పుడు తెప్పించకపోతే ఎప్పుడు తెప్పిస్తారు.

మిస్టర్ స్పీకర్ – ఆ 9 రోడ్ల వివరాల గురించి పంపమని చెబుతాను.

శ్రీ జె సి దివాకర్‌రెడ్డి – నాకేమీ అబ్జెక్షన్ లేదు ఇవ్వడానికి. గతములో ఎప్పుడు ఫండ్సు బాగా బ్రహ్మాండంగా ఇచ్చాయి.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – ఆ ఫిగర్స్ చెప్పమనండి.

Mr. Speaker:- You send the figures and names of roads.

Sri J.C. Divakar Reddy:- Alright Sir.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) – జగదల్‌పూర్ జాతీయ రహదారి సంగతి గురించి మంత్రిగారు చెప్పారు. ఈ విషయం 4 సంవత్సరాల నుండి నడుస్తున్నది కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, రాగానే చేస్తామని అంటున్నారు. గతములో కూడా ఈ రోడ్డు మరమ్మత్తు గురించి మేము చాలా సార్లు అడిగినప్పుడు, యుద్ధ ప్రాతిపదిక మీద చేయబోతున్నామని అన్నారు. ఇది ఎంత కీలకమైనదో తెలియనిది కాదు. భద్రాచలమే కాకుండా, భద్రాచలం నుండి విశాఖపట్నం నుండి పోయేదానికి చాలా కీలకమైన రోడ్డు ఇది. దీనికి టాప్ ప్రయారిటీ ఇవ్వవలసి వుంది. దానితోపాటుగా, సూర్యాపేట నుండి భద్రాచలం దాకా వున్న రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది. అక్కడ పేపరు మిల్లొకటి వుంది. అక్సిడెంట్స్ జరుగుతున్నాయి. రోడ్డును వైడన్ చేయవలసిన అవసరం ఉంది. బండ్లు విరిగిపోయే పరిస్థితి వుంది. మొత్తం రోడ్డు మరమ్మత్తు చేయాలి. ఏలూరు పోయే దానికి కూడా కేసరి బ్రిడ్జి ఇంకా పూర్తి కాలేదు. మొత్తం ట్రాఫిక్‌నంతా డైవర్ట్ చేశారు. అది మంత్రిగారికి తెలుసు. వారు స్వయంగా వచ్చి చూచారు. కనీసం వారి మరమ్మత్తయినా చేయిస్తారా?

శ్రీ జె సి దివాకర్‌రెడ్డి.– సభ్యులు కొంత కన్‌ఫ్యూజన్ అవుతున్నట్లున్నది నేషనల్ హైవే 16 అనేది కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి – రావు – మేము క్లియర్‌గా చెప్పాము. కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. We are very clear.

Mr. Speaker - Just listen to me. Both of you are clear. I doubt that I am not clear. తుదా తప్పకుండా వుంటానని – పాలసీ గురించి అడగడం లేదు. అందువల్ల I am not clear.

శ్రీ కె· జానారెడ్డి:– ఈ ప్రశ్న వేసేప్పటికి, మొన్న సమాధానం చెప్పేడప్పటికి మాకు ఎటువంటి సమాచారం కేంద్ర ప్రభుత్వం నుంచి అందలేదు· అందువల్ల ఈ విధంగా సమాధానం చెప్పడం జరిగింది· కాని నిన్న రాత్రి అందలేద · అందువల్ల ఈ విధ – సమాధానం చెప్పడం జరిగింది· కాని నిన్న రాత్రి సమాచారం అందింది· మార్చి 6వ తేది, వీళ్ళ మినిష్టర్స్‌తో ఒక కాన్ఫరెన్సు ఉంటుంది, డ్రాఫ్ట్ అగ్రికల్చర్ పాలసీని ఎజెండాను కూడా పంపుతామని సమాచారం అందింది 6వ తేదీన చర్చల తరువాత మీ తగినటువంటి సమాధానం ఇవ్వడం జరుగుతుంది

శ్రీ కె· సాయిరెడ్డి (వుజూరాబాద్) – అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం చెబుతూ నిన్న సాయంత్రం సమాచారం అందింది, 6వ తేదీన ముఖ్యమంత్రులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని చెప్పారు· అధ్యక్షా, ప్రశ్నలోని (ఇ) భాగమును చూడండి· కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడిగిందా వ్యవసాయానికి పరిశ్రమ హోదా ఇవ్వ విషయంలో, మీరు ఏమైనా చెప్పారా, చెబితే ఏమి చెప్పారో మాకు చెప్పండి·

శ్రీ కె· జానారెడ్డి:– ఆ విషయం స్పష్టంగా చెప్పడం జరిగింది· ఎటువంటి సూచనలు, అభిప్రాయాలు అడగలేదని చెప్పాను

శ్రీ ఎమ్ రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా,····

మిస్టర్ స్పీకర్:– నేను అవకాశం ఇవ్వడం లేదు·

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:– మీరు అగ్రికల్చరిస్టులు కాదు· మీకు మన్ను తెలియదు, దుబ్బ తెలియదు·

మిస్టర్ స్పీకర్:– జీవితంలో మీరు ఒక్కరూ తప్ప మేమంతా అగ్రికల్చరిస్టులం· అగ్రికల్చరిస్టులు ఎవరో తెలుసుకోవాలని చెబుతున్నాను· మన్ను తెలియదు, దుబ్బ తెలియదు అనడం ఏమిటి? You must say apology.

మానవుని అవయవాలు తొలగించుటకై నియంత్రణ

2–

*5669–సర్వశ్రీ పి· అశోకగజపతిరాజు (విజయనగరం), డి వరప్రసాదరావు (కోదూరు), టి· పెంచలయ్య:– ముఖ్యమంత్రి గారిని ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్యకీయ సంబంధమైన వినియోగము కొరకు మానవకీవాణుధాతువులను (టిష్యూ) అవయవాలను ఉపయోగించుటకు, శరీరముల నుండి వాటిని తొలగించుటకు, వాటి వినిమయమునకు, ప్రస్తుతం నియంత్రణలేని విషయం వాస్తవమేనా;

వివరాలను చెప్పమనండి. ప్రధానమంత్రిగా మన రాష్ట్రానికి చందినవారున్నారు. కనుక ఫండ్సు మీరు ఇప్పుడు తెప్పించకపోతే ఎప్పుడు తెప్పిస్తారు?

మిస్టర్ స్పీకర్:- ఆ 9 రోడ్ల వివరాల గురించి పంపమని చెబుతాను.

శ్రీ జె. గీవాకరరెడ్డి - నాకేమీ అబ్జెక్షన్ లేదు ఇవ్వడానికి. గతములో - ఎప్పుడు ఫండ్సు బాగా చిన్నపిల్లగా ఎస్తున్నాయి.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - ఆ ఫిగర్స్ చెప్పమనండి.

Mr. Speaker:- You send the figures and names of roads.

Sri J.C. Divakar Reddy:- Alright Sir.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర).- జగదల్‌పూర్ జాతీయ రహదారి సంగతి గురించి మంత్రిగారు చెప్పారు. ఈ విషయం 4 సంవత్సరాల నుండి నడుస్తున్నది కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, రాగానే చేస్తామని అంటున్నారు. గతములో కూడా ఈ రోడ్డు మరమ్మత్తు గురించి మేము చాలా సారులు అడిగినప్పుడు, యుద్ధ ప్రాతిపదిక మీద చేయ బోతున్నామని అన్నారు. ఇది ఎంత కీలకమైనదో తెలియనిది కాదు. భద్రాచలమే కాకుండా, భద్రాచలం నుండి విశాఖపట్టణం నుండి పోయేదానికి చాలా కీలకమైన రోడ్డు ఇది. దీనికి టూప్ ప్రయారిటీ ఇవ్వవలసి వుంది. దానితోపాటుగా, సూర్యాపేట నుండి భద్రాచలం దాకా వున్న రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది. అక్కడ పేపరు మిల్లొకటి వుంది ఆక్సిడెంట్స్ జరుగుచున్నాయి. రోడ్డును వెడెన్ చేయవలసిన అవసరం ఉంది. బండ్లు పిరిగిపోయే పరిస్థితి వుంది. మొత్తం రోడ్డు మరమ్మత్తు చేయాలి. ఏలూరు పోయే దానికి కూడా కేసరి బ్రిడ్జి ఇంకా పూర్తి కాలేదు. మొత్తం బ్యూరోక్రసీనంతా డ్రైవర్ చేశారు. అది మంత్రిగారికి తెలుసు. వారు స్వయంగా వచ్చి చూచారు. కనీసం వారి మరమ్మత్తయినా చేయిస్తారా?

శ్రీ జె సి దివాకరరెడ్డి:- సభ్యులు కొంత కన్‌ఫ్యూజన్ అవుతున్నట్లున్నది నేషనల్ హైవే 16 అనేది కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి - రావు - మేము క్లియర్‌గా చెప్పాము. కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు We are very clear.

Mr. Speaker - Just listen to me. Both of you are clear. I doubt that I am not clear. తుచా తప్పకుండా వుంచుతామని - పాలసీ గురించి అడగడం లేదు. అందువల్ల I am not clear.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– సురేష్‌రెడ్డిగారు నేషనల్ హ్యాపే 16 గురించి అడిగారు. ఇది నిజామాబాదు, కరీంనగర్ మరియు అదిలాబాదుకు; ఇక్కడ పోయే రోడ్డు. అయితే, వీళ్లు అడుగుతున్నది, సూర్యాపేట నుండి పోయే .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి. ఈ సబ్జెక్టు నాకు తెలుసు గనుక, అది క్లియరీగా రాలేదు. ఇది మీ రోడ్డు కాదు. నిజామాబాదు, జగ్దల్‌పూర్ పోయేది – మాధవరెడ్డి పార్లమెంటు మెంబరుగా వున్నప్పుడు – వయా కరీంనగర్, జగ్దల్‌పూర్, కరీంనగర్ మంథని, కాళేశ్వర్ పోయే రోడ్డు మీదకి దిన్ని టర్న్ చేసి, ఆయన పార్లమెంటు మెంబరుగా వున్నప్పుడు దీన్ని వయా చెన్నూరు తీసుకుపోవడం జరిగినది; ఇది నిజామాబాదు రోడ్డు. మీరు ఈ రోడ్డుకు సంబంధము కాదు కనుకనే, అప్పుడు చాన్స్ ఇద్దామనే మాచాను. I don't say that this is the correct figure. అందువల్లనే ఇప్పుడు చెప్పిన తరువాతనే నేను చెప్పాను.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కికల్):– ఎవరు ఏ రోడ్డును గురించి చెబితే ఆ రోడ్డు వారికి చెందినట్లేనా?.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఈ ప్రయత్నము చేసి, అనాడే తప్పింది. ఈవాళ చెబితే ఘనకార్యం అవుతుందా? నేను వయా మంథని పట్టుకుపోతే, దాన్ని మాధవరెడ్డిగారు టర్న్ చేశారు.

శ్రీ జె. రత్నాకరరావు:– జగ్దల్‌పూర్‌కు రోడ్డు ఏదయితే పోతున్నదో, కోరుట్ల, జగిత్యాల, జగిత్యాల, ధర్మపురి నుండి పోతుంది. ఈ 2 సంవత్సరాల నుండి దానిమీద ఒక 10 కి.మీ. రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది. మీకు కూడా తెలుసు. మెయింటినెన్స్ చేయడం లేదు. కనీసం మెయింటినెన్స్ అయినా చేయించండి దీనికి కాలపరిమితి వుందా? మన టరమ్ ఒకటిన్నర సంవత్సరం వుంది. ఈ లోగా ఎన్ని నేషనల్ హ్యాపేస్ చేస్తారు? ఈ లోగా హుర్రీ అవుతాయని మేము పూర్తి చెప్పుకొన్నాము.

శ్రీ కె. సాయిరెడ్డి:– మంత్రిగారు కరీంనగర్‌కు పోతుందని చెబుతున్నారు. కరీంనగర్‌కు పోదు ఇది. చంద్రబాబునాయుడుగారు చెప్పినప్పుడు, ఆంధ్రప్రదేశ్‌కు నేషనల్ హ్యాపేస్‌కు సంబంధించినంతవరకు సరియైన వాటా లభిస్తున్నది ఇది వాస్తవము. నేను ఇంకా ముందుకు పోయి చెబుతున్నది ఏమంటే, తెలంగాణా ప్రాంతానికి నేషనల్ హ్యాపేస్ ఇవ్వడంలో చాలా తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇదొక్కటి తప్ప, వేరే నేషనల్ హ్యాపే లేదు. వివేకానందరెడ్డిగారి నియోజకవర్గం ద్వారా, రత్నగిరి నుండి సిరొంచ నేషనల్ హ్యాపేకు ప్రపోజల్ పంపారు; తాడిపత్రి, మంతెని మాదేపూర్ ద్వారా. అయితే మంత్రిగారు,

స్పీకర్‌గారు మాట్లాడుకొని, ఏదో ప్రపోజల్ పంపామంటే మేము సంతోషించాము· అది కూడా రిటర్న్ అయినట్లుగా మొన్న పేపరులో వచ్చింది· మన రాష్ట్రములో ఎన్ని నేషనల్, హైవేస్‌కు ప్రపోజల్స్ పంపారు? కనీసం జిల్లా కేంద్రాలను కలిపే ప్రతిపాదన వుందా లేదా? మంత్రిగారి దగ్గర వివరాలున్నాయని అంటున్నారు· దయచేసి చెప్పునీయండి·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– నేను చెప్పింది నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాదు అంటే ఆ ఏవున్స్ ద్వారా పోతుందని కాదు· ఆ జిల్లాలో పోతుందనే మాట నేను చెప్పాను· అది, యాక్చువల్‌గా నిజామాబాదు, జగిత్యాల, మంచిర్యాల, వెన్నూరు, అర్జునగుట్ట· ఈ ప్రాంతాల గుండా·····

మిస్టర్ స్పీకర్:– వారు అడిగేది వయా కరీంనగర్, వయా పెద్దపల్లి, మంథెనీ, కాళేశ్వర్ ఏదయితే వోవాలో, జగ్దల్‌పూర్ దగ్గర ఆ రోడ్డు పోయేది హెడ్‌క్వార్టర్స్ నుండి పోలేదని – అవసరముంటే డైవర్ట్ చేయండి· లేకపోతే దానికైనా ఇవ్వండి·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– మంచిదండి·

Sri K. Sai Reddy:- When the Hon'ble Minister is saying that he has got the details, kindly let him say Sir. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న· 3–4 జిల్లాలకు సంబంధించింది· మంత్రిగారి దగ్గర వివరాలున్నాయని అన్నారు· చెప్పనీయండి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఇందాక తమరికి మనవిచేశాను· ఇది ఈ ప్రాంతం నుండి పోయే రోడ్డు· మరొక ప్రతిపాదన కావాలంటే మనము పంపించవచ్చు· దానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు·

మిస్టర్ స్పీకర్:– ఇది వరకే ప్రపోజల్స్ వున్నాయి· దాన్ని కన్సిడర్ చేయించండి·

Sri J.C. Divakar Reddy:- There are nine proposals which are pending with the Central Government.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– జగ్దల్‌పూర్, భద్రాచలం అవసరం లేదు· మా ప్రాంతములో ప్రక్కనున్నది జగ్దల్‌పూర్· బస్టర్ స్టేట్ అంటారు దాన్ని·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– రాఘవరెడ్డిగారు అన్నట్లుగా ఎవరికి వారు వారి రోడ్డును గురించి మాట్లాడుతున్నారు· ఈ రాష్ట్రములో అన్ని రోడ్లు మన రాష్ట్ర శాసన సభకు రావు· రోడ్ల మధ్యలో వున్న ఏవున్స్‌లో డ్రెయినేజీ బాగా లేదు· వెడిపోయింది· రాష్ట్ర బడ్జెటు మనకు బాగా తెలుసు· డ్రెయినేజీకి సంబంధించి కొన్ని కోట్ల రూపాయలు వీలువగల పథకాలు కేంద్రం దగ్గర పెండింగులో వున్నాయి· అవన్నీ ఎక్స్‌పిడైట్

చేయించండి. వాటిని మంజూరు చెసుకుంటే, రోడ్లు రిపేర్ చేసుకొనే అవకాశం వుంటుంది. దానివల్ల లాభముంది. నా నియోజకవర్గములో వుంది. ఇవన్నీ పంపించాము. 3-4 సంవత్సరాల నుండి పెండింగులో వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పేది అవే. కాంప్రిహెన్సివ్ ప్లాన్స్ స్కీమ్సు అన్ని ఒక్కడ తయారు కావు. ఫీల్డ్ నుండే తయారవుతాయని .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అవి ఏవో ప్రిబెక్స్‌తో రిబర్స్ చేస్తున్నారు. 3 సంవత్సరాల నుండి రిబర్స్ అవుతున్నాయి స్కీములు. అవి రిబర్స్ కాకుండా ఒక స్పెషల్ ఆఫీసరును పంపించి, రిబర్స్ కాకుండా చూడండి.

Mr. Speaker:- Definitely, he will try.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ముఖ్యమంత్రిగారు పార్లమెంటులో పని చెశారు. నాలుగుసారులు మంత్రిగా పని చేసి వచ్చారు. ఎందుకు చెబుతున్నానంటే, క్వశ్చన్ వేసినప్పుడు, వేసిన ప్రశ్న ఏమిటి? వచ్చిన అన్సర్ ఏ విధంగా వచ్చింది? అన్సర్స్ ఏ పద్ధతులో వుండాలనేది కనీసం వారికయినా ట్రెయినింగ్ ఇవ్వాలి. ఎందుకంటే, చంద్రబాబు నాయుడుగారు ఏమి అడిగారు? మనకున్న మ్మెలెజి మీద కానీ, ఏదయినా కానీ తీసుకొని, ఏ ఏ రాష్ట్రాలకు నేషనల్ హైవేస్ మీద ఎంతెంత గ్రాంటు వుంటున్నది? మన రాష్ట్రం యొక్క గ్రాంటు ఎంత? రేషియో ప్రకారం వస్తున్నదా, లేదా? కిలోమీటరుకు ఎంత మెయింటెనెన్స్ గ్రాంటు వుంటుంది? కొత్త రోడ్లకు ఎంత వుంటుంది? అది ఏ విధంగా వస్తున్నది? వారు అడిగిన ప్రశ్న యొక్క ఉద్దేశమది. కేంద్రం నుండి ఫండ్సు సరిగ్గా వస్తున్నాయా అంటే, దాన్ని అన్సర్ చేయకుండా మంత్రిగారు దాటవేస్తున్నారు. దానికి వేరే ప్రశ్నలు వేస్తూ వుంటే, ఎలా? మరి ప్రతిపక్షాల వారు అంతా సహకరించాలి? సభ సక్రమంగా నడవాలి, హుందాగా నడవాలి. మీరూ, ముఖ్యమంత్రిగారు చెబితే, దీనికి అర్థం ఏమిటి? ఇప్పటికయినా కిలోమీటరుకు గ్రాంటు ఎంత వుంటుంది? కొత్త రోడ్లకు ఎంత వుంటుంది? కేంద్రము నుండి మనకు వచ్చే గ్రాంటు ఎలిజిబిలిటీ ఎంత? అది వచ్చిన తరువాత, ఏ ఏ రోడ్లు తీసుకోవలెననేది మనము తీర్మానించుకోవచ్చు. అసలు ఓరిజినాలిటీ కావలెననేది నా ఉద్దేశము. దయచేసి మంత్రులు ఆ విధంగా సమాధానము చెప్పాలని, తమరు ఆ విధంగా వారిచే చెప్పిస్తారని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అనేది నేషనల్ హైవేసీకు, ఈ రోడ్డుకు భేదం ఉంది.....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అసలు ఈ ప్రశ్నకూ, వాడు అడిగేదానికీ సంబంధం లేదు. నేషనల్ హైవే నెం. 16కు సంబంధించింది ఈ ప్రశ్న .....

(అంతరాయము)

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు:- ఫండ్స్ లేవన్నారు. కాబట్టి చెప్పాలి.

శ్రీ యం· రఘుమారెడ్డి:– నేను అడిగిన ప్రశ్న ప్రధాన ప్రశ్నకు అనుబంధ ప్రశ్న కాదేమో ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి·····

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– వారు నెంబర్ 16 గురించి అడిగారు, కాబట్టి – if they are having any doubt about NH 16, I am ready to answer.

శ్రీ యం· రఘుమారెడ్డి:– మేము నేషనల్ హైవేస్ గురించి అడుగుతున్నాం, కాని మీరేమో ఇది రిలవెంట్ కాదు, ఇంతే అని అనడం ఏమిటి? ఇది రిలవెంట్ అవునో కాదో దయచేసి మీరు రూలింగ్ ఇవ్వండి·····

Mr. Speaker:- Firstly you are not understanding the Point.

శ్రీ యం· రఘుమారెడ్డి:– మంత్రుల స్టాండర్డ్ అంతే అంటే మేము ఒప్పుకొంటాం కాని ఇదేమిటి? మీరు రూలింగ్ ఇవ్వండి·····

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– అభ్యంతర్ష, It is objectionable. I strongly object it Sir. వారి స్థాయి ఎంతో మాకు కూడా అర్థమవుతోంది·

Shri M. Raghuma Reddy:- Sir, it is quite relevant. Please give your ruling.

మిస్టర్ స్పీకర్:– రఘుమారెడ్డిగారూ, రోడ్ల విషయం చాలా ఇంపార్టెంట్ అని మేము సమయం కేటాయిస్తే ఇదేమిటి?·····

శ్రీ యం· రఘుమారెడ్డి:– ఈ సప్లిమెంటరీ అడగవచ్చో లేదో మీరు రూలింగ్ ఇవ్వండి·····

మిస్టర్ స్పీకర్:– అడగవద్దనలేదు· నేషనల్ హైవే రోడ్డుకూ, దీనికి భేదం ఉందని చెపుతున్నారు·····

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– ఇప్పుడు సభ్యుడు అడిగిన ప్రశ్న నేషనల్ హైవే నెం·16 కు సంబంధించింది· కాబట్టి దాని గురించి ఏది అడిగినా నేను వెంటనే సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను· వేరే క్వశ్చన్ ఏదైనా అడిగితే నాకు తెలిసినంతవరకు సమాధానం చెపుతాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మంత్రిగారు అన్నట్లుగా మేము కూడా నేషనల్ హైవే నెం· 16 గురించే అడుగుతున్నాము· మీరు ఫండ్స్ లేకుండా ప్లెడింగ్ చేయలేదు·

అందువల్ల కేంద్ర ప్రభుత్వం మెయింటెనెన్స్‌కు ఎంత గ్రాంటు ఇస్తోంది? అందుకు సార్ట్ ఏమిటి అని క్లియర్ క్వశ్చన్ అడిగాం· ఇది చాలా రెలవెంట్· దీనికి సమాధానం చెప్పమనండి·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, నేను కూడా అంతే క్లియర్‌గా సమాధానం చెప్పాను· నేషనల్ హైవే నెం· 16 కోసం 70 కోట్ల రూపాయల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించాము· ఫస్ట్ ఇయర్‌కు 4·5 కోట్లు ఇచ్చారు, ఈ సంవత్సరం 1·5 కోట్లు వస్తుంది· ఇయర్ బై ఇయర్ ఇస్తారు· ఒకేసారి 70 కోట్లు ఇచ్చినా ఖర్చు పెట్టడానికి సాధ్యం కాదు·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:– గతంలో 4·5 కోట్లు ఇచ్చారు, ఇప్పుడు 1·5 కోట్లు ఇస్తారని చెప్పారు కదా? ఇంకేం చేయమంటారో చెప్పండి·

శ్రీ యం· రఘుమారెడ్డి:– సార్ట్స్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగిన దానికి సమాధానం చెప్పారు·····

శ్రీ యం· రఘుమారెడ్డి:– నేషనల్ హైవేస్‌కు గ్రాంట్స్ ఇవ్వడానికి ఉన్న సార్ట్స్ ఏమిటి? అది చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– సార్ట్స్ ప్రకారమే ఇస్తున్నారని చెప్పారు·····

శ్రీ ఎన్· వందబాబునాయుడు:– మొత్తం 70 కోట్ల రూపాయలు రావాలి, గతంలో 4 కోట్లు పెండింగులకు ఇచ్చారు, ఇంకా కావాలంటే ఇప్పుడు 1·5 కోట్లు ఇస్తామన్నారని చెప్పారు· మేము అడిగేది ఏమిటంటే మెయింటెనెన్స్‌కు కిలో మీటరుకు ఎంత ఇస్తున్నారు? మొత్తం ఎంత ఇచ్చారు? మనకు రోడ్స్ స్ట్రెంథెనింగ్‌కు కానీ, కొత్త రోడ్లు వేయడానికి ఎలిజిబిలిటీ ఎంత? ఎంతమేరకు ఫండ్స్ రిలీజ్ అవుతున్నాయో చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– ఇది ఇంతగా లాగేది కాదు·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– చాలా క్లియర్‌గా చెప్పాను అధ్యక్షా· ఈ రోడ్డుకు పూర్తి నేషనల్ హైవే స్టాండర్డ్ 70 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని 1990 ఫిబ్రవరిలో దీనిని మేము నేషనల్ హైవేస్‌కు అప్పగించడం జరిగింది· దీనికి ఇప్పటివరకు 4·5 కోట్లు ఖర్చుపెట్టాము· ఈ సంవత్సరం 1·5 కోట్లు ఖర్చుపెడుతున్నాం· ఇదే మాట స్పష్టంగా చెప్పాను·

మిస్టర్ స్పీకర్:– సార్ట్స్ ప్రకారమే తెప్పిస్తున్నారా?

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– ఇవ్వమన్

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్ తీసుకొంటున్నాను·····

రవాణా శాఖామంత్రి శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా,···

(అంతరాయం)

Sri N.T. Rama Rao (Hindupur):- Kindly let the Hon'ble Minister take the advantage to give this House the clear information and answer. What are the Norms? Without any details they are trying to inform the House.

Mr. Speaker:- You are going towards talking other things.

ముఖ్యమంత్రి (శ్రీ కె· విజయభాస్కరరెడ్డి):– అధ్యక్షా, ఈ స్పెసిఫిక్ క్వశ్చన్‌కు ఇంతకంటే ఎక్కువ సమాచారం ఆయన ఇవ్వగలుగుతారా? ఇంకేమైనా కావాలంటే నోటీసు ఇవ్వండి·····

శ్రీ ఎస్·టి· రామారావు:– నార్మ్స్ ప్రకారం మీరు ఎంత క్లియిమ్ చేశారు, ఎంత వచ్చింది అని అడుగుతున్నాము·····

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఫలానా రోడ్ నెంబర్ 16 కు 70 కోట్లు అడిగాము, 4 కోట్లు ఖర్చుపెట్టాము, కోటి విల్లర ఖర్చు పెడుతున్నాము అని మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు· ఇంకేమైనా కావాలంటే సపరేట్ క్వశ్చన్ అడగండి, చెపుతాము·

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు చెబితే చాలని అన్నారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఇంతటితో వదలివేయండి· వారు 70 కోట్లు క్లియిమ్ చేశామన్నారు, నార్మ్స్ ప్రకారమే క్లియిమ్ చేశామన్నారు·····

శ్రీ ఎస్·టి· రామారావు:– నార్మ్స్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– నార్మ్స్ ఏమిటనేది టెక్నికల్ క్వశ్చన్· నార్మ్స్ ప్రకారమే క్లియిమ్ చేస్తారు··

శ్రీ పి· నాగేశ్వరరావు:– నార్మ్స్ ఏమిటి అనేది పర్సెంటేజ్ క్వశ్చన్· ఇప్పుడు ఆ ఇన్‌ఫర్మేషన్ లేకపోవచ్చు, తరువాత టేబుల్ మీద పెట్టవచ్చు· తరువాత టేబుల్‌పై పెడతామని చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– నార్మ్స్ ఏమిటనేది పంపుతారు·

పౌరసరఫరాల సంస్థ వెల్లిస్తున్న హమాలీ ఛార్జీలు

4–

*8014–సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి, బి· వెంకటేశ్వరరావు, డి· రాజగోపాల్ (ఆచంట), పి· రామయ్య (నిడుమోలు):– పౌరసరఫరాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదారా:

(అ) హమాలీ ఛార్జీలను సవరించుటకు పౌరసరఫరాల సంస్థకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) సదరు ఛార్జీలను ఆఖరుసారిగా ఎప్పుడు సవరించారు;

(ఇ) పౌరసరఫరాల సంస్థ నియమించిన హమాలీలకు యిస్తున్న హమాలీ ఛార్జీలు గాక యితర ప్రయోజనాలు యేమైనా కల్పించినారా; అయినచో ఆ వివరాలేవి; ప్రస్తుతం చెల్లిస్తున్న హమాలీ ఛార్జీలేవి?

పౌరసరఫరాల శాఖామంత్రి (శ్రీ పి· సాంబశివరాజు):– (అ) అవునండి·

(ఆ) హమాలీ చార్జీలను 1987లో సవరించడమయినది· 1· హైదరాబాదు, 2· అనంతపురం, 3· కరీంనగరు, 4· అదిలాబాదు, 5· కర్నూలు, 6· మెదక్, 7· నిజామాబాదు, 8· చిత్తూరు జిల్లాలలోనూ 9· మహబూబునగరు జిల్లాలోని నాగర్ కర్నూలు, బిజినేపల్లి, పెద్ద కొల్లపల్లి, మోనాపడ్ మండల స్థానకు పాయింట్లలోను 1992 డిశంబరు నుండి జిల్లా కలెక్టర్ల ప్రతిపాదనలు దృష్టిలో ఉంచుకొని హమాలీ చార్జీలు పెంచడమైనది· 1· నల్లగొండ జిల్లా, 2· రంగారెడ్డి జిల్లాలోని బోయినపల్లి, రామంతపురం మండల స్థానకుపాయింట్లలోను కలక్టర్ల ప్రతిపాదనలు దృష్టిలో ఉంచుకొని 1–2–1993 నుండి హమాలీ చార్జీలను పెంచడమైనది·

(ఇ) హమాలీ చార్జీలు కాకుండా ఎటువంటి ఇతర ప్రయోజనాలను సమకూర్చడం లేదు· పైన పేర్కొన్న 11 జిల్లాలకు సంబంధించి హమాలీ చార్జీలను క్వింటాలుకు రూ·1/– నుండి రూ· 1·50 పై·లకు పెంచడమైనది· మిగిలిన జిల్లాలలో ఈ చార్జీలు క్వింటాలుకు 80 పై· నుండి రూ· 1·20 పై· వరకు ఉన్నవి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు 11 జిల్లాలలో రూపాయినుంచి రూపాయిన్నర చేశామన్నారు· మిగతా జిల్లాలలోని హమాలీలకు వస్తువులేమైనా తక్కువ ధరకు దొరుకుతున్నాయా? 1987 నుంచి వారికి ఎందుకు వర్తింపజేయడం లేదు? అన్ని జిల్లాలలో సమానంగా వర్తింపజేయాలే కాని ఒక జిల్లాలో ఒక రకమైన ఛార్జీ ఇచ్చి, ఇంకో జిల్లాలో ఇంకో రకమైన ఛార్జీ ఇవ్వడం ఏమిటి? రెండవది వీరికి ఏ విధమైన బెనిఫిట్స్ లేవంటున్నారు· గ్యాచ్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ ఇలాంటివేమీ లేకుండా – మోసీ మోసీ ముసలాడు అయిన తరువాత ఏమీ లేకుండా ఇంటికి పోవాలని ప్రభుత్వ ఉద్దేశమా? వారికి ఏమీ

లేకుండా ఎందుకు చేస్తున్నది? అలాంటివేమైనా ఏర్పాటు చేయడానికి ఇప్పటికైనా పూనుకొంటారా?

శ్రీ పి· సాంబశివరాజు:– జిల్లా కలెక్టరు ప్రతిపాదనలు పంపిన 11 జిల్లాలలో అంగీకరించడం జరిగింది· 11 జిల్లాలకు చెందిన కలెక్టర్లు మాత్రమే ధార్జీలు పెంచాలని ప్రతిపాదనలు పంపారు కాబట్టి అక్కడ ఆ ప్రకారం పెంచడం జరిగింది· మిగతా జిల్లాలలో కూడా అక్కడి కలెక్టర్లు ప్రతిపాదనలు పంపితే పెంచడం జరుగుతుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఏది చేసినా రాష్ట్రం మొత్తంలో వర్తించేదిగా ఉండాలి కాని కొందరికి రూపాయిన్నర, కొందరికి రు· 1·20 పైసలు ఉండే పద్ధతి ఏమిటి?

శ్రీ పి· సాంబశివరాజు:– రెండవ ప్రశ్న మాకు డైరెక్టుగా హమాలీలతో సంబంధం లేదు· ముఠా మేస్త్రీలతో మాత్రమే సంబంధం, వారికి ఇస్తాము· ఎవరెవరు పంచు కొంటారనేది మాకు సంబంధంలేదు· హమాలీలతో ప్రభుత్వానికి డైరెక్టుగా సంబంధం లేదు కాబట్టి వారికి ఏమీ సదుపాయాలు ఇచ్చే ప్రశ్నలేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మంత్రిగారు మాకు సంబంధం లేదు అంటున్నారు· ఇచ్చే డబ్బు క్వింటాలుకు ఇంత అని ఇస్తారు· ఆ ప్రతిపదికమీద ఇస్తారు· 1982 లో సిఫారసులు చేస్తే 1983 లో వర్తింపజేశారు, అంటే నిర్ణయం తీసుకొనడానికి ఒక సంవత్సర కాలం పట్టింది· అధ్యక్షా, యిందులో ఒకచోట ఒక రకంగా మరొకచోట మరొక రకంగా ఉండటం సమంజసమా? అలా జరగడానికి కారణం ఏమిటి? అందరికీ ఒకే రకమైనా పద్ధతిని వర్తింపచేయడం మంచి పద్ధతి· నల్గొండ జిల్లాలో జరిగిన కలెక్టర్ల ప్రతిపాదనలను బట్టి హమాలీ చార్జీలను పెంచడం గురించి మంత్రిగారు చెప్పారు· క్వింటాలుకు రేటులో వ్యత్యాసాలు ఎందుకు వున్నట్లు మాకు తెలుపండి?

శ్రీ పి· సాంబశివరాజు:– అక్కడ వున్న ముఠామేస్త్రీలు మిగతా వారితో సమానంగా పనిచేస్తున్నారు· అలా మూటలు మోయడంలో యిచ్చేటువంటి రేట్లలో వ్యత్యాసాలు ఎందుకని అడగడం, కలెక్టర్లు, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ద్వారా మా దగ్గరకు రావడం జరిగింది· సమస్యపూర్వాపరాలను విచారణ చేసి చూస్తామనీ, పరిశీలిస్తామని చెపుతున్నాము·

శ్రీ పి· రామయ్య:– ప్రైవేటు వారి దగ్గర ముఠామేస్త్రీలకు, ప్రైవేటు వ్యాపారస్థులు కొన్ని బెనిఫిట్స్ యిస్తున్నారు· ప్రభుత్వం పనులు చేసే హమీలీలకూ మాకు సంబంధం లేదు అనడం వాస్తవం కాదు· రాఘవరెడ్డిగారు చెప్పినట్లువారికి కొంతవరకైనా కొన్ని కనీస సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది· కనుక వారికి గ్రూప్ ఇన్సూరెన్సు వంటి సౌకర్యాలు ఏమైనా ఏర్పాటు చేస్తారా? రెండోది యిప్పుడు ముఠామేస్త్రీలకు, కార్మికులకు సంబంధం లేదంటున్నారు· ముఠామేస్త్రీలు కూడా కార్మికులలో ఒక భాగమే· అటువంటప్పుడు మాకు సంబంధం లేదని తప్పించుకోవడం మంచి పద్ధతి కాదు· మాకు [illegible]

శ్రీ పి· సాంబశివరాజు:– గ్రూప్ యిన్సూరెన్సు వంటి సౌకర్యాలు కల్పించే ఆలోచన లేదండీ· మేము ఎటువంటి తేడాలూ చూపడం లేదు· మాకు వాటితో సంబంధం లేదు·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– ఈ హమాలీలు భారీ సంచులూ అవీ మోయడం వల్ల వారికి ఛెస్ట్‌కు సంబంధించిన, ఉదరానికి సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి· అందువల్ల అనేకమంది వణిపోతూవున్నారు· కనుక వీరికి మందులు యిప్పించే వసతి ఏర్పాటు మరియు ఈ గ్రూప్ ఇన్యూరెన్సు ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి· సాంబశివరాజు:– గ్రూప్ ఇన్యూరెన్స్ స్కీము గూర్చిగానీ, మెడికల్ సదుపాయాలు కల్పించే ఆలోచనగానీ మాకు లేదండీ·

శ్వాస్థ్యాయిగల స్వీరియోఫోనిక్ సౌండ్ పరికరము

5–

*7185–సర్వశ్రీ టి· పురుషోత్తమరావు, సి· నర్సిరెడ్డి (మక్తల్):– ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదులోని అనేక సినిమాహాళ్లలో, సినిమాలో గ్యాపిక్ చట్టాలకు విరుద్ధంగా శ్వాస్థ్యాయిగల స్వీరియో ఫోనిక్ సౌండ్ పరికరాన్ని అమర్చినట్టి విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి పరికరము ఎన్ని సినిమాహాళ్లలో వున్నది;

(ఇ) హాలు యజమానులు శబ్దాన్ని 110 నుండి 120 డెసిబిల్స్ వరకు పెంచుతున్నందున ప్రేక్షకులకు శ్రవణసంబంధ సమస్యలకు దారి తీస్తున్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో తప్పుచేస్తున్న హాలు యజమానులపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున, పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఇ) ఈ విషయమ్మై పోలీసులకు ఎట్టి ఫిర్యాదులు అందలేదు· సాధారణంగా థియేటర్సులో సౌండును 110 డెసిబుల్స్ కంటే తక్కువ మోతాదులో ఉపయోగిస్తారు అధ్యక్షా, యిక్కడ గౌరవ సభ్యులు ప్రశ్నవేశారు· మాకు ఈ విషయంలో ఏలాంటి రిపోర్టులు రాలేదు· వారు ఏ బేసిస్ మీద ఈ ప్రశ్న వేశారో మాకు తెలియదని గౌరవసభ్యులతో నేను చెపుతున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, మేము అనేది పెక్కు థియేటర్సులో యజమానులు తమ థియేటర్సులో నిబంధనలకు విరుద్ధంగా హై యింటెన్సు స్వీరియో ఫోన్సు అమర్చుకున్నారు, అవి ఎన్ని థియేటర్సలో? ఎక్కడో మీరు గమనించారా? దానిని యిన్నెపెక్ట్

పేశారా అని అడుగుతున్నామండీ· అలా వారు స్పందించకుండా మీరు తీసుకున్న చర్యలను గూర్చి మాకు వివరించండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రెగ్యులర్‌గా పోలీసు కమీషనరు అలా పట్ట విరుద్ధంగా జరుగకుండా థియేటర్లను చూస్తూ వుంటారు· సౌండు సిస్టమ్‌లో 110 డెసిబెల్స్ నుండి 120 డెసిబెల్స్ ఉన్నా అధునిక పరికరాలు కనుక హ్మా యింటెన్సిటీ ఉన్నంత కాదు· వీటిని ఇన్స్‌పెక్ట్ చేసినప్పుడు ఎక్కడా కూడా ఎలాంటి యాడ్వర్స్ రిమార్కులు రాలేదు– If the Hon'ble Member specifically points out any particular theatre or if he writes, I will get it once again verified by the concerned people. We will never go back to take action on those people if it is detrimental to the interests of the public.

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం అపక్రమంగా వుంది· ఈ రెండు సౌండు సిస్టమ్ మీద పేశారా? మేము అప్పుడప్పుడు సినిమాలకు వెళ్లినప్పుడు ఈ సౌండు కొన్ని థియేటర్లలో కొన్ని, హార్బర్ సినిమాలలోనూ యీ సౌండు సిస్టం ద్వారా సినిమాలకు వచ్చిన హార్ట్ పేషంట్లకు ప్రమాదం జరిగే అవకాశం వుంది· కనుక అసలు ఈ ఇన్‌స్పెక్షను వచ్చిన థియేటర్లకు మీరు వెళ్లి పరిశీలించడం జరిగిందా? కొన్ని చోట్ల ఈ సౌండు 110 డెసిబెల్స్ కన్నా ఎక్కువ గానే వుంటోంది·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– అధ్యక్షా, రామకృష్ణుడు చెప్పినట్లు సౌండు సిస్టం గూర్చి శ్రీ రామారావుగారికి బాగా తెలుసు· శ్రీ రామారావుగారి వాయిస్ వచ్చినప్పుడు ఒక విధంగా, విరంజీవికి యింకో విధంగా, హార్బర్, ఉద్యోకం కోసం ఆ ఎఫెక్ట్స్ కోసం సౌండు సిస్టంలో తేడాలుంటాయి· అవి బలంగా వున్న వారికి శక్తువగా, వీక్‌గా వున్నవారికి బలంగా వినిపించవచ్చు· స్టోర్, డ్రెలాగ్ వంటి వాటికోసం సౌండు ఆటోమేటిక్‌గా ఛేంజెస్ రికార్డింగులో వస్తాయి· అందుకే రామారావుగారు నవ్వుతూ వింటున్నారు·

శ్రీ యస్·టి· రామారావు:– ఎఫెక్టివ్‌గా వుండడం కోసం సౌండు వేరియేషన్స్ వుంటాయి· అవి భరించనంత తీవ్రంగా వుండవు· సౌండు ఆపరేషన్ విధానాన్ని బట్టి వాల్యూమ్ పెట్టడం బట్టి శ్రద్ధ తీసుకుంటున్నారా లేదాని అడుగుతున్నారు·

మిస్టర్ స్పీకర్:– సమాధానం వారు చెప్పారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– శ్రీ రామారావుగారు తమ వ్యక్తిగత అనుభవం చెప్పారు· ఈ సౌండు సిస్టం గ్యావిటీ, రికార్డింగు అందులో భాగంగా వాల్యూమ్స్ గురించి చెప్పారు· మాకు దాని గురించి స్పష్టంగా చెప్పండి· దీన్ని రెగ్యులర్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? సినిమాల్లో చేస్తున్నటువంటి ఆర్మర్లు స్టీరియోఫోనిక్ సిస్టమ్

చర్యలు తీసుకుంటున్నారు? సినిమాల్లో చేస్తున్నటువంటి అర్బన్ స్పీరియోఫోనిక్ సిస్టమ్ వాల్యూమ్ పెంచుతారా? దాని మీద చర్య తీసుకునే అవకాశం వున్నదా, లేదా?

Mr. Speaker:- Is it to be regularised?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి.– స్పెసిఫిక్‌గా ఎక్కడైనా, ఏదైనా జరుగుతున్నది అనే విషయం నా నోటీసుకు తెస్తే తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాము·

శ్రీ సివెవీ· విద్యాసాగరరావు:– స్పీరియో ఫోనిక్ సౌండు లో·····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– సౌండు అపరేషన్‌లో బుద్ధి పుట్టినట్లు మార్చేయడానికి వుండదు· రికార్డింగులోపల, స్క్రిప్టు లోపల, హావభావ ప్రకటనలను దృష్టిలో వుంచుకుని, స్పీకర్లు, అంప్లిఫ్లయర్స్‌లో రికార్డింగు పెరుగుతుంది, తగ్గుతుంది· అది మామూలుగా తెలిసినటువంటిదే·

ప్రపంచబ్యాంకు సహాయంతో రెఫరల్ ఆస్పత్రుల స్థాయిని పెంపుట

6–

*7279–శ్రీ టి· రాజేశ్వరరావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రపంచబ్యాంకు సహాయంతో రాష్ట్రంలోని రెఫరల్ ఆస్పత్రులన్నింటి స్థాయిని పెంచవలెనని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, అభివృద్ధి చేయదలచిన ఆస్పత్రులేవి;

(ఇ) తలపెట్టిన విస్తరణకై అంచనా వ్యయమెంత; అభివృద్ధి చేయదలచిన ప్రాంతములేవి?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక, విద్యుత్ శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) లేదండీ·

(ఆ) స్థాయి పెంచాలని ప్రతిపాదించిన ఆసుపత్రుల జాబితాను సభాసమక్షంలో ఉంచడమయింది·

(ఇ) ఈ ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయం రూ· 322·06 కోట్లు· అభివృద్ధి పరచాలని ప్రతిపాదించిన ప్రాంతాల వివరాలు కూడా సభాసమక్షంలో ఉంచడమయింది·

ప్రాజెక్టులో చేర్చిన జిల్లావారీ ఆసుపత్రుల జాబితా

ఆసుపత్రి కోడ్	పేరు	సంఖ్య	అభివృద్ధి స్వభావం	పెంచదలచిన స్థాయి పరిమాణం
(1)	(2)	(3)	(4)	(5)
	శ్రీకాకుళం			
డిహెచ్ 0100	తాలూకా ఆసుపత్రి, సోంపేట·	8	స్థాయిని పెంచడం	40
డిహెచ్ 0101	తాలూకా ఆసుపత్రి, ఆముదాలవలస·	4	స్థాయిని పెంచడం	40
ఎన్‌డబ్ల్యుకె 0101	కమ్యూనిటీ ఆసుపత్రి, కొత్తబొమ్మాలి·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యుకె 0102	కమ్యూనిటీ ఆసుపత్రి, రాజం·		,,	30
ఎన్‌డబ్ల్యుకె 0103	కమ్యూనిటీ ఆసుపత్రి, పోడూరు·		,,	30
ఎన్‌డబ్ల్యుకె 0104	ఎం·సి·హెచ్ ఆసుపత్రి, శ్రీకాకుళం		,,	100
ఎన్‌డబ్ల్యుకె 0105	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, పాలకొండ·		,,	30
ఎన్‌డబ్ల్యుకె 0106	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, బొక్కలి·		,,	30
వివి 0101	జీల్లా ఆసుపత్రి, శ్రీకాకుళం·	230	స్థాయిని పెంచడం	250
వివి 0102	కమ్యూనిటీ ఆసుపత్రి, పాలకొండ·	30	,,	100
వివి 0103	కమ్యూనిటీ ఆసుపత్రి, పాతపట్నం·	30	స్థిరీకరించిన ప్రమాణీకరణ	
వివి 0104	కమ్యూనిటీ ఆసుపత్రి, నరసన్నపేట·	30	స్థాయిని పెంచడం	40
వివి 0105	కమ్యూనిటీ ఆసుపత్రి, బొక్కలి·	30	,,	100
వివి 0106	కమ్యూనిటీ ఆసుపత్రి, పలస·	30	,,	50

(1)	(2)	(3)	(4)	(5)
	<u>శ్రీకాకుళం</u>			
వివి 0107	కమ్యూనిటీ ఆసుపత్రి, ఇచ్ఛాపురం·	30	స్థాయిని పెంచడం	50
వివి 0108	కమ్యూనిటీ ఆసుపత్రి, బారు·	30	,,	40
	<u>విజయనగరం</u>			
డిహెచ్ 0200	తాలూకా ఆసుపత్రి, గజపతినగరం·	6	స్థాయిని పెంచడం	30
డిహెచ్ 0201	తాలూకా ఆసుపత్రి, ఎస్·కోట·	10	,,	30
డిహెచ్ 0202	తాలూకా ఆసుపత్రి, పాలూర్·	16	,,	40
డిహెచ్ 0203	తాలూకా ఆసుపత్రి, బొబ్బిలి·	15	,,	40
డిహెచ్ 0204	తాలూకా ఆసుపత్రి, చీపురుపల్లి·	10	,,	30
ఎన్డబ్ల్యు 0201	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, విజయనగరం·		కొత్త ఆసుపత్రి	40
ఎన్డబ్ల్యు 0202	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, పార్వతీపురం·		,,	30
వివి 0201	జిల్లా ఆసుపత్రి, విజయనగరం·	130	స్థాయిని పెంచడం	250
వివి 0202	కమ్యూనిటీ ఆసుపత్రి, పార్వతీపురం·	30	,,	100
	<u>విశాఖపట్నం</u>			
డిహెచ్ 0301	తాలూకా ఆసుపత్రి, ఎలమంచిలి·	8	స్థాయిని పెంచడం	40
డిహెచ్ 0302	తాలూకా ఆసుపత్రి, చోడవరం·	24	,,	30
డిహెచ్ 0303	తాలూకా ఆసుపత్రి, భీమునిపట్నం·	16	,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	విశాఖపట్నం			
డిపోచ్ 0304	తాలూకా ఆసుపత్రి, చింతపల్లి·	12	స్థాయిని పెంచడం	30
డిపోచ్ 0305	తాలూకా ఆసుపత్రి, పాడేరు·	10	,,	100
ఎన్‌డబ్ల్యూ 0301	కమ్యూనిటీ ఆసుపత్రి, మాడుగుల·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యూ 0302	కమ్యూనిటీ ఆసుపత్రి, కె· కొత్తపాడు·		,,	30
ఎన్‌డబ్ల్యూ 0303	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, పాడేరు·		,,	30
ఎన్‌డబ్ల్యూ 0304	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, నర్సీపట్నం·	30	,,	30
ఎన్‌డబ్ల్యూ 0305	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, అనకాపల్లి·		,,	30
పీపీ 0301	కమ్యూనిటీ ఆసుపత్రి, నర్సీపట్నం·	30	స్థాయిని పెంచడం	100
పీపీ 0302	కమ్యూనిటీ ఆసుపత్రి, అనకాపల్లి·	32	,,	100
పీపీ 0303	కమ్యూనిటీ ఆసుపత్రి, అరుకు·	30	,,	40
	తూర్పు గోదావరి			
డిపోచ్ 0402	తాలూకా ఆసుపత్రి, తుని·	12	స్థాయిని పెంచడం	50
డిపోచ్ 0403	తాలూకా ఆసుపత్రి, పెద్దాపురం·	26	,,	100
డిపోచ్ 0404	తాలూకా ఆసుపత్రి, పిఠాపురం·	18	,,	40
డిపోచ్ 0405	తాలూకా ఆసుపత్రి, అలమూరు·	51	,,	30
డిపోచ్ 0406	తాలూకా ఆసుపత్రి, అడ్డతీగల·	82		30
డిపోచ్ 0407	తాలూకా ఆసుపత్రి, ముమ్మిడివరం·	55		30

(1)	(2)	(3)	(4)	(5)
	<u>తూర్పు గోదావరి</u>			
డిపెచ్ 0403	తాలూకా ఆసుపత్రి, ప్రత్తిపాడు.	100	స్థాయిని పెంచడం	30
డిపెచ్ 0400	ప్రభుత్వ మహిళా ఆసుపత్రి తుని.	22	,,	30
డిపెచ్ 0409	తాలూకా ఆసుపత్రి, రంపచోడవరం	12	,,	100
డిపెచ్ 0413	ప్రభుత్వ ఆసుపత్రి	20	,,	50
ఎన్‌డబ్ల్యు 0401	కమ్యూనిటీ ఆసుపత్రి, ఎల్లవరం.		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 0402	ఎం.సి.హెచ్. ఆసుపత్రులు, పెద్దాపురం.		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 0403	ఎం.సి.హెచ్. ఆసుపత్రులు, రంపచోడవరం.		,,	30
ఎన్‌డబ్ల్యు 0404	ఎం.సి.హెచ్. ఆసుపత్రులు, రాజమండ్రి.		,,	30
ఎన్‌డబ్ల్యు 0405	ఎం.సి.హెచ్. ఆసుపత్రులు, అమలాపురం.		,,	30
పిపి 0401	జిల్లా ఆసుపత్రి, రాజమండ్రి.	234	స్థాయిని పెంచడం	250
పిపి 0402	కమ్యూనిటీ ఆసుపత్రి, అమలాపురం, రాజోలు.	57	,,	100
పిపి 0403	కమ్యూనిటీ ఆసుపత్రి, రామచంద్రాపురం.	30	ప్రమాణీకరణ	
పిపి 0404	కమ్యూనిటీ ఆసుపత్రి, రామచంద్రాపురం.	44	స్థాయిని పెంచడం	60
పిపి 0405	కమ్యూనిటీ ఆసుపత్రి, కొత్తపేట.	30	ప్రమాణీకరణ	
	<u>పశ్చిమ గోదావరి</u>			
డిపెచ్ 0500	తాలూకా ఆసుపత్రి, తాడేపల్లిగూడెం.	30	స్థాయిని పెంచడం	100
డిపెచ్ 0501	తాలూకా ఆసుపత్రి, భీమవరం.	16	,,	100
డిపెచ్ 0502	తాలూకా ఆసుపత్రి, పాలకొల్లు	30	ప్రమాణీకరణ	

(1)	(2)	(3)	(4)	(5)
	పశ్చిమ గోదావరి			
డిపెచ్ 0503	తాలూకా ఆసుపత్రి, పోలవరం·	8	స్థాయిని పెంచడం	30
డిపెచ్ 0504	ప్రభుత్వ ఆసుపత్రి, జంగారెడ్డిగూడెం·	8	,,	30
డిపెచ్ 0505	ప్రభుత్వ ఆసుపత్రి, నిడదవోలు·	8	,,	30
ఎన్‌డబ్ల్యు 0501	కమ్యూనిటి ఆసుపత్రి, పెనుమంట్ర·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 0502	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, ఏలూరు·		,,	100
ఎన్‌డబ్ల్యు 0503	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, నర్సాపూర్·		,,	30
ఎన్‌డబ్ల్యు 0504	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, తాడేపల్లిగూడెం·		,,	30
ఎన్‌డబ్ల్యు 0505	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, కొవ్వూరు·		,,	30
ఎన్‌డబ్ల్యు 0506	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, భీమవరం·		,,	30
ఎన్‌డబ్ల్యు 0507	ఎం·సి·పెచ్· ఆసుపత్రులు, తణుకు·		,,	30
వివి 0501	జిల్లా ఆసుపత్రి, ఏలూరు·	340	ప్రమాణీకీకరణ	
వివి 0502	కమ్యూనిటి ఆసుపత్రి, కొవ్వూరు·	52	స్థాయిని పెంచడం	100
వివి 0503	కమ్యూనిటి ఆసుపత్రి, తణుకు·	70	స్థాయిని పెంచడం	100
వివి 0504	కమ్యూనిటి ఆసుపత్రి, నర్సాపూర్·	30	,,	100
వివి 0505	కమ్యూనిటి ఆసుపత్రి, పాలకొల్లు·	30	,,	60
	కృష్ణా			
డిపెచ్ 0600	తాలూకా ఆసుపత్రి, గన్నవరం·	10	స్థాయిని పెంచడం	30

(1)	(2)	(3)	(4)	(5)
	కృష్ణా			
డిపిచ్ 0601	తాలూకా ఆసుపత్రి, జగ్గయ్యపేట·	14	స్థాయిని పెంచడం	40
డిపిచ్ 0602	తాలూకా ఆసుపత్రి, క్షికలూరు·	10	,,	30
డిపిష్ 0603	కమ్యూనిటీ ఆసుపత్రి, ఉయ్యూరు·	30	,,	40
డిపిచ్ 0604	తాలూకా ఆసుపత్రి, పామర్రు·	10	,,	30
ఎన్‌డబ్ల్యు 0601	కమ్యూనిటీ ఆసుపత్రి, వీస్సన్నపేట·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 0602	కమ్యూనిటీ ఆసుపత్రి, బంటుమిల్లి·		,,	30
ఎన్‌డబ్ల్యు 0603	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, మచిలీపట్నం·		,,	100
ఎన్‌డబ్ల్యు 0604	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, నూజివీడు·		,,	30
ఎన్‌డబ్ల్యు 0605	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, గుడివాడ·		,,	30
ఎన్‌డబ్ల్యు, 0606	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, విజయవాడ·		,,	250
వివి 0601	జీల్లా ఆసుపత్రి, మచిలీపట్నం·	330	ప్రమాణీకీకరణ	
వివి 0602	కమ్యూనిటీ ఆసుపత్రులు, ఆవనిగడ్డ·	50	స్థాయిని పెంచడం	60
వివి 0603	కమ్యూనిటీ ఆసుపత్రులు, నందిగామ·	50	,,	60
వివి 0604	కమ్యూనిటీ ఆసుపత్రులు, నూజివీడు·	30	,,	100
వివి 0606	కమ్యూనిటీ ఆసుపత్రులు, గుడివాడ·	95	,,	100
వివి 0605	కమ్యూనిటీ ఆసుపత్రులు, తిరువూరు·	50	ప్రమాణీకరణ	,,

(1)	(2)	(3)	(4)	(5)
	కృష్ణా			
వివి 0007	కమ్యూనిటీ ఆసుపత్రులు, మైలవరం·	30	ప్రమాణీకరణ	
	గుంటూరు			
డిపెచ్ 0700	తాలూకా ఆసుపత్రి, వినుకొండ·	6	స్థాయిని పెంచడం	30
డిపెచ్ 0701	తాలూకా ఆసుపత్రి, గురజాల·	20	,,	30
డిపెచ్ 0702	తాలూకా ఆసుపత్రి, పొన్నూరు·	25	,,	100
ఎన్‌డబ్ల్యు 0701	కమ్యూనిటీ ఆసుపత్రి, ప్రత్తిపాడు·	-	కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 0702	కమ్యూనిటీ ఆసుపత్రి, పల్నాడు·		,,	30
ఎన్‌డబ్ల్యు 0703	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, తెనాలి·		,,	30
ఎన్‌డబ్ల్యు 0704	ఎం·సి·హెచ్·· ఆసుపత్రులు నర్సారావుపేట·		,,	30
ఎన్‌డబ్ల్యు 0705	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, పొన్నూరు·		,,	30
ఎన్‌డబ్ల్యు 0706	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, బాపట్ల·		,,	30
వివి 0701	ప్రదేశ ఆసుపత్రి, తెనాలి·	100	ప్రామాణీకరణం	
వివి 0702	కమ్యూనిటీ ఆసుపత్రి, రేపల్లి·	30	స్థాయిని పెంచడం	50
వివి 0703	కమ్యూనిటీ ఆసుపత్రి, బాపట్ల·	67	,,	100
వివి 0704	కమ్యూనిటీ ఆసుపత్రి, నర్సారావుపేట·	50	,,	100
వివి 0705	కమ్యూనిటీ ఆసుపత్రి, మాచర్ల·	30	,,	50

(1)	(2)	(3)	(4)	(5)
	గుంటూరు			
పిపి 0706	కమ్యూనిటి ఆసుపత్రి, సత్తనపల్లి.	36	స్థాయిని పెంచడం	50
	ఒంగోలు			
డిపెచ్ 0800	తాలూకా ఆసుపత్రి, కందుకూరు.	12	స్థాయిని పెంచడం	100
డిపెచ్ 0801	తాలూకా ఆసుపత్రి, మార్కాపూరు.	30	,,	100
డిపెచ్ 0802	తాలూకా ఆసుపత్రి, అద్దంకి.	5	,,	30
డిపెచ్ 0803	తాలూకా ఆసుపత్రి, దర్శి.	10	,,	30
డిపెచ్ 0804	తాలూకా ఆసుపత్రి, పొదలి.	5	,,	30
డిపెచ్ 0805	ప్రభుత్వ ఆసుపత్రి, కొమరోలు.	12	,,	30
ఎన్‌డబ్ల్యు 0801	కమ్యూనిటి ఆసుపత్రి, పర్చూరు.	కొత్త ఆసుపత్రి		30
ఎన్‌డబ్ల్యు 0802	కమ్యూనిటి ఆసుపత్రి, పామూరు.		,,	30
ఎన్‌డబ్ల్యు 0803	ఎమ్.సి.పెచ్. ఆసుపత్రి, ఒంగోలు.		,,	100
ఎన్‌డబ్ల్యు 0804	ఎమ్.సి.పెచ్. ఆసుపత్రి, కందుకూరు.		,,	30
ఎన్‌డబ్ల్యు 0805	ఎమ్.సి.పెచ్. ఆసుపత్రులు, మార్కాపూర్.		,,	30
ఎన్‌డబ్ల్యు 0806	ఎమ్.సి.పెచ్. ఆసుపత్రి, చీరాల.		,,	30
పిపి 0801	జిల్లా ఆసుపత్రులు, ఒంగోలు.	170	స్థాయిని పెంచడం	250
పిపి 0802	కమ్యూనిటి ఆసుపత్రి, కనిగిరి	50	ప్రామాణీకరణ	
పిపి 0803	కమ్యూనిటి ఆసుపత్రి, చీరాల.	38	స్థాయిని పెంచడం	100

(1)	(2)	(3)	(4)	(5)
	ఒంగోలు			
వివి 0804	కమ్యూనిటీ ఆసుపత్రి, గిద్దలూరు.	30	స్థాయిని పెంచడం	40
	నెల్లూరు			
డిపిచ్ 0900	తాలూకా ఆసుపత్రి, రాపూరు.	20	స్థాయిని పెంచడం	30
డిపిచ్ 0901	తాలూకా ఆసుపత్రి, ఆత్మకూరు.	11	,,	60
డిపిచ్ 0902	తాలూకా ఆసుపత్రి, ఉదయగిరి.	12	,,	30
డిపిచ్ 0903	తాలూకా ఆసుపత్రి, సూళ్ళూరుపేట.	10	,,	50
డిపిచ్ 0904	తాలూకా ఆసుపత్రి, కోవూరు.	10	,,	50
డిపిచ్. 0905	తాలూకా ఆసుపత్రి, వాకాడు.	10	,,	30
డిపిచ్ 0906	తాలూకా ఆసుపత్రి, వెంకటగిరి.	22	,,	40
డిపిచ్ 0907	ఘోషా ఆసుపత్రి, వెంకటగిరి.	17	,,	30
డిపిచ్ 0908	ప్రభుత్వ ఆసుపత్రి, విధవలూరు.	12	,,	30
డిపిచ్ 0911	ప్రభుత్వ ఆసుపత్రి, కోట.	20	,,	80
ఎన్‌డబ్ల్యు 0901	కమ్యూనిటీ ఆసుపత్రి, పింఛమూరు.		కొత్త ఆసుపత్రి,	30
ఎన్‌డబ్ల్యు 0902	కమ్యూనిటీ ఆసుపత్రి, ఇందుకూరు పేట.		,,	30
ఎన్‌డబ్ల్యు 0903	కమ్యూనిటీ ఆసుపత్రి, నాయుడుపేట.		,,	30
ఎన్‌డబ్ల్యు 0904	కమ్యూనిటీ ఆసుపత్రి, ముచ్చిరెడ్డిపాలెం.		,,	30
ఎన్‌డబ్ల్యు 0905	ఎం.సి.హెచ్. ఆసుపత్రులు, గూడూరు.		,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	నెల్లూరు			
ఎన్‌డబ్ల్యు 0907	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, కావలి.		కొత్త ఆసుపత్రి	30
పిపి 0901	డి·ఎస్·ఆర్· జిల్లా ఆసుపత్రి నెల్లూరు.	230	స్థాయిని పెంచడం	250
పిపి 0902	ఆర్·ఎస్· మెటర్నిటీ ఆసుపత్రి నెల్లూరు.	90	,,	100
పిపి 0904	కమ్యూనిటీ ఆసుపత్రి, గూడూరు.	30	,,	100
పిపి 0905	కమ్యూనిటీ ఆసుపత్రి, కావలి.	50	,,	100
	చిత్తూరు			
డిఇ 1001	ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి, తిరుపతి.	142	,,	250
డిహెచ్ 1000	తాలూకా ఆసుపత్రి, పాలమనేరు.	28	,,	40
డిహెచ్ 1001	తాలూకా ఆసుపత్రి, పుత్తూరు.	20	,,	30
డిహెచ్ 1002	తాలూకా ఆసుపత్రి, బంగారుపాళెం.	5	,,	30
ఎన్‌డబ్ల్యు 1001	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, చిత్తూరు.		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యు 1002	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, మదనపల్లి.		,,	30
ఎన్‌డబ్ల్యు 1003	ఎం·సి·హెచ్· ఆసుపత్రులు, శ్రీకాళహస్తి.		,,	30
పిపి 1001	జిల్లా ఆసుపత్రి, చిత్తూరు.	270	ప్రమాణీకరణ	
పిపి 1002	కమ్యూనిటీ ఆసుపత్రి, కుప్పం.	30		
పిపి 1003	కమ్యూనిటీ ఆసుపత్రి, వంగనూరు.	30	స్థాయిని పెంపడం	40
పిపి 1004	కమ్యూనిటీ ఆసుపత్రి, మదనపల్లి	72		100

(1)	(2)	(3)	(4)	(5)
	చిత్తూరు			
వివి 1005	కమ్యూనిటీ ఆసుపత్రి, శ్రీకాళహస్తి	32	స్థాయిని పెంచడం	100
వివి 1006	కమ్యూనిటీ ఆసుపత్రి, వయల్పాడు·	30	ప్రయాణీకరణ	
వివి 1007	కమ్యూనిటీ ఆసుపత్రి, సత్యవేడు·	30	,,	
వివి 1008	కమ్యూనిటీ ఆసుపత్రి, పీలేరు·	30	,,	
	కడప			
డిహెచ్ 1101	తాలూకా ఆసుపత్రి, జమ్మలమడుగు·	10	స్థాయిని పెంచడం	100
డిహెచ్ 1102	తాలూకా ఆసుపత్రి, బద్వేలు·	18	,,	30
డిహెచ్ 1103	తాలూకా ఆసుపత్రి, కమలాపురం·	5	,,	30
డిహెచ్ 1104	తాలూకా ఆసుపత్రి, సిద్ధవటం	5	,,	
ఎన్‌డబ్ల్యు 1101	కమ్యూనిటీ ఆసుపత్రి, లక్కిరెడ్డిపల్లి·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 1102	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, కడప·		,,	100
ఎన్‌డబ్ల్యు 1103	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, జమ్మలమడుగు·		,,	30
ఎన్‌డబ్ల్యు 1104	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, రాజంపేట·		,,	30
ఎన్‌డబ్ల్యు 1105	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, పొద్దుటూరు·		,,	30
వివి 1101	జిల్లా ఆసుపత్రి, కడప·	352	ప్రమాణీకరణ	
వివి 1102	కమ్యూనిటీ ఆసుపత్రి, రాయచోటి·	30	స్థాయిని పెంచడం	50

(1)	(2)	(3)	(4)	(5)
	కడప			
వివి 1103	కమ్యూనిటీ ఆసుపత్రి, పులివెందుల·	34	ప్రమాణీకరణ	100
వివి 1104	కమ్యూనిటీ ఆసుపత్రి, ప్రొద్దుటూరు·	47	స్థాయిని పెంచడం	100
వివి 1105	కమ్యూనిటీ ఆసుపత్రి, రాజంపేట·	32		100
	అనంతపూరు			
డిపిహెచ్ 1200	తాలూకా ఆసుపత్రి, కళ్యాణదుర్గం·	8	స్థాయిని పెంచడం	30
డిపిహెచ్ 1201	తాలూకా ఆసుపత్రి, ఉరవకొండ·	8	,,	30
డిపిహెచ్ 1202	తాలూకా ఆసుపత్రి, తాడిపత్రి·	25	,,	100
డిపిహెచ్ 1203	తాలూకా ఆసుపత్రి, మడకసిర·	18	,,	30
డిపిహెచ్ 1204	తాలూకా ఆసుపత్రి, కానెకల్·	8	,,	30
డిపిహెచ్ 1205	ప్రభుత్వ ఆసుపత్రి, పామిడి·	20	,,	30
డిపిహెచ్ 1206	ప్రభుత్వ ఆసుపత్రి, గుంతకల్·	6	,,	100
ఎన్‌డబ్ల్యుఎ 1201	ఎంసిహెచ్ ఆసుపత్రులు, అనంతపూర్·		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యుఎ 1202	ఎంసిహెచ్ ఆసుపత్రులు, పెనుకొండ·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1203	ఎంసిహెచ్, ఆసుపత్రులు, ధర్మవరం·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1204	ఎంసిహెచ్ ఆసుపత్రులు, తాడిపత్రి·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1205	ఎంసిహెచ్ ఆసుపత్రులు, గుంతకల్·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1206	ఎంసిహెచ్ ఆసుపత్రులు, కదిరి·		,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	అనంతపూరు			
ఎన్‌డబ్ల్యూ 1207	ఎంసిహెచ్ ఆసుపత్రులు; హిందుపూర్·		కొత్త ఆసుపత్రి	30
పిపి 1201	జీల్లా ఆసుపత్రి, అనంతపూర్·	350	ప్రమాణీకరణ	
పిపి 1203	కమ్యూనిటి ఆసుపత్రి, రాయదుర్గ్·	30	స్థాయిని పెంచడం	50
పిపి 1204	కమ్యూనిటి ఆసుపత్రి, గూటీ	36	,,	50
పిపి 1205	కమ్యూనిటి ఆసుపత్రి, కదిరి·	52	,,	100
పిపి 1206	కమ్యూనిటి ఆసుపత్రి, వెనుకొండ·	30	,,	100
పిపి 1207	ఏరియా ఆసుపత్రి, హిందుపూరు·	100	ప్రమాణీకరణ	
పిపి 1208	కమ్యూనిటీ ఆసుపత్రి, ధర్మవరం·	30	స్థాయిని పెంచడం	100
	కర్నూలు			
డిపిహెచ్ 1300	తాలూకా ఆసుపత్రి, ధోనె·	8	స్థాయిని పెంచడం	40
డిపిహెచ్ 1301	తాలూకా ఆసుపత్రి, కోయిలకుంట్ల·	16	,,	30
డిపిహెచ్ 1302	తాలూకా ఆసుపత్రి, పత్తికొండ·	16	,,	30
ఎన్‌డబ్ల్యూ 1402	ఎంసిహెచ్ ఆసుపత్రి, మహబూబ్‌నగర్·		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యూ 1403	ఎంసిహెచ్ ఆసుపత్రి, నాగర్‌కర్నూలు·		,,	30
ఎన్‌డబ్ల్యూ 1404	ఎంసిహెచ్ ఆసుపత్రి, గద్వాల్·		,,	30
ఎన్‌డబ్ల్యూ 1405	ఎంసిహెచ్ ఆసుపత్రి, నారాయణ్‌పేట్·		,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	కర్నూలు			
వివి 1401	డీల్డా అసుపత్రి, మహబూబ్‌నగర్	175	స్థాయిని పెంచడం	250
వివి 1402	కమ్యూనిటి అసుపత్రి, గద్వాల్·	30	,,	100
వివి 1403	కమ్యూనిటి అసుపత్రి, కల్వకుర్తి·	30	ప్రమాణీకరణ	
వివి 1404	కమ్యూనిటి అసుపత్రి, నారాయన్‌పేట్·	30	స్థాయినిపెంచడం	100
	రంగారెడ్డి			
డిహెచ్ 1500	తాలూకా అసుపత్రి, మేడ్చల్·	9	స్థాయిని పెంచడం	30
డిహెచ్ 1501	తాలూకా అసుపత్రి, ఇబ్రహీంపట్నం·	10	,,	30
డిహెచ్ 1502	తాలూకా అసుపత్రి, రాజేంద్రనగర్·	6	,,	40
డిహెచ్ 1503	తాలూకా అసుపత్రి, పరిగి·	6	,,	30
డిహెచ్ 1504	తాలూకా అసుపత్రి, చెవెల్ల·	6	,,	100
డిహెచ్ 1505	తాలూకా అసుపత్రి, వికారాబాద్·	10	,,	100
ఎన్‌డబ్ల్యుఎ 1501	కమ్యూనిటి అసుపత్రి, వల్లభనగర్·		కొత్త అసుపత్రి	30
ఎన్‌డబ్ల్యుఎ 1502	ఎం·సి·హెచ్· అసుపత్రి, చెవెల్ల,·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1503	ఎం·సి·హెచ్· వికారాబాద్		,,	30
వివి 1501	కమ్యూనిటి అసుపత్రి, తాండూరు·	36	స్థాయిని పెంచడం	50
ఎన్‌డబ్ల్యుఎ 1502	కమ్యూనిటి అసుపత్రి, మర్పల్లి·	30	ప్రమాణీకరణ	
ఎన్‌డబ్ల్యుఎ 1402	ఎం·సి·హెచ్· అసుపత్రి, మహబూబ్‌నగర్·		కొత్త అసుపత్రి	100

(1)	(2)	(3)	(4)	(5)
	రంగారెడ్డి			
ఎన్‌డబ్ల్యు 1403	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, నాగర్‌కర్నూలు·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 1404	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, గద్వాల్·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 1405	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, నారాయణ్‌పేట్·		కొత్త ఆసుపత్రి	30
వివి 1401	జిల్లా ఆసుపత్రి, మహబూబ్‌నగర్·	175	స్థాయిని పెంచడం	250
వివి 1402	కమ్యూనిటి ఆసుపత్రి, గద్వాల్·	30	స్థాయిని పెంచడం	100
వివి 1403	కమ్యూనిటి ఆసుపత్రి, కల్వకుర్తి·	30	ప్రక్షాళీనకరణ	–
వివి 1404	కమ్యూనిటి ఆసుపత్రి, నారాయన్‌పేట్·	30	స్థాయిని పెంచడం	100
డిహెచ్ 1500	తాలూకా ఆసుపత్రి, మేడ్చల్·	9	స్థాయిని పెంచడం	30
డిహెచ్ 1501	తాలూకా ఆసుపత్రి, ఇబ్రహీంపట్నం·	10	,,	30
డిహెచ్ 1502	తాలూకా ఆసుపత్రి, రాజేంద్రనగర్·	6	,,	40
డిహెచ్ 1503	తాలూకా ఆసుపత్రి, పరిగి·	6	,,	30
డిహెచ్ 1504	తాలూకా ఆసుపత్రి, చెవెల్ల·	6	,,	100
డిహెచ్ 1505	తాలూకా ఆసుపత్రి, వికారాబాద్·	10	,,	100
ఎన్‌డబ్ల్యు 1501	కమ్యూనిటి ఆసుపత్రి, వల్లభనగర్·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యు 1502	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, చెవెల్ల·	—	,,	30
ఎన్‌డబ్ల్యు 1503	ఎం·సి·హెచ్· ఆసుపత్రి, వికారాబాద్·		,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	రంగారెడ్డి			
వివి 1501	కమ్యూనిటీ ఆసుపత్రి, తాండూరు.	36	స్థాయిని పెంచడం	50
వివి 1502	కమ్యూనిటీ ఆసుపత్రి, మర్పల్లి.	30	ప్రమాణీకరణ	
	హైదరాబాదు			
ఎన్‌డబ్ల్యూ 1601	ఏరియా ఆసుపత్రి, యెరుమ్మం.		కొత్త ఆసుపత్రి	100
వివి 1601	ఏరియా ఆసుపత్రి, కింగ్ కోఠి, హైదరాబాదు.	100	స్థాయిని పెంచడం	250
వివి 1602	ఏరియా ఆసుపత్రి, నాంపల్లి, హైదరాబాదు.	68	,,	100
వివి 1603	ఏరియా ఆసుపత్రి, మలక్‌పేట, హైదరాబాదు.	100	ప్రమాణీకరణ	
వివి 1604	ఏరియా ఆసుపత్రి, గోల్కొండ, హైదరాబాదు.	105	స్థాయిని పెంచడం	250
వివి 1605	ఎస్.టి. మెటర్నిటీ ఆసుపత్రి, షాలీబండ.	50	,,	100
	మెదక్			
డిహెచ్ 1700	తాలూకా ఆసుపత్రి, జహీరాబాదు.	30	,,	50
డిహెచ్ 1701	తాలూకా ఆసుపత్రి, రామయ్యంపేట	10	,,	30
డిహెచ్ 1704	తాలూకా ఆసుపత్రి, నరాశివపేట.	25	,,	40
ఎన్‌డబ్ల్యూ 1701	పురపాలక ఆసుపత్రి, సంగారెడ్డి.		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యూ 1702	పురపాలక ఆసుపత్రి, మెదక్.		,,	30
ఎన్‌డబ్ల్యూ 1703	పురపాలక ఆసుపత్రి, సిద్దిపేట.		,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	మెదక్			
వివి 1701	జీల్లా ఆసుపత్రి, సంగారెడ్డి·	200	స్థాయిని పెంచడం	250
వివి 1702	కమ్యూనిటి ఆసుపత్రి, నారాయన్‌ఖేడ్·	30	ప్రమాణీకరణం	
వివి 1703	కమ్యూనిటి ఆసుపత్రి, అందోల్, జోగిపేట·	30	స్థాయిని పెంచడం	40
వివి 1704	కమ్యూనిటి ఆసుపత్రి, మెదక్·	32	,,	100
వివి 1705	కమ్యూనిటి ఆసుపత్రి, సిద్ధిపేట·	50	,,	100
వివి 1706	కమ్యూనిటి ఆసుపత్రి, నర్సాపూరు·	30	ప్రమాణీకరణం	
వివి 1707	కమ్యూనిటి ఆసుపత్రి, గజ్వేల్·	30	స్థాయిని పెంచడం	30
	నిజామాబాదు			
డిహెచ్ 1800	తాలూకా ఆసుపత్రి, ఆర్మూర్·	20	,,	40
డిహెచ్ 1801	ప్రభుత్వ ఆసుపత్రి, బాలకొండ·	20	,,	30
డిహెచ్ 1802	ప్రభుత్వ ఆసుపత్రి, బిడ్కిన్‌కొండ·	14	,,	30
డిహెచ్ 1803 కోట్‌గిర్·	ప్రభుత్వ ఆసుపత్రి, కోట్‌గిర్·	10	,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1801	పురపాలక ఆసుపత్రి, నిజామాబాదు·		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యుఎ 1802	పురపాలక ఆసుపత్రి, కామారెడ్డి·		,,	30
ఎన్‌డబ్ల్యుఎ 1803	పురపాలక ఆసుపత్రి, బోధన్·		కొత్త ఆసుపత్రి	30
వివి 1801	జీల్లా ఆసుపత్రి, నిజామాబాదు·	302	ప్రమాణీకరణం	
వివి 1802	కమ్యూనిటి ఆసుపత్రి, కామారెడ్డి·	30	స్థాయిని పెంచడం	100

(1)	(2)	(3)	(4)	(5)
	నిజామాబాద్			
పిపి 1803	కమ్యూనిటీ ఆసుపత్రి, ఎల్లారెడ్డి·	30	ప్రమాణీకరణం	
పిపి 1804	కమ్యూనిటీ ఆసుపత్రి, బన్సువాడ·	40	స్థాయిని పెంచడం	50
పిపి 1805	కమ్యూనిటీ ఆసుపత్రి, బోధన్·	40	,,	100
	అదిలాబాద్			
డిపిచ్ 1900	తాలూకా ఆసుపత్రి, ఆసిఫాబాదు·	20	స్థాయిని పెంచడం	100
డిపిచ్ 1901	తాలూకా ఆసుపత్రి, లాక్సెట్టిపేట·	10	,,	100
డిపిచ్ 1902	తాలూకా ఆసుపత్రి, ఉట్నూరు·	30	,,	100
డిపిచ్ 1903	తాలూకా ఆసుపత్రి, బిన్నూరు·	20	,,	30
డిపిచ్ 1904	తాలూకా ఆసుపత్రి, బోధ్·	1	,,	30
డిపిచ్ 1905	తాలూకా ఆసుపత్రి, మాదోలి·	20	,,	40
ఎన్‌డబ్ల్యు 1901	పురపాలక ఆసుపత్రి, ఆదిలాబాదు·		కొత్త ఆసుపత్రి	100
ఎన్‌డబ్ల్యు 1902	పురపాలక ఆసుపత్రి, ఆసిఫాబాదు·		,,	30
ఎన్‌డబ్ల్యు 1903	పురపాలక ఆసుపత్రి, ఉట్నూరు·		,,	30
ఎన్‌డబ్ల్యు 1904	పురపాలక ఆసుపత్రి, నిర్మల్·		,,	30
ఎన్‌డబ్ల్యు 1905	పురపాలక ఆసుపత్రి, మంచిర్యాల·		,,	30
ఎన్‌డబ్ల్యు 1906	పురపాలక ఆసుపత్రి, లాక్సెట్టిపేట·		,,	30
పిపి 1901	జిల్లా ఆసుపత్రి, ఆదిలాబాదు·	210	స్థాయిని పెంచడం	250

(1)	(2)	(3)	(4)	(5)
	అదిలాబాదు			
వివి 1902	కమ్యూనిటి ఆసుపత్రి, సిరిపూరు·	30	ప్రమాణీకరణం	
వివి 1903	కమ్యూనిటి ఆసుపత్రి, ఖానాపూరు·	30	ప్రమాణీకరణం	
వివి 1904	కమ్యూనిటి ఆసుపత్రి, నిర్మల్·	40	స్థాయిని పెంచడం	100
వివి 1905	కమ్యూనిటి ఆసుపత్రి, బాసర·	30	,,	40
వివి 1906	కమ్యూనిటి ఆసుపత్రి, మంచిర్యాల్·	50	,,	100
వివి 1907	కమ్యూనిటి ఆసుపత్రి, బెల్లంపల్లి·	30	,,	80
	కరీంనగర్			
డిహెచ్ 2000	తాలూకా ఆసుపత్రి, సిరిసిల్ల·	22	స్థాయిని పెంచడం	40
డిహెచ్ 2001	తాలూకా ఆసుపత్రి, మంథని·	8	,,	100
డిహెచ్ 2002	తాలూకా ఆసుపత్రి, హుజూరాబాద్·	16	,,	40
డిహెచ్ 2003	తాలూకా ఆసుపత్రి, సుల్తానాబాద్·	16	,,	30
డిహెచ్ 2004	గవర్నమెంట్ ఆసుపత్రి, వీణవంక·	4	,,	30
డిహెచ్ 2005	గవర్నమెంట్ ఆసుపత్రి, కోరుట్ల·	10	,,	40
ఎన్‌డబ్ల్యు 2001	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, కరీంనగర్·		కొత్త ఆసుపత్రి,·	100
ఎన్‌డబ్ల్యు 2002	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, మంథని·		,,	30
ఎన్‌డబ్ల్యు 2003	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, [illegible]		,,	30
ఎన్‌డబ్ల్యు 2004	ఎమ్·సి·హెచ్ ఆసుపత్రి, పెద్దపల్లి·	20	,,	30

(1)	(2)	(3)	(4)	(5)
	కరీంనగర్			
వివి 2001	జిల్లా ఆసుపత్రి, కరీంనగర్.	257	ప్రమాణీకరణం	
వివి 2002	కమ్యూనిటీ ఆసుపత్రి, మెట్‌పల్లి.	30	స్థాయిని పెంచడం	40
వివి 2003	కమ్యూనిటీ ఆసుపత్రి, జగిత్యాల.	30	,,	100
వివి 2004	కమ్యూనిటీ ఆసుపత్రి, పెద్దపల్లి.	30	,,	100
వివి 2005	కమ్యూనిటీ ఆసుపత్రి, మహాదేవపూర్.	30	ప్రమాణీకరణం	
	వరంగల్లు			
డిహెచ్ 2100	తాలూకా ఆసుపత్రి, పర్కాల.	28	స్థాయిని పెంచడం	100
డిహెచ్ 2101	తాలూకా ఆసుపత్రి, ములుగు.	24	,,	30
ఎన్‌హెచ్ 2101	ఏరియా ఆసుపత్రి, ఎటూరునాగారం.		,,	100
ఎన్‌డబ్ల్యుహెచ్ 2102	ఎమ్.సి.హెచ్. ఆసుపత్రి, పర్కాల.		,,	30
ఎన్‌డబ్ల్యుహెచ్ 2103	ఎమ్.సి.హెచ్. ఆసుపత్రి, మహబూబ్‌నగర్.		,,	30
ఎన్‌డబ్ల్యుహెచ్ 2104	ఎమ్.సి.హెచ్. ఆసుపత్రి, వరంగల్లు.		,,	250
వివి 2101	కమ్యూనిటీ ఆసుపత్రి, మహబూబాబాద్.	40	,,	100
వివి 2102	కమ్యూనిటీ ఆసుపత్రి, జనగాం.	30	,,	40
వివి 2010	కమ్యూనిటీ ఆసుపత్రి, నర్సంపేట.	30	ప్రమాణీకరణం	
	ఖమ్మం			
డిహెచ్ 2203	తాలూకా ఆసుపత్రి, ఎల్లందు.	16	స్థాయిని పెంచడం	40

(1)	(2)	(3)	(4)	(5)
	ఖమ్మం			
డిహెచ్ 2204	తాలూకా ఆసుపత్రి, భద్రాచలం·	44	స్థాయిని పెంచడం	100
డిహెచ్ 2205	తాలూకా ఆసుపత్రి, కొత్తగూడెం·	6	,,	100
డిహెచ్ 2206	తాలూకా ఆసుపత్రి, మధిర·	24	,,	30
డిహెచ్ 2207	తాలూకా ఆసుపత్రి, బూర్గంపాడు·	10	,,	30
డిహెచ్ 2208	తాలూకా ఆసుపత్రి, వెంకటాపురం·	3	,,	130
డిహెచ్ 2211	గవర్నమెంట్ ఆసుపత్రి, నుగూర్·	5	,,	30
డిహెచ్ 2215	గవర్నమెంట్ ఆసుపత్రి, పాల్వంచ·	12	,,	100
ఎన్‌డబ్ల్యూ 2201	కమ్యూనిటీ ఆసుపత్రి, సుదిమళ·		కొత్త ఆసుపత్రి	30
ఎన్‌డబ్ల్యూ 2202	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, ఖమ్మం·		,,	100
ఎన్‌డబ్ల్యూ 2203	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, భద్రాచలం·		,,	30
ఎన్‌డబ్ల్యూ 2204	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, కొత్తగూడెం·		,,	30
ఎన్‌డబ్ల్యూ 2205	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, పాల్వంచ·		,,	30
వివి 2201	జిల్లా ఆసుపత్రి, ఖమ్మం·	190	స్థాయిని పెంచడం	250
వివి 2202	కమ్యూనిటీ ఆసుపత్రి, సాయిలుపల్లి·	30	ప్రమాణీకరణం	
వివి 2203	కమ్యూనిటీ ఆసుపత్రి, వెంకటాపల్లి·	46	ప్రమాణీకరణం	
	నల్గొండ			
డిహెచ్ 1300	తాలూకా ఆసుపత్రి, మిర్యాలగూడ·	25	స్థాయిని పెంచడం	100

(1)	(2)	(3)	(4)	(5)
	నల్గొండ			
డిపెచ్ 2301	తాలుకా ఆసుపత్రి, భువనగిరి·	26	స్థాయిని పెంచడం	100
డిపెచ్ 2302	గవర్నమెంట్ ఆసుపత్రి, నడిగూడెం·	16	,,	30
డిపెచ్ 2303	గవర్నమెంట్ ఆసుపత్రి, మునగాల·	4	,,	30
ఎన్‌డబ్ల్యు 2301	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, నల్గొండ·	,,		100
ఎన్‌డబ్ల్యు 2302	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, మిర్యాలగూడ·		,,	30
ఎన్‌డబ్ల్యు 2303	ఎమ్·సి·హెచ్· ఆసుపత్రి, భువనగిరి·		,,	30
వివి 2301	జిల్లా ఆసుపత్రి, నల్గొండ·	180	స్థాయిని పెంచడం	250
వివి 2302	కమ్యూనిటీ ఆసుపత్రి, సూర్యాపేట·	44	,,	80
వివి 2303	కమ్యూనిటీ ఆసుపత్రి, దేవరకొండ·	30	ప్రమాణీకరణం	
వివి 2304	కమ్యూనిటీ ఆసుపత్రి, రామన్నపేట·	30	,,	
వివి 2305	కమ్యూనిటీ ఆసుపత్రి, హుజూర్‌నగర్·	30	స్థాయిని పెంచడం	40

శ్రీ టి· రాజేశ్వరరావు:– నేను ఏమిటో రెఫరల్ ఆసుపత్రుల గురించి అడిగాను· గౌరవమంత్రిగారు ఇంటర్‌మీడియరీ ఆసుపత్రుల గురించి చెప్పినట్లు కనిపిస్తున్నది· దీని ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి తాలూకా ఆరోగ్య కేంద్రాల నుంచి ఎవరైనా పేషంట్లు ఫర్‌దర్ ఇన్‌వెస్టిగేషన్‌కు, ఇంకా ముందు చికిత్స కొరకు – మంచి చికిత్స కొరకు జిల్లా ఆసుపత్రులుగాని, లేకపోతే, టీచింగు ఇన్‌స్టిట్యూషన్స్‌లలో గానీ అక్కడ వుండే పరిస్థితులను మెరుగుదల కొరకు అడగడం జరిగింది· రిఫరల్ ఆసుపత్రులంటే – జిల్లాకు ఆసుపత్రులు, తాలూకా ఆసుపత్రులు రెఫర్ చేస్తే టీచింగు ఇన్‌స్టిట్యూషన్స్‌గాని, డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్ గాని అక్కడ సౌకర్యాలు లేక పేషంట్లు యిబ్బంది పడుతున్నారు· అక్కడ మెడిసిన్ దొరకడం లేదు· రోగుల సంఖ్య పెరుగుతున్నది· కోబాల్ట్ తిరపి యూనిట్ సరిగా పనిచేయడంలేదు· సూపర్ స్పెషారిటీస్ డాక్టర్లు లేరు· న్యూరాలజీ, న్యూరో సర్జరీ, కార్డియాలజీకి సంబంధించిన డాక్టర్లు లేకుండా ఇబ్బంది

వున్నది· కాబట్టి, ఆసుపత్రుల స్థాయిని పెంచుతూ, ప్రపంచ బ్యాంకు అసిస్టెన్సునుగాని, ఏదైనా ఏడ్ తీసుకునే అవకాశం వున్నది· డాక్టర్లను పోస్టు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది?

నేను అది అడుగుతున్నాను· మీనిష్టరుగారు వేరే జవాబు చెప్పుతున్నారు· నేను అడిగేది ఒకటి, చెప్పేది ఒకటి· లేక వాయిదా వేస్తారా?·····

శ్రీ కె· రోశయ్య:– వారి ప్రశ్నకు జవాబు మళ్ళీ చదివి వినిపిస్తాను· ఎక్కువ టైమ్ తీసుకోను· కొంత కన్ఫ్యూజన్ ఉన్నమాట కరెక్టే· వారి మనసులో మామూలుగా వున్న ఆలోచన వేరు· ప్రశ్న వచ్చేసరికి – "Whether the Government is contemplating to upgrade all the referral hospital in the State" అని ఉంటె, సమాధానం వేరుగా వున్నది· వరల్డ్ బ్యాంకు అసిస్టెన్సు అనే మాట కూడా వున్నది· వారికి కూడా తెలుసు· వరల్డ్ బ్యాంకు సహాయంతో ఇదివరకు సెకండరీ లెవెల్ ఆసుపత్రులలో డెవలప్‌చేయడానికి చాలా కాలంగా ఆలోచన చేస్తూ ప్రాజెక్టు రిపోర్టు యిచ్చాము· వరల్డ్ బ్యాంకు ఏడ్ వచ్చింది కాబట్టి, దాన్ని దృష్టిలో పెట్టుకుని చెప్పారు· తమరు నెక్స్ట్ క్వశ్చన్‌కు అనుమతి యిస్తే చెప్పుతాను· అది డెవలప్‌మెంటు ఆఫ్ది హాస్పిటల్స్ గురించి వున్నది· యీ రెంటికి ఒకే సమాధానం అవుతుంది కాబట్టి, దయచేసి వారికి మనవిచేస్తున్నాను· మీ భావన ఎలా వుంటె అలా·····

ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ

7–

*6937–శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు (అవనిగడ్డ):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియచరా:

(అ) ఆధునిక పరికరాలు, ఉపకరణములను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరణ చేయుటకు ప్రభుత్వానికేదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, దాని వివరములేవి?

శ్రీ కె· రోశయ్య:– (అ) రాష్ట్ర ఆర్థిక, బడ్జెటు సంబంధమైన పరిమితులకు లోబడి ఆధునిక పరికరాలు, ఉపకరణాలను సమకూర్చడం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకీకరణ చేయడం కోసం ప్రభుత్వం నిరంతర కృషి జరుపుతున్నది·

(ఆ) నిజాం వైద్య విజ్ఞాన సంస్థను అభివృద్ధి చేయడం కోసం 1992–93లో రూ· 520·64 లక్షల విలువ చేసే పరికరాలను ఆ సంస్థ కొనుగోలు చేసింది·

ఈ క్రింది బోధన ఆసుపత్రులలో కోబాల్ట్ థెరపి యూనిట్లను ఏర్పాటు చెయడం అయింది·

(ఎ) ఎం·ఎస్·కె· కెన్సరు ఆసుపత్రి·
(బి) కె·ఎం·కె· ఆసుపత్రి, వరంగల్లు·
(సి) జి·జి· ఆసుపత్రి, గుంటూరు·
(డి) జి·జి· ఆసుపత్రి, కర్నూలు·
(ఇ) ఎస్·వి· ఆసుపత్రి, తిరుపతి·

జపాను ప్రభుత్వం రూ· 1·30 కోట్ల విలువ చేయు మొత్తం దేహాన్ని పరిక్షించే సి·టి· స్కాన్ పరికరాన్ని హైదరాబాదులో ఎం·ఎస్·కె· కెన్సరు ఆసుపత్రి, రేడియం ఇన్‌స్టిట్యూటుకు బహుకరించింది· ఇది అత్యాధునిక పరికరం· దీనిని 7–7–1989 తేదిన ఏర్పాటుచేయగా, 4–10–1989 తేదీనుండి క్రమబద్ధంగా పనిచేయడం ఆరంభించింది·

కులీ కుతుబ్‌షా డయాగ్నాస్టిక్ సెంటర్ పేరిట ఒక డయాగ్నాస్టిక్ సెంటర్‌ను హైదరాబాదులోని కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ వారి సహకారంతో హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో భాగంగా ఏర్పాటు చెయడం జరుగుతున్నది· అత్యాధునిక, అధునాతనమైన పరికరాలతో ఈ కేంద్రాన్ని అభివృద్ధిపరచాలని ప్రతిపాదించడమయింది·

ఆంధ్రప్రదేశ్ ఫస్ట్‌లైన్ రెఫరల్ ఆసుపత్రుల అభివృద్ధి కోసం విదేశీ సహాయాన్ని కోరడం కోసం ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది ఈ ప్రాజెక్టు మొత్తం పెట్టుబడి వ్యయం రూ· 322 కోట్లు కాగా, ఏడాదికి రూ· 38·28 కోట్ల వార్షిక ఆవృత వ్యయ భారం ఉండగలదు· ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది·

పాఠశాల ఆరోగ్య కార్యక్రమం క్రింద సాధారణ పాఠశాల విద్యార్థులకు దీకిత్సను అందచేయడానికిగాను ఈ పథకం మొదటి దశలో 6 జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులను చేర్చడమయింది· రెండవ దశలో మరో 7 జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులను చేర్చడం జరుగుతుంది· ఈ ఆసుపత్రులకు సి·ఎం·ఎస్· (ఇ·ఎన్·టి·) డెంటల్ హైజెనిస్టుల పదవులను కూడా మంజూరు చేయడమయింది·

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం అనేది నూటికి నూరు శాతం కేంద్ర ప్రతిపాదిత పథకం· మొత్తం మీద 25 మంది కంటి వైద్య నిపుణులున్న 17 జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులలో క్యూరేటివ్ సర్వీసులను అందజేయడం జరుగుతుంది· 5 జిల్లా సంచారక యూనిట్లు ఉన్నాయి· వీటికి ఒక్కొక్క దానికి ఒక కంటి వైద్య నిపుణుడు ఉన్నాడు· ఇవి కాకుండా జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులలో 6 నర్సింగ్ పోడేషన్లు ఉన్నాయి·

శ్రీ టి· రాజేశ్వరరావు:– వరంగల్లు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సెకండు షేఫ్ గురించి ఏమి చర్య తీసుకుంటున్నారు? రెండవ – అదే విధంగా వరంగల్లు ఎంజెఎం సూపర్ స్పెసాలిటీస్, స్పెషాలిటీస్‌లలో పరికరాలు, కోబాల్ట్ థిరపి యూనిట్ పని చేయకుండా మూడు నెలలుగా వున్న మాట వాస్తవమేనా, అందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా వరంగల్ గురించి అడిగారు· ఒకటి, రెండు వివరాలు చెప్పగలను· వరంగల్‌లోనే కాకుండా ఇంకా కొన్ని హాస్పటల్స్‌లో డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి· వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నది· వారు కూడా డాక్టరే· డాక్టర్లను ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆలోచించి ఎక్కడికయినా పోస్టు చేసినట్లయితే కొందరు చేరడం లేదు· ఉదాహరణకు వరంగల్‌కు పోస్ట్ చేస్తే చాలా మంది డాక్టర్లు చేరడం లేదు· తమరి నియోజకవర్గంలో మంత్రినిలో కూడా ఎంతమందిని వేసినా మీరు పదే పదే చెప్పినా కూడా జాయిన్ కావడం లేదు· గౌరవసభ్యులు చెప్పిన సమాచారాన్ని తీసుకుని మళ్లీ రెవ్యూ చేసి డాక్టర్లను భర్తీ చేసే ప్రయత్నం చేస్తాము· ఇక సెకెండ్ ఫేజ్ డెవలప్‌మెంట్ గురించి అడిగారు· ఇప్పుడు చెప్పలేను· కనుక్కుని చెబుతాను· సూపర్ స్పెషాలిటీ డెవలప్ చెయ్యాలనీ, ఇంకా హాస్పటల్స్‌లో వసతులు కావాలనీ అడిగారు· – వరంగల్‌లోనే కాకుండా, ఇంకా గవర్నమెంట్ ఆలోచన ఏమంటే టీచింగ్ హాస్పటల్స్‌లో అయినా మొదటి స్థాయిలో సాధ్యమైనంత వరకూ ఎక్కువగా ఎక్విప్‌మెంట్ పొగ్వెడ్ చేసి, డెవలప్ చెయ్యాలనే ఆలోచన చాలా సీరియస్‌గా కొంత కాలంగా జరుగుతోంది· ఎక్విప్‌మెంట్‌కు లక్షల, కోట్ల రూపాయల వ్యయం అవుతుంది· అంత డబ్బు ప్రణాళిక క్రింద కేటాయించి, వాటిని ఖరీదు చేసి, ప్రజలందరికీ ఉచితమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించడం కొంత కష్టంగా ఉంది· ఒక ఆలోచన చేశాము· కాస్ట్‌లీ ఎక్విప్‌మెంట్ జిల్లా హాస్పటల్స్ అన్నిటిలో కాకుండా, టీచింగ్ హాస్పటల్స్‌లో మొదటి దశలో పెట్టాలనీ, ఆ డబ్బును ఏదో విధంగా భరించి, అవసరమయితే ఎలిజిబుల్ పూర్ పీపుల్‌కు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇచ్చి, అప్పర్ క్లాస్ పీపుల్‌కు కొంత ఛార్జి చేయాలనే ఆలోచన ఉంది· ఈ మేరకు పరిశీలన చెయ్యడం జరిగింది· సాధక బాధకాలున్నాయి· మామూలుగా వైజాగ్, కర్నూలు, వరంగల్‌లలోని హాస్పటల్స్ రాష్ట్రంలోనే ప్రాధాన్యత గల హాస్పటల్స్· వీటి డెవలప్‌మెంట్‌కు ఆలోచిస్తున్నాము· లోకల్ ఫిలాంత్రఫిస్ట్‌ల నుంచి, ఫిలాంత్రఫిక్ థింకింగ్ గల వారి నుంచి సహాయం తీసుకోవాలనీ, కొంత రాష్ట్రప్రభుత్వం చెయ్యాలనీ, కేంద్రప్రభుత్వం నుంచి కొంత సహాయం తీసుకుని చెయ్యాలనీ ప్రయత్నం చేస్తున్నాము· గౌరవ సభ్యుడు చెప్పిన వాటితో ఏకీభవిస్తున్నాను· హాస్పటల్స్‌ను డెవలప్ చెయ్యాల్సిన అవసరం ఉంది· ఇప్పుడు వస్తున్న ఆధునిక పరికరాలను దృష్టిలో పెట్టుకుంటే మనం చాలా వెనుకబడి ఉన్నాము· కావలసిన డబ్బును వెంటనే పొగ్వెడ్ చెయ్యడం కొంత కష్టం·

శ్రీ పి· ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– అధ్యక్షా, రాష్ట్రంలో ఈ సంవత్సరం పెట్టామనీ, రు· 320 కోట్ల ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం చేపట్టి, ఇప్పటికే రాష్ట్రంలో సుమారు అన్ని మండల కేంద్రాలలో గల హాస్పటల్స్‌లో చాలా డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ అన్నారు· స్పెసిఫిక్‌గా ఎం·ఎం·జె క్యాన్సర్ హాస్పటల్‌కు సంబంధించి

మంత్రిగారు డిసెంబరు 28న ఒక ప్రకటన చేశారు· ఇది రాష్ట్రంలోనే పెద్ద హాస్పటల్· న్యూక్లియర్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన ఎక్స్‌రే ప్లాంట్ చెడిపోయి సంవత్సరం అయింది; 90 వేల రూపాయల ఖర్చుతో దానిని బాగుచేయించకపోవడంతో చాలా మంది రోగులు, ముఖ్యంగా పేదలు ఎంతో బాధపడుతున్నారు· దీని వల్ల బాంబేకు వెళ్లవలసి వస్తున్నది; త్వరగా దానిని రిపేర్ చేయించాలని కోరుతున్నాను· ఉస్మానియా జనరల్ హాస్పటల్ హైదరాబాదు, ఇంకా మట్టి ప్రక్కల చాలా వరకూ ఎంతోమందికి సేవలు అందిస్తుంది· దీనికి ఏదయినా అధునిక యంత్రాలను సమకూర్చి, అప్‌టుడేట్ చెయ్యాలి·

శ్రీ కె· రోశయ్య:– ఎం·ఎం·కె· క్యాన్సర్ హాస్పటల్‌లో రు· 90 వేలతో ఎక్స్‌రే ప్లాంట్ రిపేర్ చెయ్యాలన్నారు· ఆ సమాచారాన్ని నేను నోట్ చేసుకుని, వెంటనే పర్య తీసుకునేలా చేస్తాను· ఉస్మానియాలో కాథల్యాబ్ లేదు· రు· 2·76 కోట్లతో అక్కడ ఒకటి, ప్లాబ్‌గ్‌లో మరొక ల్యాబ్‌ను మంజూరు చేశాము· ఎక్విప్‌మెంట్ పర్చేస్ చెయ్యడానికి పర్చేస్ కమిటీ అప్రూవ్ చేస్తున్నారు· త్వరలోనే రెండు హాస్పటల్స్‌కు ఆ ఎక్విప్‌మెంట్ పెట్టడం జరుగుతుంది·

డా·బి· సుందరరామిరెడ్డి (అత్మకూరు):– అధ్యక్షా, ఇందులో రెండు యాసెపెక్ట్స్ ఉన్నాయి· ఇప్పుడున్న ఎరస్ట్వెల్ తాలూకా హాస్పటల్స్ అభివృద్ధి వైద్య విధాన పరిషత్తు వారు ప్రపంచ బ్యాంకుకు ఒక ప్రాజెక్ట్‌ను తయారు చేసి పంపారు· దానికి ప్రపంచ బ్యాంకు వారు కూడా అమోదం తెలిపారు· It seems that the World Bank people are very anxious to finance this project. But they wanted the particulars to be submitted by the Government of Andhra Pradesh. For want of the particulars the project is being held up at the higher level. My request to the Hon'ble Minister is that when he is going to submit those particulars required by the World Bank. This was brought to the notice of our Hon'ble Chief Minister also. When I met Ms. Sujatha Rao, who happens to be the Director of Informative Health in New Delhi, I came to know that she is also very anxious to get this project sanctioned. So, I request the Hon'ble Minister to mention when he is going to submit the particulars required by the World Bank. This is a very important project and it is first of its kind in the entire India. So, our Government has to pursue this thing and get it sanctioned by the World Bank early.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు చెప్పిన మాట వాస్తవమే· వారు అడిగిన అన్ని వివరాలు కూడా ఒకటి రెండుసార్లు ఇచ్చిన తరువాత కూడా, తిరిగి సవరించిన రిపోర్టు ఇవ్వమన్నారు; అనంతరం 20. 1993న గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో జాయింట్ సెక్రెటరీ అంబాగారికి మళ్ళీ పంపాము·

శ్రీ ఎం· ఓంకార్ (నర్సంపేట):– రాజేశ్వరరావుగారు వేసిన ప్రశ్నకు రెండు ఉప ప్రశ్నలు అడుగుతాను· రు· 322·06 కోట్లతో ప్రపంచ బ్యాంకు సహాయంతో చెయ్యదలచుకున్న ఈ స్కీము ఇప్పుడు ఏ దశలో ఉంది? ఎప్పటి వరకూ శాంక్షన్ అవుతుంది? అభివృద్ధి చెయ్యదలచుకున్న హాస్పటల్స్‌ను మూడు కేటగిరీస్ క్రింద చేశారు· అప్‌గ్రేడేషన్, న్యూ హాస్పటల్స్, స్ట్రాండరయిజేషన్ వరంగల్‌లో నా నియోజకవర్గం నర్సంపేటలో స్ట్రాండర్డయిజేషన్ అన్నారు· బెడ్స్ సంఖ్య పెంచడం లేదు· అప్‌గ్రెడేషన్ లేదు· ఎందుకు పక్షపాత వైఖరితో చూస్తున్నారు· 30 బెడెడ్ హాస్పటల్‌ను 100 బెడెడ్ హాస్పటల్‌గా చెయ్యాలి· చేస్తారా? ఇక సింహాద్రి సత్యవారాయణగారు అడిగిన దానికి ఉప ప్రశ్న· ఉస్మానియా, గాంధీ ప్రభుత్వ వైద్యశాలల మీద ప్రజలకు నమ్మకం పోయి, ఆపోలో, నిమ్స్, మెడ్విన్ వంటి వాటి మీదకు గాలి పోతోంది· సర్కారు బళ్లు మాదిరిగా సర్కారు హాస్పటల్స్ కూడా ఆ గతి పట్టింది· ప్రభుత్వ హాస్పటల్స్‌లో కూడా అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తారా?

శ్రీ కె· రోశయ్య:– 22·10;91న డా· విల్లింటినెట్, లీడర్ ఆఫ్ ది టీమ్, వారితో పాటు ఇద్దరు సభ్యులు వచ్చి సంపూర్ణంగా డిస్కస్ చేసి కొన్ని సూచనలు చేశారు· ప్రాజెక్ట్ రిపోర్టును కొంత మార్చాలన్నారు· రిపోర్టులో మొదటి నుంచీ స్ట్రాండర్డయిజేషన్ అప్‌గ్రెడేషన్ ఉన్నాయి· ప్రపంచ బ్యాంకు కాన్సెప్ట్ ఏమంటే మీ హాస్పటల్స్ అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు సహాయం చెయ్యదు, కొన్ని ప్రత్యేకమైన డిసీజెస్‌ను టేకిట్ చెయ్యడానికి ముందుకు వస్తే, సహాయం చేస్తాము' అన్నారు· వారు చెప్పిన సలహాలు దృష్టిలో పెట్టుకుని రివైజ్డ్ రిపోర్టును పంపాము· 1993 జనవరి 20న ఫైనల్‌గా వారు కోరినట్లుగా రివోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపాము· వారి నుంచి ప్రపంచ బ్యాంకుకు వెడుతుంది· ఇక గౌరవ సభ్యుడు అన్నట్లు నర్సంపేటకు సంబంధించి పక్షపాతం ఏమీ లేదు· అక్కడి హాస్పటల్ అభివృద్ధికి అవసరాన్ని బట్టి ఏ విధంగా చెయ్యడానికి వీలుంటుందో చేద్దాము· ప్రభుత్వ వైద్యశాలల మీద ప్రజలకు నమ్మకం పోతోందన్నారు· వారి వాదనతో కొంత వరకూ ఏకీభవిస్తున్నాను, ప్రభుత్వం కూడా పదే పదే అలోచిస్తున్నది· ప్రభుత్వ వైద్య శాలల్లో కూడా సర్వ సదుపాయాలు కల్పించి అప్‌గ్రేడ్ చెయ్యాలి· బాగా అభివృద్ధి చెయ్యాలనే ప్రయత్నం ఉంది· అందుకు చాలా వ్యయం అవుతుంది· నిమ్స్‌కు అటానమీ ఉంది· పేదలకు ఉచిత వైద్య సహాయం చేస్తూ, పెద్దవారికి ఛార్జెస్ పెట్టి, వసూలు చేసే ఒక పద్ధతి అమలులో ఉంది· అది కొంత వరకూ తృప్తి కరంగానే ఉంది· సంపూర్ణంగా అని అనడం లేదు· కంపారిటివ్‌గా చూస్తే బాగానే జరుగుతోంది· ఆ రీతిలో క్రమక్రమంగా పెద్ద పెద్ద హాస్పటల్స్‌కు అటానమీ ఇచ్చే అలోచన ఉంది· ఇందుకు కొంత టైం పడుతుంది·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– మంత్రిగారు కొన్ని హాస్పటల్స్ ప్రపోజ్ చేసినట్లు చెప్పారు· ఆ జీవోలు ఉన్నాయి· ఇదివరకు గల తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కేవలం పి· ఎ·సి·లు మాత్రమే ఉన్న తాలూకాలను వదిలేశారు· వాటికి ప్రపోజల్స్ లేవు· కారణం ఏమిటి? నల్గొండ జిల్లా, నక్కిరేకల్, మిర్యాలగూడ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో గతంలో ఉన్న పి హెచ్·సిలే ఉన్నాయి· ఎందుకు అక్కడ అప్‌గ్రేడ్ చెయ్యరు? ఇప్పుడయినా చేస్తారా?

ఉస్మానియా గురించి చెప్పారు· అల్ట్రా సౌండ్ మెషిన్ పెడివోయి అక్కడ రెండు సంవత్సరాలయింది· నేను అక్కడ రెండు నెలలు జబ్బుతో ఉన్నాను· మంత్రిగారు వస్తారేమో చూపుదామని అనుకున్నాను· రాలేదు· లెట్టీ కూడా లేదు· మందులు వ్రాసి ఇచ్చి బయట కొనుక్కోమంటారు· పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది· మంత్రిగారి గుర్తించి, మాసి అయినా, మార్చే ప్రయత్నం చేస్తారా? పెడివోయిన మెషిన్‌ను బాగు చేయించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– వారు యదార్థమే చెప్పారనుకుంటున్నాను· నేను చూడక పోయినా వాస్తవంగానే భావిస్తున్నాను· ఉత్ప్రేక్ష అనుకోవడం లేదు· హాస్పటల్స్ పరిస్థితి మెరుగుపరచవలసిన అవసరం ఉందనడంతో అభ్యంతరం లేదు; ఉస్మానియా గురించి వారికి తెలుసు· నిజాం కాలంలో చిన్న హాస్పటల్‌గా ఉండేది· ఇప్పుడు బెడ్ స్ట్రెంగ్త్ కాస్త్ రెట్టింపెరిగింది· రోగుల కంటే అటెండెంట్స్ ఎక్కువగా ఉంటారు· నాలుగయిదు వేల మంది అటెండెంట్స్ ఉంటారు· వారికి కూడా సదుపాయాలు చెయ్యాల్సిన అవసరం ఉంది· ఇది పెద్ద భారం· ప్రపంచ బ్యాంకు సహాయంతో డెవలప్ చెయ్యడమే కాకుండా కొన్ని హాస్పటల్స్‌కు ప్లాన్ వేశారు· అక్కడే కాకుండా ఇంకా ఏమయినా స్పెసిఫిక్‌గా ఉంటే నా దృష్టికి తెమ్మనీ కోరుతున్నాను·

శ్రీ నిహెచ్· వీరభద్రారెడ్డి (నర్సాపూర్):– తాలూకా హాస్పటల్స్‌లో, డిస్ట్రిక్ట్ హాస్పటల్స్‌లో అప్‌గ్రేడ్ చెయ్యడానికి కేంద్రప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపారు· ప్రపంచ బ్యాంకు నుంచి ఒక ప్రతినిధి బృందం ఇక్కడరకు వచ్చింది· కానీ వారికి ప్యాక్టికల్‌గా వివరాలు ఇవ్వలేదు· దాని పర్యవసానంగా వారు తిరిగి వెళ్లి పోయారు· తిరిగి ఆ ప్రతినిధి బృందాన్ని పరిశీలన కోసం పిలిచి, వివరాలు సేకరించి సరైన సమాధానం ఇచ్చి, వారి నుంచి సహాయం పొందడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ డి; శివరామరాజు:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా మొత్తం మీద రు· 322·06 కోట్లతో హాస్పటల్స్ అభివృద్ధి కోసం వివరాలతో లీస్టు ఇచ్చారు· హాస్పటల్స్ స్థాయి పెంచడం, క్రొత్త హాస్పటల్స్, స్ట్రాండర్డయిజేషన్ అని లీస్టు ఇచ్చారు· పరిస్థితి తిరోగమనంలో ఉంది; వాస్తవానికి ఎప్పుడు వస్తుంది? హాస్పటల్స్‌లో మందులున్నాయి, డాక్టర్లున్నారు, క్రమంగా నడుస్తున్నవి అని కాదు; ఇందాకే వారు ఒప్పుకున్నారు; మెడిసన్ వంటి హాస్పటల్స్ ఫ్లెవ్ స్టార్ హాస్పటల్స్ మాదిరిగా ఉన్నాయి· ప్రభుత్వ హాస్పటల్స్ వద్ద పరిసర ప్రాంతాలలోనూ, కాంపౌండ్ వాల్ – హాస్పటల్ మధ్యనా ఉండే చెత్తాచెదారము ఘోరంగా ఉంటుంది· గౌరవ మంత్రిగారిని తీసుకువెడతాను; ఏలూరు హెడ్‌క్వార్టర్స్ హాస్పటల్‌కు ఎవరయినా ఆరోగ్యవంతుడయిన వ్యక్తి వెడితే అనారోగ్యవంతుడవుతాడు· అనారోగ్యవంతుడు ఆరోగ్యం పొందడం కాదు; కాబట్టి ఒక ప్రత్యేక పథకం క్రింద హాస్పటల్స్ పరిసర ప్రాంతాలన్నిటినీ బాగుచేయించే ఏర్పాటు చేస్తారా? గార్డెన్ మాదిరిగా పెంచే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె· సాయిరెడ్డి:– డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి· జాయిన్ కావడంలేదు అన్నారు· ఎం·బి·బి·ఎస్· పాసయి, హౌస్ సర్జన్ చేసి, ఎక్కడ ఉద్యోగం ఇచ్చినా చేస్తామని వ్రాసి ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– ఉస్మానియా హాస్పటల్ సూపర్ స్పెషాలిటీ క్రింద చెయ్యడానికి కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా హాస్పటల్ కడుతున్నారు· దీనికి విదేశాల నుంచి ఆధునిక ఎక్విప్‌మెంట్‌ను దానికి ఉచితంగా ఇస్తామన్నారు· కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుని రాష్ట్రప్రభుత్వం ఆ పరికరాలను ఉచితంగా వచ్చే వాటికి రెండు సంవత్సరాల నుంచీ ఎందుకు తీసుకోలేకపోతున్నది? ఈ హాస్పటల్‌ను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీ టి· పెంచలయ్య:– రాష్ట్రం మొత్తం మీదా హాస్పిటల్స్‌లో కొన్ని లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో పరికరాలు తెచ్చారు· అవి చాలా చోట్ల చెడిపోయి, ఉపయోగం లేకుండా ఉన్నాయి· అన్ని హాస్పటల్స్‌లోనూ అటువంటి చెడిపోయిన పరికరాలను బాగు చేయించడానికి ఎంత ఖర్చవుతుంది? ఎక్కడెక్కడ చెడిపోయాయి? కొన్నిటిని రు· 20 వేల ఖర్చు పెట్టి బాగు చెయ్యొచ్చని అంటున్నారు· రాష్ట్రం మొత్తం మీద ఇందుకు అయ్యే వ్యయమెంత? డాక్టర్ల జాయిన్ కావడం లేదన్నారు· గత సంవత్సరమే మంత్రిగారు పోస్టులను భర్తీ చేస్తామన్నారు· గుంటూరు హాస్పటల్‌లో గుండె చికిత్స నిపుణుడు ఒకరు సెలవులో వెళ్ళారు· రెండు నెలల నుంచీ అడుగుతున్నా ఇంత వరకూ నియామకం చెయ్యలేదు· గవర్నమెంటు వద్దనే పెండింగులో ఉంది·

శ్రీ ఎన్· రఘురాం (జగ్గయ్యపేట):– తాలూకా హాస్పిటల్స్‌లోను, ఇతర ప్రభుత్వ హాస్పటల్స్‌లోనూ వాటి స్థాయిని పెంచే వాటికి సంబంధించిన లిస్టులో జగ్గయ్యపేట తాలూకా హాస్పటల్ కూడా ఇచ్చారు· దానిలో 14 బెడ్స్ నుంచి మరొక 16 బెడ్స్‌ను పెంచి 30 బెడెడ్ హాస్పటల్‌గా మూడు సంవత్సరాల క్రితమే పెంచారు· బిల్డింగ్ పూర్తయినా, ఇంత వరకూ 30· బెడెడ్ హాస్పటల్‌కు కావలసిన సౌకర్యాలు ఇవ్వలేదు· ఇప్పుడు దానిని 40 బెడెడ్ స్థాయికి పెంచినట్లుగా ఈ లిస్టులో మాపారు· 30 బెడ్స్‌కే సదుపాయం లేదు· 40 బెడ్స్ స్థాయిగా ఎట్లా చేస్తారు? ఈనాటికీ, అక్కడ ఎక్స్‌రే ప్లాంట్ లేదు· సదుపాయాలు కల్పిస్తారా?

శ్రీ డి· నరసింగరావు (సికింద్రాబాదు):– గాంధీ హాస్పటల్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్ నిర్మాణం చేస్తారా?

శ్రీ డి· చినమల్లయ్య:– హన్మకొండలోని హాస్పిటల్ కనీస ప్రామాణికాలకు కూడా 9·50
నోచుకోలేదు· వరంగల్ కూడా పెండింగులో ఉంది· రెండు హాస్పిటల్స్ డెవలప్ చేయలేదు· ఈ·
ఈ హాస్పిటల్స్ అభివృద్ధి కొరకు కమిటీలు వేసారు· ఈ కమిటీలు ఎక్కడికి పోయాయి? ఏమి చేస్తున్నాయి? మంత్రిగారు ఆదేశము చేసి వాటిని పునర్నిర్మించడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:– విఠల్‌రెడ్డిగారు అడిగిన దానికి సమాధానం వారు అడిగింది ఈ హాస్పిటల్స్ డెవలప్‌మెంట్ కోసం ప్రపంచ బ్యాంకు సహాయంతో తయారు చేసిన ప్రాజెక్టు నివేదిక ఏ స్థాయిలో ఉంది అన్నారు – అధ్యక్షా, దీనికి ఒక ప్రిసీక్వైట్డ్ ప్రొఫార్మా అంటూ ఉండి ఆ ప్రొఫార్మాలో సబ్మిట్ చేసిన అప్లికేషన్ కాదు. ఈ దేశంలో మొట్ట మొదటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ ప్రయత్నం ప్రారంభించింది. అందువల్లనే మనం ఇచ్చిన ప్రాథమిక నివేదికను మనతో వచ్చి డిస్కస్ చేసి వెళ్ళారు. మరొక నివేదిక ఇచ్చాము. మరలా వచ్చి డిస్కస్ చేసి వెళ్ళారు. పేర్లు మార్చమని అనేక సూచనలు వచ్చాయి. వీళ్ళ టీనెట్ అని లీడరాఫ్ ది టీమ్ వారితోటి ఇద్దరు సభ్యులు వచ్చి సెక్రటేరియట్‌లో మూడు రోజులు నిరంతరం కూర్చుని మన అధికారులతో చర్చలు చేసి ఫైనల్ డ్రాఫ్ట్ రిపోర్టు తయారు చేయించారు. దానిని 20-1-93 న గవర్నమెంటాఫ్ ఇండియాకు పంపించాము. అక్కడి నుంచే వరల్డ్ బ్యాంకుకు వెళుతుంది అనే మాట చెప్పాను. నేను ఇంకొక మాట కూడా వారికి చెబుతున్నాను. గవర్నమెంటాఫ్ ఇండియా వాళ్ళు ఈ టిపాసీ ప్రాజెక్టు రిపోర్టు ఏ రాష్ట్రం కూడా తయారు చేయలేదని మెచ్చుకుని మిగతా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇదిగో ఇలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రయత్నం చేస్తున్నది మీరు కూడా చేసుకోండి అని సూచన చేశారు. ఇది తొలి ప్రయత్నం. దీనికి కొంత టైం పడుతుంది. గుంటూరులో ఒక డాక్టరు గురించి రెండు నెలలుగా పోస్టు ఖాళీగా ఉందని అన్నారు. డాక్టరుకు పోస్టింగు ఇవ్వలేదన్నారు. దానిలో ఉన్నటువంటి యూక్యుయల్ ఫ్యాక్ట్ చెబితే కొంచెం డాక్టరుకు బాధ కలుగుతుంది. వారికి కూడా బాధ కలుగుతుంది. ఒకానొక డాక్టరు నాకు పర్సనల్‌గా ఫలానా ప్లేస్ కావాలని, నాకు అక్కడకు ఇవ్వకపోతే సెలవులో వెళతాను అని సెలవులో వెళ్ళారు. వచ్చిన తరువాత నాకు పోస్టింగు ఫలానా చోట కావాలని అంటున్నారు. ఆ పోస్టింగు కూడా ఫలానా ప్లేస్‌లోనే కావాలంటున్నారు. అంతే తప్ప వేకెన్సీస్ ఫిలప్ చేయకూడదనేది కాదు. ప్రభుత్వం సాధ్యమయినంత త్వరలో డాక్టర్లను పోస్ట్ చేద్దామనే ప్రయత్నం చేస్తున్నది. మీరు ఇక్కడ చెప్పారు. వారు తయారుగా ఉన్నారు పోస్టింగు అడిగారని – ఐ విల్ అస్క్ ది డిపార్ట్‌మెంట్ టు లుక్ ఇన్ టు ఇట్.

జగ్గయ్యపేట హాస్పిటల్ గురించి చెప్పారు. జగ్గయ్యపేట హాస్పటల్ 40 బెడెడ్ హాస్పిటల్ అన్నది ఇటీజ్ ఓన్లీ ఏ ప్రపోజల్. దయచేసి గుర్తు పెట్టుకోండి. ప్రపోజల్‌కి డెసిషన్‌కు తేడా ఉంది. ప్రపోజల్ డ్రాఫ్ట్ స్థాయిలో ఉంది. ఇదివరకు 30 పడకల హాస్పటల్ డెవలప్ చేయడానికి హాస్పిటల్ భవనం కట్టారు. అలాంటివి గతంలో 4,5 సంవత్సరాల క్రితం రమారమి 50, 52 స్థలాల్లో బిల్డింగ్స్ కట్టారు. కాని దానికి కావలసిన ఫాంక్షన్స్ ఇవ్వలేదు. చీఫ్ విప్ రాజకుమారిగారి వినుకొండలో కూడా అలాగే జరిగింది. అనేక చోట్ల అలాగే ఉన్నాయి. వాటికి కావలసిన ఎక్విప్‌మెంట్, స్టాఫ్ ఇవ్వడానికి ఒకదాని తరువాత ఒకటి చేయడానికి ప్రయత్నం చేస్తాము. జగ్గయ్య పేట కూడా నేను మాని అర్థమ్ను ఇవ్వమని మనవిచేస్తాను.

శివరామరాజుగారు పి.హెచ్.సి. లను పెద్ద పెద్దగా డెవలప్ చేయడం సంగతి దేవుడెరుగు. ఉన్న పి.హెచ్.సిలకు కాంపౌండు వాల్స్ లేక అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు.

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు అర్థం చేసుకోవడం లేదు, డాక్టర్ల పోస్టింగు మాట అటుంచండి· ఆ పోర్టుఫోలియో ఎవరికిస్తున్నారు? మంత్రిగారి పోస్టింగుకే దిక్కు లేదు· డాక్టర్ గురించి ఏమి ఆలోచన చేస్తారు? ముఖ్యమంత్రిగారే అన్నిటికి అంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:– అది విద్యాసాగరరావుగారికి సంబంధించినది లెండి·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– అది నా డొమైనే ఉంది లెండి,

శ్రీ డి· శివరామరాజు:– పరిసర ప్రాంతాల పరిశుభ్రత గురించి చెప్పండి·

శ్రీ కె· రోశయ్య:– హాస్పటల్ పరిసర ప్రాంతాలు బాగాలేవని చెబుతున్నారు నిజమే· అక్కడున్న మెడికల్ ఆఫీసర్ ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవాలి, దానికి తోడుగా సాంఘిక సేవా తత్పరత కలిగిన సంస్థలు, స్థానికంగా ఉండేవారు రాజుగారి లాంటి పెద్దలు కూడా సహకరించి ఆ శానిటేషన్ బాగుచేసేదానికి ప్రయత్నం చేయాలి· కొన్ని పి·హెచ్·సి· లకు కాంపౌండు లేదు· వెళ్లినప్పుడెల్లా చెబుతాను, అయ్యా కాంపౌండులకు కావలసిన డబ్బు స్యాంక్షన్ అవే గవర్నమెంటు శాంక్షన్ చేయాలంటే కష్టం అవుతుంది· కొంచెం సేవా తత్పరత కలిగిన వాళ్ళు ముందుకు రండి, లోకల్‌గా సర్వీస్ మోటో కలిగిన సంస్థలు ముందుకు రండని చెబుతున్నాను· కమిటీస్ గురించి అడిగారు· కొన్ని చోట్ల కమిటీలు లేకపోతే ఏ ఏ హాస్పిటల్స్‌కు లేవో చూసి, టెన్ బార్ అయినవి ఉంటే చూసి రీ కాన్‌స్టిట్యూట్ చేసి ఉన్న కమిటీలు ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేయడానికి కావలసిన సూచనలు చేస్తాను·

మిస్టర్ స్పీకర్:– నో సప్లిమెంటరీస్?

ఆయుధములను, పేలుడు ఆయుధములను పట్టుకొనుట

8–

*4072–శ్రీ సి· నర్సిరెడ్డి:– హోంశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990 నవంబరు/డిసెంబరు నెలలలో హైదరాబాదునగరంలో మారణాయుధాలను, అక్రమపేలుడు ఆయుధాలను బయల్పరచుటకు పోలీసుశాఖ యింటింటిని వెదికిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, పట్టుకొన్న ఆయుధములు ఎన్ని; అవి ఎవరినుండి పట్టుకున్నారో వారి పేర్లేవి; అక్రమంగా ఆయుధములను స్వాధీనంలో కలిగియున్న వారిపై తీసుకొన్న చర్యఏమి;

(ఇ) ప్రస్తుత అంచనాల ప్రకారం నగర వాసుల స్వాధీనంలోవున్న మొత్తం ఆయుధములలో 1 శాతంకన్న తక్కువ ఆయుధాలను మాత్రమే పోలీసులు పట్టుకొన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) నగరంలోనికి వస్తున్న ఆయుధాలను అరికట్టటానికి, మిగిలినవాటిని వుప యోగించ వీలులేకుండా పట్టుకొనుటకు తీసికొనలచిన చర్య ఏమి?

హోం శాఖామంత్రి (డా·ఎం·వి· మైసూరారెడ్డి):– (అ) 1990, నవంబరు డిశంబరు నెలల్లో అనుమానితుల గృహాలను మాత్రమే సోదా చేయటం జరిగింది·

(ఆ) 63 మంది వ్యక్తుల నుండి ఒక రివాల్వరుతో సహా, చాకులు, తల్వార్లు, ఈటెలు, కత్తులు మొదలైన మొత్తం 169 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది· 10 పోలీసు స్టేషన్ల పరిధిలో 24 క్రిమినలు కేసులు దాఖలు చేయడం జరిగింది· వీటిలో చాలా కేసుల విచారణ పెండింగులో వుంది·

(ఇ) అనుమానితుల గృహాలకు మాత్రమే సోదాలను పరిమితం చేయడం జరిగింది, అందువల్ల, నగరవాసులు కలిగివున్న మొత్తం ఆయుధాలకు సంబందించి, పట్టుకున్న ఆయుధాల శాతాన్ని లెక్కకట్టటం సాధ్యంకాదు·

(ఈ)తనిఖీలను ముమ్మరం చేయడం జరిగింది, ఈ పని కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అక్రమ ఆయుధాలు, మారణాయుధాలు ట్విన్ సిటీస్‌లో ఎన్ని ఉన్నాయన్నది సమాచారం ప్రభుత్వం దగ్గర ఏమయినా ఉందా? అంచనా ఉందా? అక్రమా యుధాలు, మారణాయుధాలు పట్టుకోవడానికి తగిన సిబ్బంది కూడా గవర్నమెంటు దగ్గర లేదనే అభిప్రాయం మాకు ఉంది· అది ఏ విధంగా అంటే అధికారుల సంఖ్య మాత్రం విపరీతంగా పెంచుకున్నారు పోలీసు డిపార్టుమెంటులో· కానీ అధికారులు ఇచ్చిన ఆజ్ఞలను అమలుపరచే క్రింది స్థాయి ఫీల్డ్‌లో ఉండే సిబ్బంది చాలా తక్కువగా ఉంది· అందువల్ల ఈ నిఘా విభాగం సరిగా పనిచేయలేకపోతున్నదన్న మాట కూడా వాస్తవమా? అయితే దీన్ని పరిష్కారం ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– ఇటువంటి అక్రమ ఆయుధాలు సరఫరా నిలుపుదల చేయడానికి·····

శ్రీ సి· నర్సిరెడ్డి:– పేర్లు అడిగాను· ఎవరి దగ్గర ఆయుధాలు తీసుకున్నారో ఆ పేర్లు చెప్పలేదు· అదేమయినా పట్టుకున్నారా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– పేర్లు చాలా ఉన్నాయి· వీటిని మీద పెట్టమంటే పెట్టిస్తాను· అక్రమ ఆయుధాల సరఫరా పంటనగరాలలోకి రాకుండా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది· టాస్క్ ఫోర్సు వారు కంటిన్యూయస్‌గా ఆయుధాలు రికవరీ చేయడానికి పంటనగరాలలో ప్రయత్నం చేస్తున్నారు· టాస్క్ ఫోర్స్ నియమించి ఆయుధాలను పట్టుకోవడం జరుగుతోంది· దాదాపు 5137 కత్తులు, డ్యాగర్స్ మొదలయినవి స్వాధీనం చేసుకోవడం జరిగింది ఇల్లీగల్ ఫైర్ ఆరమ్స్ 10 సీజ్ చేసారు· సెంబరాఫ్ కేసెస్ రిజిస్టర్డ్ అండర్ ఇండియన్ ఆరమ్స్ యాక్ట్ 521· సెంబరాఫ్ పర్సన్స్ అరెస్టెడ్ 528· ఇది కంటిన్యుయస్ ప్రాసెస్· కంటిన్యుయస్‌గా జరుగుతూనే ఉంటుంది· సిబ్బంది కొరత లేదని మనవిచేస్తున్నాను·

రేపల్లె, కొల్లూరు మండలాలలో కోతులవలన పండ్లతోటలకు నష్టం

9–

*8068–శ్రీ అంబటి రాంబాబు (రేపల్లె):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరుజిల్లా, రేపల్లె, కొల్లూరు మండలాలలోని లంకగ్రామాలలో పండ్లు, కూరగాయల తోటలను కోతులు నాశనము చేయుటవలన రైతులకు తీవ్రమైన నష్టం కలుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కోతుల బెడదనుండి రైతులను రక్షించుటకు తీసికొన చర్యలేవి?

ముఖ్యమంత్రి తరఫున వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) కృత్రిమ పద్ధతుల ద్వారా చప్పుళ్లు చేసి కోతులను భయపడి పారిపోయే లాగున చేయవలసిందనీ, వలలు వేసి కోతులను పట్టుకొని వాటిని అటవీ ప్రాంతంలో వదలి వేయవలసిందనీ రైతులకు సాముదాయకంగా సలహా ఇవ్వడం అయింది. కోతులను పట్టుకొని వాటిని అటవీ ప్రాంతానికి చేరవేయడం కోసం అటవీ శాఖ వారి సహాయంతో కోతులు పట్టుకొనే వారిని పిలిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అటవీశాఖ, ఉద్యానవన శాఖలు పాల్గొనే విధంగా సవివరమైన ప్రతిపాదన రూపొందించడం జరుగుతున్నది.

తూములూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతులకు ఋణములు

10–

*8064–(వై)– సర్వశ్రీ ఎన్. ఎస్. ఆర్. కృష్ణప్రసాద్ (మాచెర్ల), కె. విద్యాధర రావు (చింతలపూడి), జి. ముద్దుకృష్ణమనాయుడు, వై. రామకృష్ణుడు, ఎస్. చంద్ర బాబునాయుడు, శ్రీమతి ఇ. సీతారామయ్య (కూచినపూడి):– సహకారశాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరుజిల్లా, తూములూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతులకు, సహకార నియమనిబంధనలననుసరించి యిప్పటి వరకు సహకార ఋణాలు యివ్వని విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, అందుకుగల కారణము లేవి;

(ఇ) అట్టి ఋణాలను జారిచేయవలసిందిగా జిల్లా కేంద్ర సహకారబ్యాంకును ఆదేశిస్తూ 28–10–1992 తేదీ గల రిట్‌పిటిషను నెం. 14124/92లోను, 18–11–1992 తేదీగల రిట్‌పిటిషను నెం. 14124/92లోను హైకోర్టు ఉత్తర్వులు జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) హైకోర్టు ఉత్తర్వును అమలుచేయుటకు తీసికొన్న చర్య ఏమి; అప్పీ యిదారులు ఎప్పుడు విడుదల చేస్తారు?

సహకార శాఖామంత్రి (శ్రీ కె· లక్ష్మీనారాయణ):– (అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

(ఇ) అవునండీ·

(ఈ) పంట రుణాల మాన్యువల్, సాంకేతిక సంఘం సిఫారసుల ప్రకారం ఖరీఫ్ కాలానికి సంబంధించి 31–10–92 వరకు మాత్రమే రుణాలు జారీచేయాలి. 28–10–92 నాటి రిట్ పిటిషన్ డబ్ల్యూ.పి.ఎం.పి.నెం· 17766/92 లో హైకోర్టు జారీచేసిన తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం సహకార కేంద్ర బ్యాంకు 29–10–92 తేదీన అందించిన తుమ్మలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 31–10–92 నాటికి ఖరీఫ్ రుణాలు పంపిణీకి అవసరమైన డిమాండ్ పరిశీలనను గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచి కార్యాలయంలో డ్రాఫ్ట్ అప్లికేషను ఇచ్చింది· ఆ విధంగా సమర్పించిన డ్రాఫ్ట్ అప్లికేషనును డ్రా చేసేందుకు మీనుగించే ముందుగా దాన్ని ఫీల్డ్ సూపర్‌వైజరు తనిఖీ చేయాల్సి వుంటుంది రుణాలు సుంజూరుకు వాస్తవంగా సమయం లేనందున, 1992, ఖరీఫ్ కాలంలో తుమ్ములూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రుణాలు పంపిణీ చేయడానికి వీలుకాలేదు· 1992, ఖరీఫ్ పంట కొరకు అందిన డ్రాఫ్ట్ అప్లికేషన్లను తనిఖీ చేసి, నియమావళి ప్రకారం రబీ పంట కాలంలో వేసే పంటలకు సంబంధించి డ్రాఫ్ట్ అప్లికేషనుపై సభ్యులకు రుణాలు సమకూర్చవలసిందిగా గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు సలహా ఇవ్వడం జరుగుతున్నది·

00 శ్రీ ఎన్·ఎస్·ఆర్· కృష్ణప్రసాద్:– అధ్యక్షా, తుమ్ములూరు బ్యాంకు ఉద్యోగస్థులపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొని వచ్చి, వెరిఫికేషన్ అలశ్యంగా జరిగే విధంగా చేసి, ఇంతవరకు లోన్స్ శాంక్షన్ కాకుండా డిలే చేసిన మాట వాస్తవమేనా? ప్లానింగ్ బోర్డులో కూడా నాలుగు రోజుల ముందే లోన్స్ యిచ్చారని మంత్రివర్యులు చెప్పారు; ఇంతవరకు లోన్స్ యివ్వలేదు ఎన్ని లక్షలు లోపల లోన్స్ ఇస్తారు?

శ్రీ కె· లక్ష్మీనారాయణ – రాజకీయంగా చేస్తున్నారని గౌరవసభ్యులు అన్నమాట తప్పు. పంటూరులో ఇది ఒక్కటే తెలుగుదేశం సొసైటీ కాదు· దగ్గర దగ్గర 95 సొసైటీలకు పైగా వున్నాయి; 1989వ సంవత్సరంలో రికార్డ్స్ దొంగిలించడం జరిగింది· రికార్డ్స్ దొంగిలించిన తరువాత 1992వ సంవత్సరంలో రికనస్ట్రక్ట్ చేసి ఇవ్వడానికి లేట్ కావడం గురించి సొసైటీ అధ్యక్షుల వారు కోర్టుకు వెళ్లడంతో 29·10·92 న హైకోర్టు నుంచి వారికి ఆదేశాలు అందాయి; కానీ 31·10·92 తేదీ ఖరీఫ్ రుణాలు పంపిణీకి ఆఖరు తేదీ కావడంతో వాళ్లను రబీ పంట కాలంలో వేసే పంటకు అప్లయ్ చేసుకోవలసిందిగా కోరడం జరిగింది· రబీ సీజన్‌కు రు· 2 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది; డ్రాఫ్ట్ అప్లికేషన్స్ వెరిఫికేషన్ జరుగుతూ వున్నది·

సంతాప ప్రతిపాదనలు

(1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కందుల ఓబుల్‌రెడ్డిగారు మృతిపట్ల సంతాపము:

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కందుల ఓబుల్‌రెడ్డిగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."·

శ్రీ కందుల ఓబుల్‌రెడ్డిగారు మొదటిసారిగా 1955 సం·లో ఆంధ్ర అసెంబ్లీ శాసన సభ్యునిగాను, 1962 మరియు 1978 సం·లలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యునిగాను ఎన్నికైనారు· వీరు 1932 లో రైతు రక్షణ యాత్రతో రాజకీయ జీవితం ప్రారంభించారు· జమిందారీ వ్యవస్థలో కౌలుదారీ చట్టాన్ని తేవటంలో మిక్కిలి కృషి చేశారు· శిస్తు నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పలుమార్లు జైలు జీవితం గడిపారు· అవిభక్త మద్రాసు రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రధాన కార్యదర్శిగాను, రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రధాన కార్యదర్శిగాను, పార్టీ నిర్మాణానికి కృషి చేశారు· 1950లో ఆచార్య ఎన్·జీ· రంగాతో కలసి కృషికార్‌లోక్ పార్టీని స్థాపించారు· వీరు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఛైర్మన్‌గా ఉంటూ ఆ సంస్థ అభివృద్ధికి చాలా తోడ్పడినారు· వీరు బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో వ్యవసాయశాఖకు, 1978లో మర్రి చెన్నారెడ్డి, అంజయ్యగార్ల మంత్రివర్గాలలో నీటిపారుదల శాఖకు మంత్రిగా పని చేశారు·

వీరు జనవరి 3వ తేదీ ఆదివారం ఉదయం కంభం మండలంలోని స్వగ్రామమైన పంగాపురంలో మరణించారు· వీరి వయస్సు 84 సం·లు·

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అక్కినేని లోకేశ్వరరావుగారి మృతిపట్ల సంతాపము:

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ అక్కినేని లోకేశ్వరరావుగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు·"

శ్రీ అక్కినేని లోకేశ్వరరావుగారు తొలిసారిగా 1983 వ సం·లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైనారు· వీరు పంచాయతీ సమితి అధ్యక్షులుగాను, కనకదుర్గ గ్రామీణ బ్యాంకు గౌరవ సభ్యులుగాను పనిచేశారు· వీరు జనవరి 30వ తేదీ శనివారం ఉదయం హైదరాబాద్‌లో మరణించారు· వీరి స్వగ్రామం ఉయ్యూరుకు దగ్గరలో ఉన్న చినపోగిరాల· వీరి వయస్సు 46 సం·లు·

(3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారి మృతిపట్ల సంతాపం·

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు·"

శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారు 1953 సం·లో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో ఆంధ్రా అసెంబ్లీ శాసనసభ సభ్యునిగా ఎన్నికైనారు· వీరు స్వాతంత్ర్య పోరాటంలో చాలా మరుకుగా పాల్గొన్నారు· అనేక మార్లు జైలు శిక్షలు అనుభవించారు· వీరు గత 2ఐ సం·ల నుండి గండిపేట సమీపంలోని తాము స్వయంగా స్థాపించిన జ్ఞానాశ్రమంలో జీవితాన్ని గడుపుతున్నారు· వీరి స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లాలోని కపిలేశ్వర పురం; వీరు ఫిబ్రవరి 5వ తేది గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతతో మరణించారు· వీరి వయస్సు 83 సం·లు·

(గౌరవ సభ్యులు నిలబడి రెండు నిముషాలు మౌనం పాటించారు·)

ప్రకటనలు:

(1) శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి తమ పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యత్వానికి రాజీనామా యిచ్చారు·

Mr. Speaker:- I am to announce to the House that Sri K. Ram Bhupal Reddy, an elected Member from Panyam Assembly Constituency has resigned his Seat in Andhra Pradesh Legislative Assembly w.e. from 11.1.1993.

(2) అధ్యక్షుల పేర్ల పట్టిక

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairmen for the 9th Session:

Sri R. Rajagopal Reddy
Sri T. Purushotham Rao
Smt. Mary Ravindranath
Smt. Prathibha Bharathi
Sri Mohd. Rajab Ali
Sri K. Yerran Naidu

(3) గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే తీర్మానమునకు సవరణలు ప్రతిపాదించుటకు నిర్ణీత సమయము గురించి

Mr. Speaker:- I have to acquaint to the House that on 11.2.1993 the Governor was pleased to address the Members of the House and a copy of the Address was laid on the Table of the House. I am to announce to the House that amendments to the motion of thanks on the Governor's Address will be received by the Secretary to Legislature up to 5.00 P.M. to today i.e., 12.2.1993.

సభాసమక్షములో పెట్టిన పత్రము: సభావ్యవహారముల సమితి నిర్ణయములు

Sri K. Rosaiah:- Sir, I beg to place on the Table:

శ్రీ బి· పురుషోత్తమరావు:– నేను అయితే త్యాగను, వారు త్యాగుతారో లేదో నాకు తెలియదు· వారు త్యాగరని ప్రకటించుకొన్నారు సంతోషం· మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను· అందరం కలసి ఎవర్ని త్యాగకుండా చేయడం గురించి చెబుతున్నాను· ఈ త్యాగుడు అనే అభ్యాసం చంద్రబాబునాయుడు ఒక సర్కులర్ ఇస్యూచేసిన ఆగదు· లేదా ప్రభుత్వం ఈ రోజు ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి ఇంప్లిమెంటేషన్ తెచ్చినంతమాత్రాన ఆగదు· అప గలిగితే అందరికన్నా నేను ముందు సంతోషిస్తాను మద్యపానానికి సంబంధించిన విషయంలో· ఇది ఈ రోజు కొత్తగా వచ్చింది కాదు· దీని పూర్వపరాలు కూడా కొంత చరిత్ర వినాల్సి ఉందని కోరుతున్నాను· మద్యపాన నిషేధానికి సంబంధించినంతవరకు గత రెండు శతాబ్దములుగా మద్యపాన నిషేధం ప్రత్యేకంగా మహిళలు ఆందోళన చేసినటువంటి మీ దృష్టికి తీసుకువస్తున్నాను· మొట్టమొదటసారి అమెరికాలో···· Many people believed a close relationship existed between drunkeness and the rising incidence of crime, poverty, and violence, concluding that the only way to protect society from this threat was to abolish the "drunkard making business." The first state prohibition law, passed in Maine in 1851. Prohibited the manufacture and sale of "spiritous or intoxicating liquors" not intended for medical or mechanical purposes, and 13 of the 31 States had such laws by 1855. 1855లో మొట్టమొదటసారి అమెరికాలో మద్యపాన నిషేధానికి చట్టం తెచ్చినప్పుడు అక్కడ కూడా In relation to this,

the extraordinary "Womens War" broke out across the nation in 1873. Thousands of women marched from church meetings to saloons, where with prayer and song they demanded - with transitory results - that saloon keepers give up their business. By 1900, millions of men and women were beginning to share this hostility toward the saloon and to regard it as the most dangerous social institution then threatening the family. The Anti-Saloon League of America (A.S.I.) organised in Ohio, enactively marshaled such people into political action. State chapters of the A.S.L. endorsed candidates for public office and demanded of their State Governments that the people be allowed to vote yes or no the question of continuing to license the saloons.

By 1876, no less than 23 of the 48 States had adopted anti-saloon laws, which in those states closed the saloons and prohibited the manufacture of any alcoholic beverages. Even more significant, the national elections of that year returned a U.S. Congress in which the A.S.L. - supported dry members (those who supported Prohibition) outnumbered the wet members (those who were against prohibition) by more than two to one. On December, 22, 1917, with majorities well in excess of the two-thirds requirement. Congress submitted to the States the 18th Amendment to the Constitution which prohibited "the manufacture, sale or transportation of intoxicating liquors". By January, 1919 ratification was complete with 80 per cent of the members of 46 States legislatures recorded in approval. అదే విధంగా బ్రిటన్‌లో గాని యితర దేశాలలో గాని మూడండి. బ్రిటన్‌లో While rallying British workers to increase their productivity in support of the war effort, Prime Minister David Llyod George stated "we are fighting Germany, Austria and drink and as far as I can see, the greatest of these three deadly foes is drink". Soon the British Government limited the sale of alcoholic drink to a few early evening hours. అందుకని మద్య నిషేధం పెట్టాలనేది యిప్పుడు కొత్తగా వచ్చింది కాదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నో రాష్ట్రాలలో మధ్య నిషేధం చేశాము. ఇప్పుడు చేయాలనుకుంటున్నాము. అయితే చేయాలను కున్నప్పుడు అగ్రహం, ద్వేషంతో దీనిని రాజకీయ ఉద్యమం చేయవద్దు అని మనవి చేస్తున్నాను. దాని గురించి జాగ్రత్తగా ఆలోచించాలి. ఇప్పుడు వచ్చినటువంటి వాతావరణ ములో ఏ విధంగా ప్రయత్నం చేయాలనేది ఆలోచించాలి. ఇంతవరకు మనకున్న అనుభవాలను దృష్టిలోపెట్టుకోవాలి. మనవద్ద వున్న అనుభవాలనే గాక ప్రపంచములో వచ్చిన అనుభవాలను కూడ దృష్టిలోపెట్టుకుని చేయాలి. తొందరడపడి చట్టం తెచ్చినంత మాత్రాన మద్యనిషేధం

అమలుకాదు· చట్టం తీసుకురావడం పెద్ద కష్టమైన పని కాదు· కాని నిషేధించిన తరువాత సరైన వాతావరణం లేకపోతే కష్టం· ప్రజలలో దానికనుగుణంగా సరైన వాతావరణం లేకపోలే కష్టం ప్రజలలో వచ్చిన వాతావరణాన్ని బట్టి ఎట్లా చేయాలనేది ఆలోచించాలి· మద్య నిషేధం ప్రవేశపెట్టాలన్నప్పుడు, రాజకీయ నాయకులు, సంఘ కార్యకర్తలు, సమాజములో వున్న వాతావరణాన్ని దృష్టిలోపెట్టుకొని చట్టం చేయాలనే దాని గురించి ప్రధానంగా ఆలోచించాలి· కాబట్టి మన పార్టీలు గానే, సాంఘిక కార్యక్రమాలు గాని ప్రజలు త్యాగంకుండా వుండేట్లు చేయాలి· ఈ త్యాగడం అనేది ఏదో బీద ప్రజలు త్యాగుతున్నారు అని పై అంతస్థులో వున్న వారు బీద ప్రజల కన్నీళ్లు తుడవడం కాదు· ఈ త్యాగకుండా వుండడం అనేది పై నుండి క్రిందికి రావాలి· అసలు యీనాడు సమాజములో త్యాగుడు అనేది ఒక ఫ్యాషన్‌గా ఎందుకు అయిపోయింది? ఈ అన్ని కారణాలను పరిశీలించకుండా, యీ కారణాలో వున్న సాంఘిక, ఆర్థికమైనటువంటి సంబంధాలను గుర్తు పెట్టుకోకుండా కవలం ఏనో చట్టాన్ని తీసుకువస్తే జరుగుతుందనేది గాకుండా అన్ని కోణాల నుంచి దాని గురించి ఆలోచించాలి· సలహాలు చెబుతాను· మొత్తం మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలనుకున్నప్పుడు, దానికనుగుణమైన వాతావరణాన్ని ప్రజలలో తీసుకురావడానికి ఖచ్చితమైనటువంటి చర్య తీసుకోవాలి· మొదట యీ త్యాగుడు అలవాటును పట్టణాలలో····

Chairman:- I am now adjourning the House for ten minutes for tea-break.

(The House then adjourned at 11.22 p.m.)

సభ తిరిగి ఉదయం 11·30 గంటలకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాద తీర్మానముపై చర్చ

130 శ్రీ టి· పురుషోత్తమరావు:- అధ్యక్షా, నేను ఇంతకుముందు నా ప్రసంగంలో మద్యపానానికి సంబంధించి మాట్లాడాను· మళ్లీ ఇంకొకసారి తమదృష్టికి తీసుకొనిరావడానికి ఒక మాట మనవిచేస్తున్నాను· ఈ మద్యపానం మాన్పించాలనే భావన స్నేహయొక్క పవిత్రమైన హృదయం నుంచి వచ్చినటువంటిది· ఆ భావనలో ద్వేషం కాని ఆగ్రహం కాని కోపం కాని లేదు· అందులో కేవలం ప్రేమ, త్యాగం, దుఃఖం, దుర్భరభారాలను భరించే శక్తి మాత్రమే ఉంది· వారు ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక బిడ్డగా తన భర్త, తన కొడుకో, తన తమ్ముడో, అన్నో త్యాగి చెడిపోవడంతో కుటుంబం కూడా చెడిపోతున్నదనే బాధపడడం అందులో వ్యక్తం అవుతున్నది· కాని అందులో కోపం కాని ఆగ్రహం కాని ఆందోళన కాని లేదు· అందుకే దయచేసి ఈ భావనలో ఆగ్రహాన్ని రప్పించకండి, ఆందోళన రప్పించకండి, ఉద్రేకాలను రప్పించకండి, ద్వేషాన్ని రప్పించకండి అని నేను తమద్వారా సభకు మనవిచేస్తున్నాను· అయితే ఈ సందర్భంగా ఒక మాట మనవిచేస్తున్నాను·

పై అంతస్థులోనుంచి మాట్లాడేవారం ఒకటి జ్ఞాపకం ఉంచుకోవాలి· ప్రతిఒక్కరు సారాత్యాగి క్రింది జనం చెడిపోతున్నారని పై అంతస్థులవారు అంటున్నారు· ఈ కన్నీరు కార్పేటటువంటి పై అంతస్థులవారు మాత్రం ఈ కన్నీరు కార్చడం కాస్త తక్కువ చేస్తే మంచిదనినేను భావిస్తున్నాను· ఈవేళ ఈ త్యాగుడనేది సర్వవ్యాప్తి జరగడానికి కారణం ఏమిటి, ఇది ఫ్యాషనుగా మారడానికి కారణం ఏమిటి? దీనిలో ఉన్నటువంటి పరిస్థితులను మనం ఆలోచిస్తే తెలుస్తుంది· సమాజంలో వేగంగా మారుతున్న పరిస్థితులను, పట్టణ ప్రాంతాలలో వచ్చినటువంటి ఆచారాలను, నాగరికతను కూడా దృష్టిలో ఉంచుకుని ఆలోచించవలసిన అవసరం ఉంది· మనం ఈ త్యాగుడు మాన్పించాలని నిజంగా ప్రయత్నంచేస్తే మొట్టమొదట పై అంతస్థులలో దీనిని ఫ్యాషనుగా, గౌరవంగా, స్టాటస్‌గా, సాంఘిక, ఆర్థిక సంబంధాలకు – ఉద్యోగానికి వ్యాపారానికి, అంతస్థుకు ఇనుస్ట్రుమెంటుగా వాడుతున్నటువంటి విషయాన్ని తగ్గించాలి· అంటే, బార్లలో గాని, లేదా క్లబ్బులలో గాని, రేసు కోర్సులలో కాని, మొట్టమొదలు దీనిని తగ్గించడానికి కొద్దిగానైనా ప్రయత్నం చేయడానికి మన నోటినుంచి ఒక్క మాటైనా వచ్చిందా అని నేను అడుగుతున్నాను· ఆ విధంగా టోటల్ ప్రొహిబిషన్‌ను పైనుంచి క్రిందివరకు తీసుకురావడానికి ప్రయత్నిస్తేనే జరుగుతుంది· కేవలం సారా త్యాగేవారంతా బీదవారని చెప్పి మనం కూడా త్యాగుతూ, క్రింద వాళ్లను సంస్కరించడానికి ప్రయత్నంచేస్తే, అది నైతికంగా చెప్పే మాట కాదని నేను మనవి చేస్తున్నాను· అదే విధంగా, ఈ సందర్భంగా నేను మనవిచేసేదేమంటే, ఈ ప్రొహిబిషన్ అనే మాట ఇవాళ వచ్చిన మాట కాదు· దీనికి రెండు శతాబ్దాల చరిత్ర ఉంది· అది సారాతో ప్రత్యేకమైన····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– రాష్ట్రంలో మద్యపాన నిషేధం అంటే – గవర్నరుగారి ఉద్దేశ్యం గాని, సోదర సభ్యుల ఉద్దేశ్యంగాని – కేవలం సారా నిషేధమా, టోటల్ నిషేధమా? ఇది ఎలా అర్థంచేసుకోవాలో నాకు అర్థం కావడంలేదు·

శ్రీ టి· పురుషోత్తమరావు:– శ్రీ విద్యాసాగరరావుగారు అడ్వకేట్· ఆయన ఎట్లా అయినా మాట్లాడగలరు· నాకు ఆయనతో మాట్లాడే శక్తి లేదు· నేను అర్థం చేసుకున్నంత వరకు మాట్లాడుతున్నాను· గవర్నర్‌గారు ఏమి అన్నారో, వారి అభిప్రాయాలు ఏమిటో నేను చెప్పలేదు· కేవలం ఈ సమాజంలో ఉన్న పరిస్థితిని మాత్రమే వివరిస్తున్నాను· అందుకొరకే, ఈ ప్రొహిబిషన్‌పట్ల వచ్చిన అనుభవాలను కూడా దృష్టిలోపెట్టుకుని, ప్రొహిబిషన్ పెట్టిన రాష్ట్రాలలో గాని, దేశాలలో గాని మళ్లీ ప్రొహిబిషన్ ఎత్తివేసిన పరిస్థితి ఏమిటి అన్న మాట కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది· ఇలా అన్నంతమాత్రాన నేను ప్రొహిబిషన్‌కు వ్యతిరేకిని అనే మాట అనడం కూడా న్యాయం కాదు· విషయాన్ని కూలంకుషంగా చర్చించడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను· "The effects of prohibition:- The era inspired an extension body of colourful literature, most of it alleging that the period was one of moral decay and social disorder precisely because of "VIOLSTEADISM", which came to

mean the intolerable searches, seizures, and shootings by police who, with their token enforcement, seemed to threaten intrusion into the private lives of law respecting persons. It also alleged that prohibition distorted the role of alcohol in American life, causing people to drink more rather than less; that it promoted disrespect for the law; that it generated a wave of organised criminal activity, during which the bootlegger, the "speakeasy" and the gangste became popular institutions; that the profits available to criminals from illegal alcohol corrupted almost every level of Government...." దీనిమీద తిరిగి మళ్లీ ప్రొహిబిషన్ ఎత్తివేయాలనే మూవ్‌మెంట్ ఉంది· "....In the late 1920s, however, more and more Americans found the idea of repeal increasingly attractive. The reasons for this were numerous and complex, the governments failure to enforce the law being only one of them. Most Americans were happy that the old-time saloon had been abolished.... but they felt that new society was emerging in the 1920s - a primarily urban and industrial society of great geographic and social mobility and great ethnic and religious diversities, in which the protection of the family from alcohol was perhaps less socially urgent than the expansion and protection of individual freedom."

అధ్యక్షా, వేగంగా మారుతున్న కాలమాన పరిస్థితులలో ఇండివిడ్యుయల్ హూర్లాసిక్ సొసైటీలో ఉన్న పరిస్థితులలో ఒక ప్రక్క వ్యక్తి ఇచ్ఛాకాంక్షలు, మరొక ప్రక్క వేగంగా మారుతున్న కాన్‌ఫ్లిక్టింగ్ సొసైటీలో సంక్లిష్టమైన వైవిధ్యలతో కూడిన ప్రపంచ సమాజంలో ఈ రెండింటి మధ్య వస్తున్న ఒత్తిడులలో ఈ రోజు మనం రాజకీయమైన ప్రేరణను చేస్తూ, మరొక ప్రక్క కేవలం దీనిని రాజకీయ లబ్ధి కొరకు చేసే ప్రయత్నాలవల్ల జరిగే ప్రభావాలు ఏమిటని నేను అడుగుతున్నాను·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– పురుషోత్తమరావుగారు మద్యపాన నిషేధం కావలెనని అన్నారు· 160 మంది కాంగ్రెస్ సభ్యులు కూడా మద్యపాన నిషేదం కావాలని అడిగారు· ఇది రాజకీయ లబ్ధి కోసమే అడిగారేమో చెప్పమనండి·

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, మాధవరెడ్డిగారు చెప్పిన తరువాత వారి సమాచారం కూడా కొంత చెప్పవలసిన అవసరం ఉంది· మీకు తెలుసు, రామోజీరావుగారు ఐక్యవేదిక

ఏర్పాటుచేశారు. ఐక్యవేదికకు మేమందరము కూడా వెళ్ళాము. నిజంగా రాజకీయ పార్టీలకు అతీతంగా, ఒక సామరస్యపూరితమైన వాతావరణం ఉంటుంది. అందులో రాజకీయాలు రావు. ఏ విధమైన పార్టీల మాటలూ రావు. అందులో పూర్తిగా మధ్యపానాన్ని మాన్పించడానికి కావలసిన ఒక కామన్ ప్రోగ్రాం వస్తుందనే భావనతోనే వెళ్ళాను. ఆ సమావేశంలో ఏమైంది? గవర్నరుగారు సమావేశంలోంచి బయటకు పోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఇప్పుడు మనకందరకు తెలుసు. మధ్యపానాన్ని మాన్పించడానికి సంబంధించిన విషయంలో ఆయన హృదయపూర్వకంగా, మనస్ఫూర్తిగా, ఒక రిఫార్మర్‌గా, ఒక సోషల్ వర్కర్‌గా, మద్యపానాన్ని మాన్పించడానికి ప్రచారం చేసే కార్యకర్తగా పనిచేస్తున్న ఆయన సమావేశం మధ్యలో ఎందుకు బయటకు వెళ్ళవలసి వచ్చిందో గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు బాధ్యత నెరిగిన వ్యక్తి. నిన్న ఎస్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగారు కావచ్చు, నేడు విజయభాస్కరరెడ్డిగారు కావచ్చు, రేపు ఇంకొకరు కావచ్చు, ఎవరైనా కావచ్చు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడం చాలా క్లిష్టమైన పరిస్థితి. ఆ పరిస్థితిలో కూడా ఆయన సమావేశానికి పోవడం అంటే, బాధ్యత నెత్తినవేసుకుని పోయారా లేదా అనే మాట నేను అడుగుతున్నాను. ఆ పరిస్థితులలో, హావ భావ వేషాలతో, సమావేశం జరగనీయకుండా ఉన్న పరిస్థితులలో – చివరకు గవర్నరుగారు సమావేశం నుంచి బయటకు పోవడానికి దారితీసిన పరిస్థితులను గురించి కూడా మేము అడగడం లేదు, గవర్నరుగారు సమావేశాలనుంచి బయటకు పోతే, కనీసం బాధను వ్యక్తం చేశారా, విచారాన్ని వ్యక్తం చేశారా అని అడుగుతున్నాను. ఏ పేపర్ అయితే ఐక్యవేదిక గురించి ఇంత ప్రచారం చేసిందో ఆ పేపర్‌లో గవర్నర్ సమావేశానుంచి బయటకు పోయిన సందర్భంగా ఏర్పడిన బాధాకర పరిస్థితి మీద నల్ల సిరాతోనో, ఎర్ర సిరాతోనో రెండు అక్షరాలు సామాజిక స్పృహతో వారి బాధను ఎందుకు వ్యక్తీకరించలేదని అడుగుతున్నాను. బాధ గురించి చెప్పడానికి కూడా పేపర్‌లు నోచుకోలేదా అని అడుగుతున్నాను. ఇదా మీ సామాజిక స్పృహా? ఇది రాజకీయాలు తీసుకురావడం కాదా? ఇది రాజకీయ లబ్ధికొరకు కాదా అనే మాట నేను అడుగుతున్నాను. అందుకే ఈ రోజు ఇలాంటి విషయాలు వచ్చినప్పుడు మారుతున్న కాలమాన పరిస్థితులలో మన ఉద్యమాలు కాని, మన భావాలు కాని ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. నేను ఒక్కటే విశ్వసించే వాడిని. ఈ సమాజానికి కొలమానం రాజకీయాలు. Politics make the man perfect. ఈ రోజు రాజకీయాలు సమాజం యొక్క కొలమానం అయినప్పుడు – అది ప్రభుత్వంలో ఉన్న రాజకీయాలు గాని, లేదా ప్రతిపక్షాలలో ఉన్న రాజకీయాలు గాని – ఈనాడు మన రాజకీయాలలో ఉన్న కొలమానం ఏమిటి? ఈనాడు రాజకీయాలలో నేర ప్రవృత్తి, ఆకర్షక పథకాలు గ్లామర్ మరియు వేష్ – ఈ నాలుగు దుష్ట చతుష్టయాలు తీసుకురాబడ్డాయని నేను మరొక్కసారి తమకు మనవిచేస్తున్నాను. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్, పాపులిస్ట్ స్కీమ్స్, గ్లామర్ – అది సినీ గ్లామర్ కావచ్చు, మనీ గ్లామర్ కావచ్చు లేదా కట్ ఔట్ గ్లామర్ కావచ్చు దాంతోపాటు వేష్. ఈ రోజు మనం ఒకసారి ఈ వేష్ క్రియేట్ చేసినప్పుడు ఎక్కడైనా

చూడండి, అది దేశం కావచ్చు, రీజియన్ కావచ్చు, మతం కావచ్చు, వీటన్నిటిని కలుపుకొని ఒక వేవ్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం· The wave of total reaction ఆ రియాక్షన్‌యొక్క వేవ్‌ను క్రియేట్ చేసి ఒక ప్రాంతంలో దానిని మూవ్‌చేస్తూ ఆ వేవ్స్ నుండి బయటపడి ఏదో లబ్ధితో నాలుగు ఓట్లు తెచ్చుకుందామనే ప్రయత్నంలో ఉన్నారు· ఈవాళ రామజన్మభూమి దగ్గరనుంచి అయోధ్య దగ్గరనుంచి ఈనాటి ఐక్యవేదిక వరకు రాజకీయాలు ఎట్లా ప్రయాణం చేస్తున్నాయో చూడమని మీకు మనవిచేస్తున్నాను·

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– గౌరవనీయులు పురుషోత్తమరావుగారు అసందర్భంగా అయోధ్య అంటే, ఆయన నాకు కరసేవకుడుగా కనపడుతున్నారు·

శ్రీ టి· పురుషోత్తమరావు.– నా కార్యక్రమాలను సంబంధించి నేను కరసేవకుడినే కాని, మీ కార్యక్రమాలకు మాత్రం కరసేవకుడుని కాదు· వాస్తవంగా ఈ విషయం మీకు అసందర్భంగా కావచ్చు, కాని నాకు సందర్భమే· ఈ రోజు ఈ విధమైన పరిస్థితులలో రాజకీయ విషయాలన్నీ మనం ఆలోచించినప్పుడు ఈ విషయాలలో ఉన్న సత్యాలు స్వీకరించవలసిందిగా కోరుతున్నాను· ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తప్పులు ఉండవచ్చు· కాని కాంగ్రెస్ పార్టీని గ్లామర్ కార్యక్రమాలు కావు· కేవలం వేవ్స్ కార్యక్రమాలు కావు· ఇప్పుడు ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు ఒక పెద్ద మనిషిగా కానీ, కూనీ, రాజకీయాలను సరిచేద్దాము, పరిపాలనను సరిచేద్దాం, మనం అందరం కలిసి కొద్దిగానైనా రాష్ట్రంలో కొన్ని మంచిపనులు చేద్దామంటున్నారు· మనం అందరం కలిసి పనిచేద్దామని మీ అందరిని నేను కోరుతున్నాను· ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు చేపట్టిన ఈ కార్యక్రమాలన్నీ గవర్నరుగారి ప్రసంగంలో వ్యక్తం అయినాయి· అందులో ఉన్న నిర్మాణాత్మక కార్యక్రమాలన్నిటిని కూడా మీరు బలపరచాలని నేను కోరుతున్నాను·

ఇంకొక చివరి విషయం – శాంతి భద్రతలు· శాంతి భద్రతల గురించి గవర్నరుగారు తమ ప్రసంగంలో ప్రస్తావించిన విషయం మీకందరికి తెలుసు· రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను కూడా ఆయన చెప్పినారు· ఈరోజు మన శాసనసభలో అది చర్చలోకి వచ్చింది కూడా· 11 రోజుల క్రితం మన శాసనసభలోని ఒక సభ్యుని కిడ్నాప్ చేసి ఈ రోజు వరకు బందీగా ఉంచారు· ఈ విషయాన్ని కొంచెం ఓపికగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉన్న పరిస్థితిని ఒకసారి సింహావలోకనం చేసుకుంటే, శాంతిభద్రతలకు సంబంధించిన విషయాలు ఒకప్రక్క, నక్సలైట్లు మరొక ప్రక్క, రకరకాలైన నేర ప్రవృత్తి సమాజంలో ఉన్నదనే విషయం ఈనాడు మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది· దీనిని నేను దాచాల్సిన అవసరం లేదు· ఈ నక్సలైట్లకు సంబంధించిన విషయంలో నేను నాలుగు మాటలు చెప్పిన తరువాత మీగతా విషయాలలోకి వస్తాను· ఈ విషయాలు మీకు తెలిసినంతబాగా ఎవరికి తెలియదు· దీనికి ప్రత్యక్ష, పరోక్షమైన పరిస్థితి ఎట్లా ఉన్నదో కూడా మీకు తెలుసు· అధ్యక్షా, మీ కరీంనగర్ జిల్లాలోగాని, లేక తెలంగాణాలో ఇతర ప్రాంతాలలోగాని, గత రెండు సంవత్సరాల నుంచి చూస్తే, దాదాపు గ్రామాలలో అందరు వ్యవసాయం చేసుకునేటువంటి పరిస్థితి ఉంది·

జండాలు పాతడం కాని, ప్రజా కోర్టులు కాని, లేవు. అలాగే ఇతరత్రా కార్యక్రమాలు బెదిరించి కోటానుకోట్ల రూపాయల డబ్బు వసూలు చేయడం గాని – ఈ విషయాలన్నీ ఒక సారి చూస్తే, గతంలోకన్న ఇది కొంత తగ్గినాయా లేదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. గ్రామాలలో జండాలు పాతడం లేదు. వారే తీర్పులు చెప్పి, అక్కడ వ్యవసాయం చేయకుండా ఉన్న పరిస్థితి లేదు. దాంతోపాటు ప్రజాకోర్టులు లేవు. ఇదివరకు సరియైన సంఘ జీవనంలో నిన్నటివరకు ఉన్న ఇంటర్‌ఫియరెన్స్ ఈనాడు తగ్గిందనే ఒకమాట ఛటీతే అది అతిశయోక్తి కాదు. మీరు దానిని గమనించవలసిందిగా కోరుతున్నాను. అట్లానే, కొద్దో గొప్పో వారిని కంట్రోల్ చేసే పరిస్థితులలో ఉన్నాము. వాళ్లలో వచ్చే అంత:కలహాలువల్ల గాని, అంతర్ సంఘటనలవల్లగాని వారి వ్యవస్థ మూడు ముక్కలు ఆరు చెక్కలుగా విచ్ఛినం అవుతున్నదనే విషయం మీకు తెలియంది కాదు. ఆ విచ్ఛిన్నం అయ్యేటటువంటి పరిస్థితులలో, డిస్పరేట్‌లో, ఫ్రస్ట్రేషన్‌లో వారు రకరకాల్చెన మార్గాలను అవలంభిస్తున్నారు. ఏడ్చినా విచ్ఛిన్నానికి వెయ్యి మార్గాలు. నిర్మాణం చేయాలంటే, విచ్ఛిన్నం చేయగలిగినంత వేగం నిర్మాణానికి ఉండడం కష్టమనే విషయాన్ని మీద్వారా సభ్యులందరిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ పరిస్థితులలో ఒకప్రక్క కిడ్నాప్, ఒక ప్రక్క ఎన్‌కౌంటర్లు. మన లీగల్ ప్రాసెస్ గాని; మనయొక్క చట్టాలుగాని టెర్రరిజంయొక్క భయోపాతమైన పరిస్థితులను నిలువరించగల పరిస్థితి ఉన్నదా అని అడుగుతున్నాను. ఇది కోర్టులలో నిలువరించే పరిస్థితి లేదు. ఎవరినైనా పట్టుకుంటే, కోర్టులో ఎవిడెన్స్ ఇవ్వకుండాబయటకు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. మన లీగల్ ప్రాసెస్ కాని, ఇక్కడ ఉన్న పోలీసు సిస్టమ్స్ కాని, లేదా అడ్మినిస్ట్రేటివ్ పాటర్న్స్ కాని ఏ విధంగా రెగ్యులేట్ చేయ్యాలో ఒకసారి ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులను కాని, లేదా మన విద్యాసాగరరావుగారి లాంటి అడ్వకేట్ లను కాని నేను సలహా అడుగుతున్నాను. నేను ప్రభుత్వం చేసేది న్యాయమని కాని, అన్యాయమని కాని చెప్పడం లేదు. నేను ఈ శాసనసభలో సభ్యుడిని అవకముందే, ఈ దేశపు పౌరుడ్ని, పౌరుడు తరువాతే శాసనసభ్యుడిని, లేదా రాజకీయ నాయకుడిని.

కాబట్టి ఒక ప్రక్క కిడ్నాపులు, మరొక ప్రక్క ఎన్‌కౌంటర్లు. ఈ కిడ్నాపులు, ఎన్‌కౌంటర్లు తగ్గించే మార్గం చెప్పండి. ఈ కిడ్నాపులు తగ్గకపోతే, పోలీసులు ఎన్‌కౌంటర్లు మేము విడిచిపెట్టమనే చెప్పే పరిస్థితి ఉంది. ఈ ఎన్‌కౌంటర్లు కనుక పెరిగితే, పోలీసు చట్టం....

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద ప్రభుత్వ పరంగా చర్చ ప్రారంభించారు పురుషోత్తమరావుగారు. కాని ఎన్‌కౌంటర్లు అంటే, ఇన్ టెన్షనల్ ఆర్ యాక్సిడెంటల్ అనేది మాకు అర్థం కావడం లేదు. కిడ్నాప్స్ ఇంటెన్షనల్, ఎన్‌కౌంటర్లు యాక్సిడెంటల్. ఎన్‌కౌంటర్లకు కిడ్నాపులు తోడించి మాట్లాడుతున్నారు. ఎన్‌కౌంటర్లు ఇన్‌టెన్షనల్ ఆర్ యాక్సిడెంటల్ అనేది చెప్పండి.

శ్రీ టి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, వారు చెప్పిన వ్యాఖ్యానాలు వారికే ఒదిలి వేస్తున్నాను. ఎన్‌కౌంటర్లు ఇన్‌టెన్షనల్ లేక యాక్సిడెంటలా అనే దాని గురించి నేను

వివరాలలోకి పోవడంలేదు· నేను వాస్తవం మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నాను· ఇందులోకి కూడా రాజకీయాలు తీసుకురావడానికి విద్యాసాగరరావు ప్రయత్నం చేసినారు· దీనిని వారి విజ్ఞతకే ఒదిలిపెడతాను· కాని నేను దాని గురించి ఏమీ కామెంట్ చేయదలచుకోలేదు· అది నిజమో అబద్ధమో అక్కడ ఉన్న ఆఫీసర్ చెప్పాలి కాని నాకేం తెలుసు? ఈ రోజు కిడ్నాప్‌ల గురించి మన భావన ఏమిటి? ఈ భావన ఎందుకు వస్తున్నది? పత్రికలలో ఈ ఎన్‌కౌంటర్ల గురించి తాటికాయలంత అక్షరాలతో అనుమానాలు సంశయాలు ఎందుకు వ్యక్తం చేస్తున్నారు? ఈ సంశయాన్ని వ్యక్తం చేస్తున్న పరిస్థితులలో రేపు రాబోయే కాలంలో ఈ సమస్యలు పరిష్కరించడానికి మన బాధ్యత ఏమిటి? ఈ శాసనసభ బాధ్యత ఏమిటి? దీనిని ఆలోచించడానికి మార్గం ఏమిటి? ఈవాళ బాలరాజును అక్కడ కిడ్నాప్ చేస్తే మనమందరం అందదోళన చెందాము· దీనిని సరియైన మార్గంలో పెట్టడానికి ఈ ప్రభుత్వం సరిగా పని చేసిందని తెలిసినా కూడా మీరు ఎందుకు అంగీకరించడం లేదు· 11 రోజులుగా ఒక శాసన సభ్యుడు కిడ్నాప్ అయి ఉంటే, అంతర్గతంగా పార్టీలో ఒక ఒత్తిడి రాడడం సహజమే· అక్కడ మా పార్టీ శాసనసభ్యుడు కిడ్నాప్ అయితే మా వాళ్ళు నలుగురు కిడ్నాప్ అయినారని మొత్తుకోవడం తప్పా? ఆందోళన చెందడం తప్పా? ఆ ఆందోళనలో అయ్యా, ముఖ్య మంత్రిగారు మీరు నక్సల్బైట్లను ఒదిలిపెట్టడం అనేది తప్పా? దానికి మీరు తప్పులుపట్టి, అందులో కాంట్రడిక్షన్స్ ఉన్నాయని చెప్పడం విజ్ఞతా? ఒక దుస్సంఘటన జరిగి, అక్కడ వారు బాధపడితే, ఎందుకు బాధపడ్డారనడం అనేది – ఇది ఎక్కడ పద్ధతి? మీకు ఓపిక ఉంటే ఓర్చుకుంటారు· కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఒక రకమైన వివేకంతో, నిగ్రహంతో ఉన్నది· చివరకు వాళ్ళంతట వాళ్లే నలుగురిని ఒదిలిపెట్టే పరిస్థితి వచ్చింది అంటే, ప్రభుత్వం ఈ విషయాన్ని ఎంత జాగ్రత్తగా ఆలోచించిందో ఆలోచించవలసిందిగా మీద్వారా సభ్యులను కోరుతున్నాను· ఈ విధంగా మతసామరస్యం పేరుతో జరుగుతున్న అరాచకం, కానీలేదా, ఈ రోజు శాంతిభద్రతలు, సిద్ధాంతం ముసుగులో జరుగుతున్న దౌర్జన్యాలు గాని, దుర్మార్గాలు గాని అదుపు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో సూచించవలసిందిగా సభ్యులందరిని మీద్వారా కోరుతున్నాను· బిర్యానిజం అనేది మన రాష్ట్రంలో జరుగుతున్నది కాదు· దీనికి అంతర్జాతీయంగా ఉన్న ప్రభావం, దానిద్వారా వస్తున్న చిక్కులు మీకందరికి తెలుసు· వీటిని గురించి నిజంగానే బహిరంగంగా మాట్లాడ లేమని కూడా మీకందరకు తెలుసు· ఆ రకంగా ఉన్న పరిస్థితులలో దీనిని జాగ్రత్తగా ఆలోచించడానికి ఏమి చెయ్యాలి అనే విషయంపై మీరందరు కూడా సలహాలు ఇవ్వాలని కూడా నేను కోరుతున్నాను· అభివృద్ధికి సంబంధించిన విషయాలు కాని, మతసామరస్యం, ప్రొహిబిషన్, శాంతిభద్రతలకు సంబంధించిన విషయాలు కాని, ముగింపు రెండు మూడు మాటలు మాట్లాడతానని మనవిచేస్తున్నాను· మతసామరస్యానికి సంబంధించి, మనం అనుసరించ వలసింది ఈ రోజు గాంధీమార్గమా, గాడ్సేమార్గమా అని ఆలోచించవలసిన అవసరం ఉంది· అంతేకాదు, ఔరంగజేబుమార్గమా, అక్బర్‌మార్గమా, అని కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది· ఔరంగజేబు తన చివరిదశలో, చనిపోయే ముందు అయన వ్రాసిన దీన్-ఇ-లాహి అనే పుస్తకం నేను చదవడం జరిగింది· అందులో అయన తనంతట తానుగా చెప్పుకున్నాడు, తన చిన్నప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుడు వచ్చి ఔరంగజేబును అడిగాడు, నువ్వు

వర్ష.

మహాచక్రవర్తివి అయ్యావు కాబట్టి నన్ను నీ సలహాదారునిగా ఉంచుకో అని దానికి వెంటనే ఔరంగజేబు ఇలా అన్నాడు. నువ్వు వెంటనే ఇక్కడనుంచి వెళ్ళిపో. నువ్వు చెప్పిన విద్యా విధానం, నీవు బోధించిన మతోన్మాదంవల్ల నేను నా తండ్రిని జైలులో పెట్టాను, నా అన్నను చంపుకున్నాను. నేను చివరకు మృద్ధాప్యంలో కృంగి కృంగి చస్తున్నాను. నా పాపాలకు నిష్కృతి లేదని వీలపించాడు. కాబట్టి అధ్యక్షా, ఈరోజు మతోన్మాదంలో ఎవరు పడినా, వారు పశ్చాత్తాపపడవలసిన పరిస్థితులు ఎదురౌతాయి, అని మనవిచేస్తున్నాను. అట్లాగే, ఈ రోజు దేశంలో ఒక మతం మరొక మతాన్ని ఆలోచన లేకుండా ద్వేషించుకుంటూ ఉంటే, మత సామరస్యానికి సంబంధించిన విషయాలలో ఉద్రిక్తతలో, తొందరలో చేసిన కష్టాలలో, చారిత్రాత్మకమైన అనుభవాలు మనకు ఉన్నాయి. ఆ చరిత్రలో గాని, ఆ రోజు ఉన్న చరిత్రలో చక్రవర్తిగాని, రాజుగాని, మతోన్మాదంతో ప్రజలను నష్టపరచి కష్టాలు పెడితే, దాని ఫలితంగా పర్యవసానాలు ఎలా వున్నాయో మనకు చారిత్రాత్మక సత్యాలు ఉన్నాయని మీకు మనవిచేస్తున్నాను. అట్లాగే మద్యపానానికి సంబంధించినంతవరకు కూడా నేను మొదటి 12.00
చెప్పాను. ఇది స్త్రీల ఆవేదననుంచి వచ్చింది దానిని రాజకీయ లబ్ధికొరకు ఉపయోగించు ము
కోకండి, రాజకీయంగా మార్చకండి. రాజకీయంచేసి ఏదో ఒక వేవ్ తీసుకువస్తే వచ్చే ఎలక్షన్లలో ఆడవాళ్లంతా మాకే ఓటువేస్తారన్న భావన్థతో వ్యవహరిస్తే ఈ సామజానికి తీరని లోటు చేసినవారమవుతామని మనవిచేస్తున్నాను. అందుకొరకు ఈ విషయం గురించి ఆలోచించినప్పుడు దీనిని ఏవిధంగా పకట్బందీగా చేయాలో ఆలోచించాలి. ఈవేళ ఉద్యోగస్థులు గాని, రాజకీయపార్టీలకు గాని కొన్ని నియమాలు పెట్టి ఇదిగో నువ్వు ఈ ఉద్యోగంలో చేరాలంటే త్యాగనని ప్రమాణం చెయ్యి అనే విధంగా ఏమైనా చట్టాలు తీసుకురావడానికి అవకాశం వుందేమో ఆలోచించాలి. ఇక శాంతిభద్రతలకు సంబంధించినంతవరకు వివరకు ఒక మాట చెపుతాను. ఇది కేవలం నక్సల్బెట్టకో, ఇంకెవరికో సంబంధించిందికాదు, ఈనాడు అధికార పార్టీల ముసుగులో, అధికార ముసుగులో కూడా నేరం జరుగుతున్నది. నేరప్రవృత్తి పెరిగిపోతున్నది. ఒకప్పక్క కానిస్టిట్యూషన్‌ను అడ్డం పెట్టుకొని మరొప్పక్క కానిస్టిట్యూషన్ పవర్‌లో నేరాలు చేయడం జరుగుతున్నది, అధికారంలోఉన్నా లేకపోయినా ఈనాడు రాజకీయపార్టీలకు చెందినవారిలో నేరప్రవృత్తి పెరిగిపోతున్నది. కానిస్టిట్యూషన్‌తో ఉంటూ అన్‌కానిస్టూషనల్ యాక్టివిటీస్‌కు పాల్పడడం అన్నది ఈనాడు ఉన్న సమస్య. దీనిని తొలగించడానికి ప్రయత్నించాలి అదృష్టవశాత్తు మన ముఖ్యమంత్రిగారు అనుభవం ఉన్నవాడు, పర్సనాలిటీ ఉన్నవాడు, క్లీన్ స్లేట్. ఈ విషయంలో ఎవరూ ఆయనను సంశయించరు. ఆయనపైన గురుతరమైన బాధ్యత ఉంది. అధికారంలో ఉన్నవారిలోగాని, ఇతరులలోగాని ఈనేర ప్రవృత్తిని తగ్గించేందుకు కొంత ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది ఇది అందరం కలిసి చేయవలసిన పని అని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంపై ముఖ్యమంత్రిగారు ఎనమన్స్‌చేసిన విషయాలన్నీ మీ దృష్టికి తెచ్చి, మంచి పంథాలో నడుస్తున్న వీటన్నింటినీ అందరూ ఆమోదించి, గవర్నరుగారి ప్రసంగాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించి ధన్యవాదాలు తెలపాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాని సభ్యులెవరూ దీనిపై స్పందించినట్టు లేదు. ఇట్ సీమ్స్ దే ఆర్ నాట్ వర్రీడ్

(నమస్తు)

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి):- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో చాలా విషయాలు ప్రస్తావించారు. చాలా ముఖ్యమైన విషయాలు, మన రాష్ట్రానికి చాలా ప్రాణప్రదమైన విషయాలు అనేకమైనవి ఇందులో వున్నాయి. ముఖ్యంగా నేను కరువు ప్రాంతంనుంచి వస్తున్నాను. నికృష్టమైన పరిస్థితులలో దుర్భర జీవితాన్ని సాగించే ప్రాంతంనుంచి నేను వస్తున్నాను. కరువు అక్కడ నృత్యం చేస్తున్నది. కరువును మేము చాలా అనుభవించినవాళ్ళం. అలాంటి కరువు గురించిన అంశం ఈనాడు గవర్నరుగారి ప్రసంగంలో చోటుచేసుకొన్నది. కరువు తరువాత దానికి అనుగుణంగా ఏర్పడ్డ మరొక సమస్య నిరుద్యోగ సమస్య. ఈ రెండు సమస్యలను రూపుమాపడంకోసం ప్రయత్నించడం జరిగింది. వీటినిమన్న గురించి ప్రస్తావించడం చాలా సముచితంగా ఉంది. అందుకు ధన్యవాదాలు చేశారని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి, అదేవిధంగా పాలకొండకు దక్షిణంగా వున్న ప్రాంతాలలో ఈ సమస్యను తీవ్రంగా ఉంది కాబట్టి దీనిని వెంటనే పరిష్కరించవలసిన అవసరం ఉందని నేను చెప్పదలచుకున్నాను అదే విధంగా కరువు నివారణకోసం నిధులు పెంచుతున్నారు. అయితే ఆ నిధులు ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ లేదేమో అని నేను అపుడప్పుడు అనుకొంటూ వుంటాను. ఎందుకంటే ఏ జిల్లాలో నిధులు ఇచ్చినాకూడా వాటిని మండలవారీగా పంచడం ఒరుగుతోంది తప్ప అయా ప్రాంతాలలోవున్న కరువు తీవ్రతనుబట్టి పంచడం లేదు. ఈ రకంగా ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ సరికాదు, ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ వుండాలని నేను అప్పుడప్పుడూ మనవిచేస్తుంటాను. ఇప్పుడు కూడా ఆ మాట చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ అవసరం. మీకు తెలుసు, ఆంధ్రదేశంలో అనేకమైన సమ్మతగ్గులు వున్నాయి. అంటే రీజనల్ ఇంబేలెన్సెస్ – ప్రాంతీయ వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ వ్యత్యాసాలను దృష్టిలోపెట్టుకొని సమస్యలను పరిష్కరించే విధానాన్ని అవలంభిస్తే సమస్యలు పరిష్కరించబడుతాయి. అదే విధంగా ఒకే జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కూడా వ్యత్యాసాలు ఉన్నాయి. ఒకే జిల్లాలో అభివృద్ధి చెందిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలూ ఉన్నాయి. అందువల్ల మనం ఇచ్చే నిధులు ఎక్కడ అవసరమో అక్కడ ఖర్చు పెడితే సమస్యకు పరిష్కారమార్గం లభిస్తుంది తప్ప లేకుంటే పరిష్కారమార్గం లభించదని చెపుతున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇక మరో ముఖ్యమైన విషయం ఇరిగేషన్. గవర్నరుగారు ఉత్పాదనకు సంబంధించిన రెండు ముఖ్యమైన అంశాలు ప్రస్తావించారు. సంపదను చేకూర్చే ఉత్పాదనా రంగాలపై దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. సమాజసంక్షేమ కార్యక్రమాలే కాకుండా సంపదను పెంపొందించే ఉత్పాదనారంగాలపై కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు గవర్నరుగారి ప్రసంగంలో తెలిపారు. అది ఏమిటంటే ఇరిగేషన్. ఎక్కడైతే నీటి పారుదల వుంటుందో అక్కడ సంపద ఉంటుందనేది మనందరికీ తెలిసిన విషయం. అందువల్ల పారే నీటి అంశం చాలా ప్రాధానమైంది. దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం జరిగింది. అందువల్ల ఈ సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించడం జరిగింది. కరువు పరిస్థితులను ఎదుర్కొనడానికి మనం ఎక్కడెక్కడ ఏ ఏ

కార్యక్రమాలను చేపట్టాలో చూడాలి. ఈనాడు చాలా పనులు మధ్యలో ఆగిపోయి ఉన్నాయి. తెగిపోయిన చెరువులు ఎన్నో వున్నాయి. వాటన్నింటికీ నిధులు సమకూర్చుకొని ఈ మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో వాటిని పూర్తిచేస్తామని ప్రకటించడం చాలా ఊరట కలిగించింది. అందుకు ప్రభుత్వానికీ, గవర్నరుగారికీ మనం అదేపనిగా ధన్యవాదాలు తెలుపవలసిన అగత్యం ఉందని అనుకొంటున్నాను. ఈ మైనర్ ఇరిగేషన్‌లో చాలా పథకాలు తీసుకొన్నారు. వరల్డ్ బ్యాంక్‌కు 120 కోట్లు ప్రతిపాదించామన్నారు. మైనర్ ఇరిగేషన్‌కు మూడింతలు కేటాయిస్తామని కూడా చెపుతున్నారు. అదే విధంగా మీడియం ఇరిగేషన్‌కు కూడా రెండు, మూడింతలు పెంచితే అవి కూడా పూర్తిచేయడానికి వీలు ఉంటుంది. నాకు తెలిసినంతవరకు ఏ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనిని చేపట్టినా దానిని 10 సంవత్సరాలలోగా పూర్తిచేసే విధానాన్ని అవలంభించాలి. అదే విధంగా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేయాలి. అదే విధంగా మైనర్ ఇరిగేషన్ పనులను ఒక సంవత్సరంలోగా పూర్తిచేసేటట్టు మనం కార్యక్రమాలను రూపొందించుకోవాలి. కాని ఈ 10 సంవత్సరాలుగా అలాంటిది జరగలేదు. ఒక్కొక్క ప్రాజెక్టు 20 సంవత్సరాలు జరుగుతుంది. మీడియం ప్రాజెక్టులు పనులు కూడా 20 సంవత్సరాలు జరుగుతున్నాయి. అందువల్ల ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తామని చెప్పడం నిజంగా ఆహ్లాదకరంగా ఉంది. నేను అపుడప్పుడు నిధుల విషయంలో ముఖ్యమంత్రిగారితో అంటుంటాను. నిధుల సమస్యను ఏవిధంగా పరిష్కరించాలి అనేది అడిగితే నేను మనవిచేసేది ఏమిటంటే మీడియం ప్రాజెక్టులను 2, 3 సంవత్సరాలలో పూర్తిచేసుకోవాలి, 10, 12 సంవత్సరాలు దాటినా ఇంకా పూర్తికాని మీడియం ప్రాజెక్టులు ఉన్నాయి. అదేవిధంగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా ఒక్కొక్కటి దశాబ్దాల క్రితం 12. తీసుకొన్నవి ఉన్నాయి. వీటిని పూర్తిచేయాలంటే మనందరం కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు మ. చేసుకొని నిధులు ఏవిధంగా సమకూర్చుకోవాలన్నది ఆలోచించాలి. ఎందుకంటే ఇది చాలా ప్రధానమైన సమస్య. ఇది ఫౌండేషన్ ఫర్ ఫ్యూచర్. దీనికోసం మనమందరం కలిసి నిధులు సమకూర్చుకోవలసి వుంది. ప్రతిపక్షనాయకులు అందరం కూడా కలిసి చర్చించాలి. ప్రజా సమస్యలపట్ల శ్రద్ధ వహించాలి. అప్పుడే సమస్యాపరిష్కారం జరిగి ప్రజా శ్రేయస్సుకు వీలౌతుంది. ఇది ముఖ్య సమస్య కనుక అన్ని పార్టీలూ కలసి నిధులు సమకూర్చుకోవాలనీ మరోసారి నేను మనవిచేస్తున్నాను. మరో విషయం మనకంటే పిన్న రాష్ట్రమైన కర్ణాటకలో కూడా 800, 900 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది. మనం మాత్రం ఇరిగేషన్‌పై 400 కోట్ల రూపాయలు అతి తక్కువగా కేటాయిస్తున్నాము. ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బలమైనవర్గాలు, ఇతరవర్గాలూ, మనందరం పాటుపడాలి. మనది వ్యవసాయక దేశం. పవర్ లేకపోతే ఏ కార్యక్రమం జరుగదు. దానికి అధిక ప్రాధాన్యం యివ్వాలి. ఈ 4, 5 సంవత్సరాలుగా యివ్వవలసిన ప్రాధాన్యం యిస్తున్నాము. ప్రతిసంవత్సరం 500 మెగావాట్ల విద్యుత్ అవసరం వుందని మనందరికీ తెలుసు. కనుక జనరేషన్‌కు విఘాతం కలుగకుండా పెంచేట్లు చేయాలన్నదే నా ఆకాంక్ష. అది చాలా మంచి విషయం. రెండవది ఇరిగేషన్‌లో 84లో కన్నా యింకా ఎక్కువ చేయాలని చెప్పడం జరిగింది. మేజర్ పార్టీలు 200 మెగావాట్లు 3, 4 సంవత్సరాలలోగా 3వ ఇరిగేషన్ ప్రాజెక్టులైనా ప్రయత్నాలు చేస్తున్నారని, ఉత్పాదకతకు జనరేషనుకు ప్రాధాన్యం యిస్తున్నది.

రూరల్ ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీకి ప్రాధాన్యం యివ్వాలి· కొన్ని గ్రామాల్లో యింకా వెలుగు చూడనివి వున్నాయి· అది విచారకరమైన విషయం· అదీ మనకు స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాల తరువాత ఈ పరిస్థితి వుండటం నిజంగా శోచనీయం· కనుక రూరల్ ఏరియా ఎలక్ట్రిఫికేషనుకు మైనర్ యిరిగేషన్‌లో ప్రాధాన్యత యివ్వాలి· ప్రతి గ్రామాన్నీ ఎలక్ట్రిఫికేట్ చేయాలి· యిందుకు తగు ప్రాధాన్యం యివ్వాలి· దానికి ఏవిధానాలను అనుసరించాలో ఆలోచించుకోవాలి· దీనికోసం 1000 కోట్ల రూపాయలు పాలసీల ద్వారా ప్రపంచ బ్యాంకు సహాయం లభిస్తుందని· చాలా వరకు పవర్ జనరేషను జరుగుతుందనీ నేను అనుకుంటున్నాను· సోషల్ వెల్ఫేర్‌లో ఉత్పాదకతారంగానికి సంబంధించిన ప్రత్యేకత యివ్వడం చాలా మంచి పద్ధతి· పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ పద్ధతి పరిఢంపచేయడం, అందరికీ ఆహారధాన్యాలు అందించాలనన్నది మన ముఖ్యమంత్రిగారు అనుసరించిన మరో పద్ధతి· దీని ద్వారా 16 కేజీలు యిదివరకు యిచ్చే బియ్యాన్ని యిప్పుడు 20 కే·జీ·లకు పెంచడం· ఒకకోటి చిల్లర ప్రజలకు అందచేయడం· అది సక్రమంగా అమలుజరిగేట్లు పటిష్టమైన చర్యలు చేపట్టడం· లొసుగులు ఏవైనావున్నా అందరూ కలసి సహకరిస్తే ఏ కార్యక్రమాన్ని అయినా సక్రమంగా నెరవేర్చుకోవచ్చు· అందుకు నా ధన్యవాదాలు·

ఇకపోతే నిర్వాసితులకు హౌసింగ్ స్కీము ఇందులో లక్షా 50 వేల యిళ్లు 1992–93లో సుమారు 700 యిళ్లు కట్టాలని ప్రతిపాదన చేయబడింది· ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇళ్ల నిర్మాణం· ఇది భవిష్యత్ నిర్మాణానికి మంచిపద్ధతి· ఈ తీర్మానం బలపరిచినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు·

ఫామిలీ ప్లానింగ్ కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత యిచ్చారు· ఈ కార్యక్రమాలు దేశభవిష్యత్తుకు పునాదులని కనుక యివి సక్రమంగా అమలుజరుగాలని, కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలని నేను నివేదిస్తున్నాను·

శాంతిభద్రతల సమస్య· దాన్నిగూర్చి విపులంగా పరిశీలిద్దాము· ప్రజలందరూ సహకరిస్తే చాలా వరకూ దీన్ని కాపాడవచ్చు· యిదివరకటి మీద చాలా వరకూ శాంతిభద్రతలు బాగున్నాయి· అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నా, కొన్ని జిల్లాల్లో స్వార్థం కోసం రాజకీయ నాయకులు అలజడులను సృష్టిస్తున్నా, మనమంతా స్వార్థరహితంగా వుండి ప్రజా రక్షణ చర్యలు చేపడితే ఈ దౌర్జన్యాలు చెలరేగవనీ, మనం ఆదర్శప్రాయంగా వ్యవహరించినపుడు శాంతిభద్రతలు చక్కగావుంటాయనీ, శాసనసభ్యులు స్వలాభేచ్ఛ తగ్గించుకోవాలి· రాడికల్స్, నక్సల్బైట్స్ మన రాష్ట్రంలో వున్నారు· దానిని రాజకీయం చేయకుండా, అన్ని వర్గాలవారూ, ప్రభుత్వం, సమావేశమై సమాలోచనలు జరిపి ప్రభుత్వానికి తోడ్పడితే వారిని అదుపుచేయడం సులభం· తెలంగాణాలో వ్యవసాయం చేసుకునేవారు చాలామందే వున్నారు· హైదరాబాదు, సికింద్రాబాదులో వున్న వాళ్లు గ్రామాలకు వెళ్లి వ్యవసాయం చేసుకోవడం వున్న సంగతే· అవకాశం వున్న ప్రతిఒక్కరూ అపని చేయడానికి ప్రయత్నం చేయాలి· దీనికి అందరూ సహకారం చేయాలి· సంఘ శ్రేయస్సు అతి ముఖ్యం· ప్రతి

సమస్యనూ రాజకీయం చేయకూడదు· అంతా కలసికట్టుగా పనిచేయాలి· అప్పుడే ఏవిషయంలో అయినా విజయం సాధించడం జరుగుతుంది· దానికై నిరంతర పోరాటం అవసరం· అక్కడక్కడ నిరంకుశత్వం తలెత్తినా రాజకీయాలు లేకుండా వుంటే వాటిని అదుపు చేయడం సులభతరం అవుతాయి· ఈ ప్రయత్నంలో ప్రభుత్వమునకు అంతా మద్దతు యివ్వాలని కోరుతున్నాను· ప్రొహిబిషన్ గురించి· మద్యపాన నిషేధం గురించి చెప్పాలంటే, దీనికి అందరం వ్యతిరేకత వ్యక్తపరచవలసిందే· ఈనాడేకాదు, ఎప్పటినుంచో దీని నిషేధం కోరుతున్నాము· మహాత్మాగాంధీగారు దీనిని నిషేధించాలని కోరారు· 100 సంవత్సరాలుగా కాంగ్రెస్ వారు దానిని నిషేధించాలని, పోరాటం సలిపారు· మద్యపానానికి వ్యతిరేకత చూపుతూ కాంగ్రెస్‌పార్టీవారు అధికారంలోకి వచ్చిన తరువాత దానిని నిషేధించారు· 1967-68 లో నిషేదించినప్పుడు ఇల్లిసిట్ సారా వుంటె దాన్ని పూర్తిగా రూపుమాపలేము కదాయని వదిలేయండని చెప్పడం జరిగింది· పెద్ద ఆదాయం వస్తుందని శాఖోపశాఖలుగా విస్తరిస్తుందని ఎవరూ అనుకోలేదు· అంతకుముందు ఇట్లా కొనసాగుతుంటె, కొద్దిగా ఆదాయం వస్తుంది అనుకుంటె, మనవారు, తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత దీనికి విస్తృతమైన కార్యక్రమం పెట్టి, ఏ విధంగా డబ్బులు సంపాధించాలనే కార్యక్రమంతో····

(ఇంటరప్షన్)

వాస్తవాలు చెపుతున్నారు· వినండి – విమర్సించడం కాదు – దురుద్దేశ్యంతో కాదు····

శ్రీ వి· నాగేశ్వరరావు:– ఐ ఎగ్రి విత్ రాజగోపాల్‌గారు· పెద్దలు చేసిన మాట వాస్తవమే· యిప్పుడు ఏదో ఎజిటేషన్ వచ్చింది· గవర్నమెంటు చెప్తుతామంటోంది· సారాను సమర్థించే పద్ధతిలో మాట్లాడుతున్నారు· ఆర్ యు గోయింగుటు కంటిన్యూ యిట్· కనీసం, పోనీ, are you closing it. Government is open. You are closing. If that is the policy of the Government, let them say ఒక్క నిముషంలో అయిపోతుంది కదా····

Sri R. Rajagopal Reddy:- In due course a decision will be taken. That is what is mentioned in the Address. I think you are aware of it. ఆ కాలంలో దాన్ని విస్తృతపరిచి ఆదాయ పద్ధతులపై ద్విగుణీకరించి పర్‌ఫెక్ట్ సిస్టమ్ చేసిన విధానం కూడా వుంది· అప్పుడే ప్రియతమ నాయకుడు అయిన శ్రీ రామారావుగారు దీనికి ఆయన అధికారంలో వున్నప్పుడు యీ కార్యక్రమాన్ని చేపట్టి, దానికి ఒక ఔన్నత్యం చేకూర్చారు· అది పోయిన తరువాత కాంగ్రెస్ వారు అధికారంలోకి వచ్చిన తరువాత అదేపనిగా వ్యతిరేకతను ప్రకటించడం జరుగుతున్నది· ఎజిటేషన్ లేడీస్ చేస్తున్నారు – సంఘసేవకులు చేస్తున్నారు – శ్రీ గోపాలకృష్ణయ్యగారు చేస్తున్నారు· సంఘసేవకులు చేస్తే దానికి ఔన్నత్యం, వాలిడిటీ వున్నది· శ్రీ పురుషోత్తమ రావుగారు చెప్పినట్లు యిది మంచిది కాదు, సమంజసం కాదు, ముదావహం కాదు· రాజకీయ పార్టీలు ఎవరు అయితే దీనిని సంఘంలో అమలుపరిచారో దానిపై వ్యతిరేకించడంలో

దాని భారం పోయిందని చెప్పి మాత్రం మీకు మనవిచేస్తున్నాను· యిది ముఖ్యమైన విషయం· యిది తీసుకోవలసిన చర్య· యిది చేసేటప్పుడు చాలా పకడ్బందిగా అమలుపరచాలి ఏవిధంగా ఎట్లా చేయాలో ఆలోచించాలి అందరూ కూడా విజ్ఞతతో, రాజకీయాలకు పోకుండా దీన్ని పకడ్బందిగా మళ్లీ తలెత్తకుండా అమలుపరచడానికి ఆలోచించాలి అశామాషిగా చేయకూడదు· ఒకప్రక్క ఇల్లీసిట్ సారా తయారవుతుంటే, సంఘవిద్రోహులు చేస్తుంటే, ఎంతమంది ఆరోగ్యాన్ని పాడుచేస్తుంటే, దీన్ని గురించి యీ విధంగా వర్చించుకోవడం మంచిది కాదని మనవిచేస్తున్నాను· యీ విధంగా అనేక సమస్యలను ప్రస్తావించారు నేను ఎక్కువగా ప్రస్తావించదలచలేదు· ఎంత తక్కువగా దాని గురించి ప్రస్తావిస్తే అంత మంచిది అనుకుంటాను· ఇదివరకు మత వైషమ్యాలు లేవు· ఇతర మతాల వారు కలిసి సహజీవనం చేస్తున్నారు· ఎక్కడా వైషమ్యాలు లేవు అని అనుకుంటాను· రాజకీయాలే అప్పుడప్పుడు వైషమ్యాలను సృష్టిస్తున్నాయి ఏమోననిపిస్తున్నది· రాజకీయాల వల్ల యీ దేశంలో మతవైషమ్యాలు వచ్చాయని చెపుతున్నాను· సంఘంలో వైషమ్యాలు రావడానికి ఒక్క రాజకీయాలే కారణమని అనుకుంటాను· అందువల్ల రాజకీయాలే కొంతవరకు ఉన్నతమైన స్థాయిలో వ్యతిరేకిస్తే వెరుధ్యాలు తగ్గుతాయి; వైషమ్యాలు తగ్గుతాయని అనుకుంటాను· ఏదో రాజకీయాల కోసం, అధికారం కోసం, రాజకీయం నడిపితే తప్పకుండా వైషమ్యాలుంటాయి· ప్రజాసంక్షేమంకోసం, సంఘసంక్షేమంకోసం పాటుపడినప్పుడు వైషమ్యాలు తగ్గుతాయి· ఏ ధ్యేయంతో గెలిచామో, ఆధ్యేయాన్ని నెరవేర్చగలుగుతామని మనవిచేస్తున్నాను· రాజకీయాల్లో అప్పుడే సంఘసేవ చేయగలుగుతామని మరొక్కసారి మనవిచేస్తున్నాను· బడ్జెట్‌లో ఎగ్రికల్చరుకు ఎంతో ప్రాధాన్యం యిస్తున్నారు· ఎగ్రికల్చరు యీ మధ్య దెబ్బ తిన్నది అని చెప్పుతున్నారు· ఉత్పాదకత తగ్గిపోయిందని చెపుతున్నారు· ఎగ్రికల్చరు ప్రెసెస్ దెబ్బతిన్నాయి యీ సంవత్సరం అని మీకు తెలుసు· ఉత్పత్తులు పెరిగి దెబ్బతిన్నాయా? ఏ కారణాలవల్ల దెబ్బతిన్నాయి?· కరువుకాటకాల్లో వేరుశనగ పంట ధర విపరీతంగా పడిపోయింది· రూ· 450 40 కిలోల బస్తావుంటే, ఈనాడు 300కు కూడా కొనేవారు లేరు· సెరికల్చరు అది కూడా 200 ఉంటే, 100 రూపాయలకు పడిపోయింది· యీ విధంగా అనేకమైన పంటధరలు పడిపోతున్నాయి· పసుపుపంట ధర కూడా పడిపోయింది· ఎందుకు, ఉత్పత్తులు ఎక్కువ అయ్యాయి? నేను మొన్న ఒకరితో ప్రస్తావించినప్పుడు దిగుమతులు కూడా చేసుకోలేనప్పుడు వంటనూనె ప్రెసెస్ విపరీతంగా పడిపోయాయి· దీనికి కారణం ఎక్కువగా పంట వచ్చింది ఏమో· కర్నూలులో పంట దెబ్బతిన్నది· గుజరాత్‌లో, మహారాష్ట్రలో ఎక్కువగా వచ్చి బాగా దెబ్బతిన్నది అన్నారు· దీనికి ధర పడిపోవడానికి ముఖ్యమైన కారణంగా తీసుకుని, దీనికి ఉపశమనం జరిపితే చాలా బాగుంటుందని అనుకుంటాను· హార్టీకల్చర్‌పై మనవారు ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు· ఇప్పటికే మూడున్నర లక్షల హెక్టార్లు వుంటే, దాన్ని ఆరున్నర లక్షల హెక్టార్లకు పెంచారని అన్నారు· విస్తీర్ణం పెరిగిన విధంగా బడ్జెట్ సరిగా యివ్వకపోతే దిగుబడులు పడిపోయే ప్రమాదం వుందేమో చూసుకోండి· కేవలం వీరియా పెంచడం అంత సమంజసం కాదు ఏమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను· మీకు తెలుసు· యీ సందర్భంలో హార్టీకల్చర్ క్రాప్స్ కంటే, ఫారెస్ట్ క్రాప్స్‌కు మామూలుగా భూములను పెంచాల్సిన ఆవశ్యకత వుంది· సాండిల్‌వుడ్, సోప్‌నట్స్,

వెదురుగాని యివన్ని పెంచడానికి ప్రయత్నం చేసినప్పుడే నిజంగా ఇండస్ట్రీస్‌కు రా మెటీరియల్ లభిస్తుంది· దీన్ని ఏవిధంగా ప్రోత్సహిస్తున్నాము· ఎంత రాయితీలు యిస్తున్నారు· వీటికి రాయితీలు యిచ్చి ప్రోత్సహించండి? నిజంగా యిది ఉపయోగపడుతుంది మన రాష్ట్రానికి – నేను చిన్న సలహా యిస్తున్నాను· యివన్ని పెంచినప్పుడు నిజంగా సంపద అభివృద్ధి అవుతుంది· మామూలుగా, సాంప్రదాయిక పంటలు వేసినప్పుడే సరైన ఆదాయం రాక రైతులు బాధపడుతున్నారు· ఫారెస్ట్ క్యాప్ అటువంటివి పెంచితే, దానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఎంతో ఉపయోగపడుతుందని నేను మీకు సలహా యిస్తున్నాను· యీ విధంగా అనేకమైన కార్యక్రమాలున్నాయి· ప్రాముఖ్యమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చి అమలుచేయాలని కృతనిశ్చయంతో ఉన్నదని కూడా గవర్నరుగారు వారి ప్రసంగంలో ప్రస్తావించారు· కాబట్టి, వారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని హృదయపూర్వకంగా నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ టి· సీతారాం (ఆముదాలవలస):– అధ్యక్షా, 1993వ సంవత్సరంలో జరుగు 12·3
తున్న ఈ రాష్ట్ర శాసనసభా సమావేశంలో గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడుతున్నాను· మ·
వారు అంటారు 'అభినందించండి' అని· ఏ విధంగా మమ్మల్ని అభినందించమంటారు? ఏ విధంగా వారి స్టాండ్ అప్రిషియేట్ చేయాలో మాకు అర్థం కావడం లేదు· ఒక బాధ్యతగల శాసనసభ సభ్యునిగా, ఈనాడు దేశంలో చెలరేగుతున్న మతకలహాలు కానివ్వండి, ఇతర రాష్ట్రాలలోని పరిస్థితులు కానివ్వండి, మన రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితులను చూసిన తరువాత, ఎట్టి పరిస్థితులలో కూడా దీన్ని సమర్థించలేని పరిస్థితి ఏర్పడిందని తమద్వారా మనవిచేసుకుంటున్నాను· చాలా గొప్పగా యిక్కడ వారు కొన్ని విషయాలను పొందుపరచారు, అయోధ్య సంఘటనకు సంబంధించి, మతకలహాలకు సంబంధించి· నేను ఈ సందర్భంగా తమద్వారా ఒక్క విషయం మనవిచేయదలచుకున్నాను· ఈ అయోధ్య సంఘటన మూలంగా మతసామరస్యం దెబ్బతినడమే కాకుండా, దీని ప్రభావం భారతదేశంలోనే కాకుండా, విదేశాల నుండి మన భారతదేశం మీద పడిన రిఫ్లెక్షన్· ప్రభావాన్ని గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు· ఎందుకంటే యిక్కడ గవర్నర్‌గారి ప్రసంగంలో వారు మెన్షన్ చేశారు, చాలా సగర్వంగా చాటుకున్నారు· "మేము ఈ అయోధ్య పరిణామాల తరువాత శాంతిభద్రతలను చాలా విజయవంతంగా నెరపుతున్నాము"· అని ఇక్కడ రాష్ట్రంలోను, దేశంలోను చాటుకున్నారు· ఈ చుట్టుపక్కల, భారతదేశంమొత్తం దాని పర్యవసానంగా ఏర్పడిన పరిణామాలను ఒక్కసారి పరికించి చూడవలసిందిగా నేను కోరుతున్నాను· ఎక్కడ చూసినా నీరవ నిర్వేదవదృశ్యాలే తప్ప ప్రగతిపథంలోకి ఈ ప్రభుత్వం పయనిస్తున్నదని ఎక్కడా అనుకోవడానికి వీలులేదు· విశ్వాసం కోల్పోయినటువంటి పదికోట్ల ముస్లిం సోదరులు ఒకవైపు, దేశ ఆర్థికపరిస్థితి చిన్నాభిన్నంగా తయారవుతున్న పరిస్థితి మరొకవైపు నెలకొని వుంది· భారతదేశంలోని ఇస్లామిక్ సోదరులకు సాయుధపోరాటం ఒక్కటే శరణ్యం అనే పరిస్థితి ఇంకొకవైపు వుంది· వీటన్నింటి పర్యవసానంగా భారతదేశం లోని పరిశ్రమలకు మూలాధారమైన ఆయిల్ దిగుమతులను నిలిపివేయాలనేటటువంటి ఇస్లామిక్ నేషన్స్ తీసుకున్న నిర్ణయాలు మరొకవైపు వున్నాయి· వీటన్నింటి గురించి మనం ఆలోచిస్తున్నప్పుడు ఈ

సమస్యలను పరిష్కరించలేక సతమతమవుతున్న బలహీన ప్రధానమంత్రి ఒకవైపు, నిర్ణయాలను ఖచ్చితంగా తీసుకోలేని పిరికివాడుగా, ఈ విపత్కర పరిస్థితినుండి దేశాన్ని ముందుకు సమర్థవంతంగా నడపించలేని బలహీనుడుగా మూడకతప్పదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అంటున్నారు వీల్లు "బి జె·పి· సోదరులు మాకు ద్రోహం చేశారు" అని· మీ ఎగ్రిమెంట్ ఏమిటి, మీకు వారికి వున్న లాలూచీ ఏమిటి? ఎందుకు మీరు ఈ సందర్భంగా వారు ద్రోహం చేసినట్లుగా చెప్పవలసిన పరిస్థితి వచ్చింది? ఆనాడు అయోధ్యకు కరసేవకు వెళ్లేముందు అద్వానీగారు చెప్పారు "4 లక్షల వరకు కరసేవకులు అక్కడకు పెడుతున్నప్పుడు కేవలం కరసేవకు మాత్రమే కాదు" అని వారు చెప్పడం జరిగింది· ఆనాడు అద్వానీగారు ఏకటించారు" కరసేవకు మాత్రమే కాదు, కర్సేవకు కూడా పెడుతున్నాము" అని· అయన ఖచ్చితంగా పాంట్ యిచ్చారు, జరుగబోయే పరిణామాలను గురించి· ప్రధానమంత్రిగారికి దీన్ని నివారించవలసిన అవసరం వుంది· అందుకు కావలసిన సోర్స్ వుంది· ప్యారా మిలటరీ దళాలు వున్నాయి· స్పెషయిట్‌గా మేము అడుగుతున్నది ఒక్కటే· ఆ వివాదాస్పద స్థలాన్ని కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి ఎందుకు తీసుకోలేకపోయారని అడుగుతున్నాను· ముందుగానే ఎందుకు తీసుకోలేకపోయారు? పెగా 17 బెటాలియన్ల పారా మిలటరీ దళాలను 10 కిలో మీటర్ల దూరంలో కాపలాపెట్టారు· రూ· 80 కోట్ల వ్యయంతో వారిని అక్కడ వుంచడం జరిగింది· ఇన్ని వున్నా ఆ సంఘటనను వారు నివారించలేకపోయారు· అంటే ఖచ్చితంగా బి·జె·పి·కి, కాంగ్రెస్ పార్టీకి, ప్రాధానమంత్రికి మధ్య స్పష్టమైన అవగాహన వున్నది అని ఈ సందర్భంగా తమద్వారా మనవిచేస్తున్నాను· అంతే కాదు అద్వానీగారు అమెరికాలో ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు"స్వాతంత్ర్యం వచ్చిన తరువాత లాల్‌బహదూర్ శాస్త్రి తరువాత అంతటి గొప్ప వ్యక్తి భారతదేశానికి ప్రధాని అయ్యారు" అని· అంటే దీన్నిబట్టి మనం అర్థం చేసుకునేది ఏమంటే వారి మధ్య ఒక అవగాహన వున్నది· "మీరు మా డిస్‌ప్యూటెడ్ ల్యాండ్‌ను అధీనంలోకి తీసుకోవద్దు· మీ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా చూసే పూచీ మాది" అనే ఎస్యూరెన్సుతో ఈనాడు లాలూచీపడి ఈ విధంగా చేయడం జరిగింది· భారతదేశ ప్రజల న్యాయస్థానంలో మొదటి ముద్దాయిగా ప్రధానమంత్రి నిలబడి వుంటారు· భారతదేశంలో జరిగిన మతకలహాలకు ప్రధానమైన కారకుడుగా బాధ్యతను ఈ భారతదేశ ప్రధానమంత్రి వహించవలసిన అవసరం వుందని అని ఈ సందర్భంగా తమద్వారా మనవిచేస్తున్నాను· అంతే కాదు సాయంత్రం 6 గంటలకల్లా, కేవలం 5 గంటల కాలంలో మొత్తం డోమ్స్‌ను పలుగులు, పారలు, గునపాలు తీసుకువెళ్లి పగులగొడితే, బి·బి·సి· ప్రసారం చేస్తూ వుంటే ప్రధానమంత్రి చూస్తూ వుంటే, ఏమీ చేయలేని నిస్సహాయత, నిర్లిప్తత, దౌర్భల్యం ఆయనలో ఎందుకు వున్నది అని ఈ సందర్భంగా అడుగుతున్నాను· ఆ కార్యక్రమం అంతా సజావుగా జరిగిన తరువాత సాయంత్రం 6 గంటలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ రాజీనామా చేసిన తరువాత, 6 గంటలకు, కేబినెట్ మినిస్ట్రీ ఫార్మ్ అయి తాము ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేసినట్లుగా చెప్పారు· అధ్యక్షా, ఈ సందర్భంగా మనం ఈ సంఘటన పూర్వాపరాలను గురించి ఆలోచించవలసిన అవసరం వుంది· అదే టైమ్‌లో మిగతా మూడు బి·జె·పి· పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేయవలసిన అవసరాన్ని మరిచి పోయారు· ఆ తరువాత కేవలం రాజకీయ లబ్ధి కోసం ఆ రాష్ట్రాలలో మీరు రద్దుచేసారు·

మేము మొదటినుండి కారణం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసే విషయంలో వ్యతిరేకిస్తూనే వున్నాము. అంతేకాదు, ఈ సంఘటనకు సంబంధించి....

ఛైర్మన్:- రాష్ట్ర ప్రభుత్వాల రద్దు గురించి కాకుండా, గవర్నర్‌గారి ప్రసంగానికి సంబంధించి పాయింట్‌లోకి రండి.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్ష, వారు మొదటి పేరాగ్రాఫ్‌లో చెప్పిన దాన్ని గురించే నేను మెన్షన్ చేస్తున్నాను. ఎవరినీ కించపరచాలనే ఆలోచన నాకు లేదు ఈ దేశంలో సుమారు 2 వేల మందికి పైగా ప్రాణనష్టం జరిగింది. అధ్యక్ష, మీ అందరికీ తెలుసు, ఈనాడు బొంబాయి మహానగరంలో దారుణమైన మారణకాండ జరుగుతూ వుంది మతకలహాల పేరుతో. అహమ్మదాబాదులో జరుగుతున్న మారణకాండ గురించి కూడా మనందరికీ తెలుసు. స్వాతంత్ర్యం రాకముందు స్వాతంత్ర్య సముపార్జన కోసం కలిసి పోరాడిన సోదరులు వారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనతోకలిసి దేశాభివృద్ధికి వారు కూడా కృషిచేసారు. 12.
ఈనాడు జరుగుతున్న దానికి కారణం ఖచ్చితంగా కేంద్రంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం మ.
కాదా? ఈనాడు దీన్ని బల్లగుద్ది సగౌరవంగా వారు చెప్పుకుంటున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన పరిణామం. మేము అడుగుతున్నాము, ఈనాడు బొంబాయి, అహమ్మదాబాదు నగరాలలో మతకలహాలు, అల్లర్లు చెలరేగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలించడం లేదా? ఎందుకు మీరు అక్కడి ప్రభుత్వాలను రద్దుపరచలేకపోతున్నారు? మీరు యివన్నీ మెన్షన్ చేయకపోతే మేము అడ్రస్‌చేసే వారము కాదు. మీరు స్వంత డబ్బా వాయించుకుంటున్నారు. హైదరాబాదు నగరానికి సంబంధించి ఏ విధమైనటువంటి కమ్యూనల్ డిస్టర్బెన్సస్ జరగలేదని మీరు చెప్పడం జరిగింది. గతంలో హైదరాబాదు నగరంలోని ఓల్డ్ సిటీకే ఇవి పరిమితమై వుండేవి. ఈనాడు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా వ్యాపించాయి. అదిలాబాద్, అనంతపురం, గుంటూరు జిల్లాలలో కూడా మతకలహాలు చెలరేగాయి. అనేక సంఘటనలు జరిగాయి. దీనికి కారణం ఇటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ఈ సందర్భంగా చెప్పక తప్పదు అని మీకు మనవిచేస్తున్నాను.

సీజనల్ కండిషన్స్ గురించి కూడా వారు ప్రస్తావించారు. అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చేముందు ఢిల్లీలోనే ఒక ప్రకటనచేసారు. ఆ ప్రకటన ఏమిటంటే ఆంధ్ర రాష్ట్రంలో అపరిష్కృతంగా అనేక సమస్యలు వున్నాయని, ఈనాడు చాలా క్లిష్టమైన పరిస్థితిలో రాష్ట్రం వుందనే ఆయన అన్నారు. పరిష్కరించవలసిన సమస్యలలో డ్రాట్ ప్రధానాంశంగా గౌరవముఖ్యమంత్రిగారు ఢిల్లీనుండి ప్రెస్ స్టేట్‌మెంట్ చేశారు. అంతే కాకుండా అరక్ ఉద్యమం విషయంలో తక్షణమే చర్యతీసుకుంటాను అని ఆనాడు ఆయన ప్రకటించడం జరిగింది. ఈనాడు కరువుకాటకాలు ప్రళయతాండవం చేస్తూవుంటే, వీలయ్య తాండవంచేస్తూ వుంటే మీరు కంటిన్‌జెన్సీ ఫండ్‌ను ఏవిధంగా ఉపయోగిస్తున్నారు? జిల్లాలలో త్రాగునీటి కొరకు, మిగిలిన క్షామ పరిస్థితులను అధిగమించడానికి ఏ విధంగా ఎలకేషన్ చేశారు? మీరు యిచ్చిన డబ్బు మండలానికి ఒకటి లేదా రెండు బోర్‌వెల్స్ వేయడానికి తప్ప

సరివోదని విజ్ఞప్తి చేస్తున్నాను· ప్రజలు వలసపోతున్నారు· వొరుగు రాష్ట్రాల్నెన ఒరిస్సా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు వలసపోతున్నారు· వలస వచ్చిన ముఖ్యమంత్రి, వలస పోయే ప్రజలను గురించి పట్టించుకుంటారని నేను అనుకోను· వారిని మనం దిగుమతి చేసుకున్నాము· పార్లమెంట్ సభ్యుడు ముఖ్యమంత్రి కాకూడదు అనే నిబంధన ఏమీ లేదు· అది కాంగ్రెస్ సంస్కృతి· మీదగ్గర కంటిన్‌జెన్సీ ప్లాన్ ఏమి వుంది అని మేము అడుగుతున్నాము· కరువును ఏరకంగా ఎదుర్కోబోతున్నారు? ఈ సమస్యను ఏరకంగా గట్టెక్కించ చలమకున్నారు? దానికోసం స్పష్టమైన రూపకల్పన చేసినటువంటి బృహత్‌పథకం మీ దగ్గర వుందా అని అడుగుతున్నాము·

ఎరువులు, విత్తనాల విషయంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో సగానికిపైగా సబ్సిడీ యిచ్చిన సందర్భాలు వున్నాయి ఎరువులకు సబ్సిడీ యిచ్చాము విత్తనాలను సబ్సిడీ ధరలకు సరఫరా చేశాము మీరు చేసింది ఏమిటి అంటే వున్న సబ్సిడీని ఎత్తివేశారు· ఎవరయితే దేశానికి వెన్నెముక అని చెబుతున్నామో, ఏ రైతన్న కృషితో మూడు పూటలు అన్నం తింటున్నామో ఆ రైతన్నకు జరుగుతున్న అన్యాయం పరిష్కారం చేయడానికి మీ ప్రభుత్వం ప్రయత్నించకపోగా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను· సబ్సిడీలను ఎత్తివేయడమే కాకుండా ఎరువుల ధరలను విపరీతంగా పెంచుకుంటూపోయారు· నూరు శాతం నుండి దాదాపు రెండువందల శాతం దాకా ఎరువుల ధరలను పెంచుకుంటూ పోయారు· కరువు పరిస్థితుల్లో రైతుకు వారు యిచ్చే రిలీఫ్ యిదేనా అని అడుగుతున్నాను· ఈ ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి వుంటే, ఏమాత్రం అయినా కమిట్‌మెంట్ వుంటే, సబ్సిడీని ఎనౌన్స్ చేయమనండి· రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను· రైతులను ఆదుకోలేని దయనీయమైన పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుందని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను· అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచింది· ఎరువుల ధరలను పెంచినప్పుడు చాలా స్పష్టంగా ఒక జీ·వో·ను యివ్వడం జరిగింది ఒక డైరెక్షన్ యివ్వడం జరిగింది· అది ఏమిటంటే· "అయ్యా, పాత ఎరువులను పాత ధరలకే అమ్మండి" అనేది ఆ డైరెక్షన్, వారు ఏమి చేశారు? ఆ పార్శిల్‌లోని కొందరు ఎం·ఎల్·ఏ·లు, కొందరు మంత్రులు, కొంతమంది ఉద్యోగస్తులతో, కొంతమంది డీలర్లతో కుమ్మక్కయి, పాత ఎరువులను క్రొత్త ధరలకు అమ్మడం జరిగిందనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఆ సందర్భంగా శాసనసభలో ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో దాటవేసే పరిస్థితి వున్నప్పుడు, రైతాంగాన్ని రక్షిస్తారని, కాపాడతారని ఏ రకంగా భావించమంటారని ఈ సందర్భంగా తమద్వారా అడుగుతున్నాను·

డ్రింకింగ్ వాటరీకు సంబంధించి జిల్లాలలో చూసినప్పుడు, ఒక్కొక్క జిల్లాలో 1700 నుండి 2000 దాకా గ్రామాలు కనీసం ఒక్క బోర్‌వెల్‌గాని, బావి గాని లేని గ్రామాలు వున్నాయి· ఈ గ్రామాలను ఏ ప్రయారిటీలో ఫిక్స్ చేస్తున్నారు? నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలు ఏమిటి? మీరు నిర్దేశించిన నార్మ్స్ ఏమిటి? యాక్షన్ ప్లాన్ ఏమిటి? కొన్ని కరువు ప్రాంతాలను, ముఖ్యమంత్రిగారు, కొందరు అధికారులు తిరిగారు· అధికారులు

వారికి రిపోర్టులను యిచ్చారు. వారు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? మేరు కొన్ని జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించారు. అందులో మా శ్రీకాకుళం జిల్లాను చేర్చినందుకు చాలా సంతోషం. ఈనాడు మీరు తాత్కాలికమైన, పనికిరానటువంటి చర్యలుతీసుకొని, పుస్తకాల్లో చూపించి మమ్మల్ని సంతృప్తిపరచాలని ప్రయత్నించకండి. శ్రీకాకుళం జిల్లాకు జీవనాధారం వంశధార.. వంశధార రెండవ దశను గురించి డిల్‌చేయడంలో మేరు ఏమి ప్రయత్నం చేశారు. ఏపాటి చిత్తశుద్ధి వుంది అని అడుగుతున్నాను. వంశధార రెండవ దశ క్రింద 1 లక్షా 40 వేల ఎకరాల భూమిని సాగులోనికి తీసుకురావడానికి అవకాశం వుంది. దాన్ని బొత్తిగా నిర్లక్ష్యం చేశారు. జె.బి. పట్నాయక్‌గారితో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు చర్చించి, సంతకాలు పెట్టడం జరుగుతే, మరలా వారు వచ్చి చర్చలు పూర్తిచేసినట్లుగా చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డిగారు ఒరిస్సా వెళ్లి, అప్పటి ముఖ్యమంత్రితో మాట్లాడి క్లియర్‌చేసినట్లుగా చెప్పారు. అది మీరు క్లియర్ చేస్తే ఈనాడు 8వ పంచవర్ష ప్రణాళికలో ఎందుకు ఇన్‌క్లూడ్ చేయలేదు? మీరు వంశధారకు కేటాయించిన నిధులు ఎంత? 8వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 5 కోట్లు మాత్రమే మీరు వంశధారకు కేటాయించారు. ఇదా మీ చిత్తశుద్ధి అని అడుగుతున్నాను. ఆ డబ్బు ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్‌కు కూడా సరిపోదు. అటువంటి పరిస్థితుల్లో వారు శ్రీకాకుళం, తెలుగుగంగ, వంశధార మొదలగు ప్రాజెక్టులను క్లియర్ చేస్తామని ఏ విధంగా చెబుతున్నారు? ఆనాడు కేంద్రంతో రామారావుగారు తగవు పెట్టుకున్నందువల్లనే నిధులు రావడం లేదని వారు ప్రచారం కొనసాగించారు. ఈనాడు మేము అడుగుతున్నాము. కేంద్రంలో వున్న ప్రభుత్వం వారిది. రాష్ట్రంలో వున్న ప్రభుత్వం వారిది. పెద్ద పార్లమెంట్ నుండి దిగుమతి చేసుకున్న ముఖ్యమంత్రి వున్నారు. ప్రధానమంత్రిగారి దగ్గర తమకు అపారమైన పలుకుబడి వుందని వారు చెబుతున్నారు. ఆ పలుకుబడిని ఉపయోగించి ఎన్ని క్లియరెన్సులు తెచ్చారు? వారికి చిత్తశుద్ధి వుందా? ఈ రాష్ట్రాన్ని సత్వరంగా సమగ్రాభివృద్ధి వైపు తీసుకువెళ్లే ఆలోచన వుందా? ఉంటే ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో తెచ్చిన క్లియరెన్సులను ఒక్కటుంటే ఒక్కటి చూపమనండి. వారు ఎన్ని ప్రాజెక్టులను తేగలిగారు? ప్రాజెక్టుల విషయంలో పరిశ్రమల విషయంలో ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం కోసం నడుం బిగించి, పిడికిళ్లు బిగించి పోరాటం వైపు ప్రజలు పోకముందే ఈ ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం, అవశ్యకత వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రజలు తమకు వున్న సహనాన్ని కోల్పోకముందే వారు కళ్లు తెరవవలసిన అవసరం వుందని ఈ ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను. అంతే కాకుండా వారు ఈనాడు హైదరాబాదు నగరానికి మంచినీరు తెస్తామని చెబుతున్నారు. ఏది? తెస్తే వద్దు అన్నామా? ఎన్నేళ్లు 12:5
నుంచో తెస్తున్నారు? ఎన్నేళ్లుగా మీరు మభ్యపెడుతున్నారు? మీరు ప్రజలను తెలివి తక్కువ మ.
వాళ్లు అనుకుంటున్నారా? హైదరాబాదు ట్విన్ సిటీలకు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో కృష్ణానది నుంచి నాగార్జునసాగర్ అక్కంపల్లి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా నీళ్లు తేవాలని ఆలోచనచేసి భూసేకరణ జరిగి నష్టపరిహారం చెల్లించాలనుకునే సమయంలో ఆనాడు ఇప్పుడు మంత్రిగా వున్న పి. జనార్ధనరెడ్డిగారు అలాగే మజిమ్మ ఎం.పి.గారు ఆ స్థలం చూసి వచ్చారు. చెన్నారెడ్డిగారి టైంలో వాళ్లు ఒక సెటిల్‌మెంట్

ఇచ్చారు. ఈ జంటనగరాలకు ఏమయినా నీళ్లు తేవాలన్న ప్రయత్నం జరిగిందీ అంటే అది రామారావుగారి హయాములోనే జరిగింది. స్థల సేకరణ జరిగింది. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంచేసిందన్న ప్రకటన కూడా పత్రికలలో ఇచ్చారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆనాడు బాధ్యత గలిగిన మీ మంత్రి యిచ్చారు. ఖాళీ కుండల ప్రదర్శన చేశారు. ఇవ్వాళ ఆ కుండలే ఎక్కువ శబ్దాలుచేస్తున్నాయి. ఖాళీ కుండలే ఎక్కువ శబ్దాలు చేస్తాయి అన్నట్లుగా ఆ నాడుడికి, ఆర్యోక్తికి నిదర్శనంగా ఈ రోజు శాసనసభలో చేతులు కట్టుకుని ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఇవ్వాళ మంత్రిగారు ఉన్నారా అని అడుగుతున్నాను. ట్విన్ సిటీస్‌లో ఆవేళ ఉద్యమాలు జరుపుతామని చెప్పి రామారావుగారి ఇంటి ముందుకు వెళ్లారు. ఆవేళ కుండలు పగులగొట్టారు. ఇవ్వాళ మీకు ఆ సమస్య కనిపించడం లేదా అని అడుగుతున్నాను. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే ఫ్లోరైడ్ కల్చర్ గురించి ఇందులో మీరు మెన్షన్ చేశారు. నీలి విప్లవం మేము ప్రోత్సాహిస్తామంటున్నారు. ఏమిటి మీ నీలి విప్లవం? నీలి విప్లవం కోసం మీరు నిర్మించుకున్న మార్గదర్శక సూత్రాలు ఏమిటి? నీలి విప్లవంకోసం మీరు నిర్దేశించుకున్న నారమ్స్ ఏమిటి? ఎప్పుడో తరతరాలుగా ఉంటూ అదే జీవనోపాధిని నమ్ముకుని ఉన్న ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి ఎంత ప్రాధాన్యత ఇచ్చారని అడుగుతున్నాను. తరతరాల బాగ్యంగా, అదే సంపదగా, అదే జీవనోపాధిగా బ్రతుకుతున్న మత్స్య కార్మికుల పొట్టగొట్టి మీ ప్రభుత్వ తాబేదారులకు, మంత్రులకు, ఎం.ఎల్.ఏ.లకు, బంధువులకు కట్టబెడుతున్నారు. కట్టబెట్టిన తరువాత ఇంటర్వ్యూలు జరిగాయి. కన్ఫర్మ్ చేశారు. అందులో కూడా షోర్ డెవలప్‌మెంట్ అథారిటీ వాళ్లు ఇంటర్వ్యూ జరిగిన వారికి అప్పచెప్పకుండా ఫిజికల్‌గా అందులో కూడా కిక్‌బ్యాక్స్ ఆశించి మళ్లీ ఇవ్వాళ బ్యాక్‌డోర్ బిజినెస్‌లో ఈ వ్యవహారం సాగుతోంది. ఈ మత్స్య కార్మికులకు మొత్తం ఈ ఆంధ్ర రాష్ట్రంలో మీరు చేపట్టిన నీలి విప్లవంకు బదులుగా మత్స్య కార్మికులు కౌంటర్ రివల్యూషన్ ఈ నీలి విప్లవానికి ప్రతీగా తీయడానికి సిద్ధం అవుతున్నారు. వారు ఉద్యుక్తులవుతున్నారన్న విషయం విస్మరిస్తున్నారంటే దానికి ప్రతిఫలం మీరు అనుభవించవలసి వుంటుంది. వాళ్లు చాలా స్పష్టంగా చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా కోస్టల్ ఏరియా మొత్తం మత్స్య కార్మికులు అపోజ్ అవుతున్నారు. కలక్టరు దగ్గరకు, ఎం.ఆర్.ఓ. దగ్గరకు వెళుతున్నారు. అయ్యా అవి మా భూములు మా పొట్టకొట్టి తీసుకుంటున్నారని చెబుతున్నారు. దానికి మీరు ఇస్తున్న పరిస్థితి ఏమిటి? మేము రిప్రజెంటేషన్స్ పంపించాము. ఆనాడు పొన్నాల లక్ష్మయ్యగారు ఫిషర్ మినిస్టర్‌గా వున్నారు దాని మీద కొన్ని సంఘటనలతో మేము వ్రాసి పంపించాము. వారు మాకు ఎంక్వయిరీ చేస్తున్నామంటూ సమాధానం పంపించారు. ఏది మీ దర్యాప్తు? పరిశీలిస్తామంటున్నారు. ఏది మీ పరిశీలన? శీలం పోయిన తరువాత మీరు పరిశీలిస్తారా? ఎన్నాళ్లు దర్యాప్తు జరపాలి? ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లుగా కూడా లేదు. వాళ్ల సమస్య మీద. ఎంత చెప్పినా దున్నపోతు మీద వర్షంపడ్డట్లుగా మా పని మాదే అన్నట్లుగా వున్నారు. ఏదో ప్రతిపక్షాలు అరుచుకుంటారనుకుంటున్నారు. కానీ ప్రజలు గమనిస్తున్నారు.

పూర్వంకన్నా విద్యావంతులయిన ప్రజానీకం లీటరసీ పర్సెంటు పెరిగిన ఈ ప్రజానీకం మీరు ఏది చెబితే అది కిమ్మనకుండా ఊరుకుండే వాళ్ళు ఇవ్వాళ తిరుగుబాటుకు ప్రిపేర్ కావడం లేదనుకుంటే చాలా పొరపాటు· సమయం వచ్చినప్పుడు అదను వాళ్ళ చేతికి వచ్చినప్పుడు తప్పనిసరిగా బ్యాలెట్ అనే బుల్లెట్‌ను మీ ప్రభుత్వం మీద విడిచి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు· మీరు అందుకు తయారుగా ఉండండని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను·

అంతేకాకుండా అగ్రికల్చర్ గురించి కూడా మీరు వ్రాశారు· మీరే ఒప్పుకున్నారు· ఈ డ్రాట్ మూలంగా మొత్తం రాష్ట్రంలో ప్యాడక్ష్న్ పడిపోయాయని అన్నారు· దానికి కారణం ఏమిటి? మీరు రెమిడీ మేజర్స్ ఏమితీసుకున్నారు? క్లియరెన్సు కాని ప్యాకెక్కుల కోసం మీ చిత్తశుద్ధి లోపించడం మూలంగా ఇంత ప్రమాదకరమయిన కరువును ఎదుర్కొవలసి వచ్చింది· అంతే కాకుండా ప్యాడీకి సంబంధించి 1 కోటి 30 లక్షల టన్నులు ఉన్న ప్యాడీ ఈ రోజు 85 లక్షల టన్నులకు పడిపోయింది· ఈ పరిస్థితిలో అది 1 కోటి 45 లక్షలకు పెరగవలసినది పడిపోయింది· ఈ ఉత్పత్తి పూర్తిగా పడిపోయింది· మీరు ఉత్పత్తి కారకాల ధరలు పెంచుకుంటూ వెళ్ళారు· ఎరువులు పనిముట్లకు సబ్సిడీలు రద్దుచేయడమే కాకుండా మీరు ధరలు పెంచుకుంటూ వెళ్ళారు· రెట్· ఉత్పత్తి కారకాలు ధరలు పెంచారు· రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఇస్తున్నారా? కేంద్ర ప్రభుత్వం మీ రెస్క్యూకు వచ్చే పరిస్థితి ఉందా? పండించిన పంటకు సరసమైన ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు తెరచి మీరు తీసుకునే పరిస్థితి ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందా? కష్టాలలో ఉన్న రైతులను మీరు ఆదుకోలేని మీ దయనీయమైన పరిస్థితి చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎటు వెళుతోంది? మీ ప్రభుత్వానికి దిశ, లక్ష్యం ఉంది అన్నారు· ఏమిటి మీ డైరెక్షన్? మీ ప్రభుత్వానికి ఉన్న డైరెక్షన్ ఏమిటి? మీ ప్రభుత్వానికి ఒక దిక్కు, దిశ, లక్ష్యం లేదు· గమ్యం లేదు· ఒకే ఒక లక్ష్యం అందించి భోంచేద్దాం, దక్కింది బుక్కేద్దాం అని· ఇవ్వాళ పొరుగువాడి చేతిలోది ఫలహారం అన్నట్లుగా మొత్తం అన్నిట్లో రింగులుగా ఫారమ్ అయి దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లుగా మీరు చేస్తున్న వ్యవహారం ప్రజలు గమనించడం లేదు అనుకుంటే చాలా పొరపాటు· శాసనసభలో ప్రతిపక్ష సభ్యునికన్నా సామాన్యమైన ప్రజల దగ్గర మీరు చేస్తున్న నిర్వాకం ఏమిటో, మీరు చేస్తున్న అవినీతి కార్యక్రమాలు గురించి ఎక్కువ సమాచారం ఉందని మీకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అంతే కాదు ఇవ్వాళ కాటన్ ధరకు సంబంధించి క్వింటాలు ధర రూ· 1,500, 1,600 ఉన్నది ఇవ్వాళ రూ· 700, 800 లకు పడిపోయింది· దానికి కారణం ఏమిటో ఈ సందర్భంగా మేము విజ్ఞప్తి చేస్తున్నాము· మీరేనాడయినా దీనిని పరిశీలించారా? రైతు తాలూకు నిస్సహాయ స్థితిని ఆదుకోవడానికి చిత్తశుద్ధితో మీరు ఆలోచన చేస్తున్నారా? ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది రైతులను ఆదుకోండి· ఎందుకంటే పొగాకు ధర కూడా పడి పోయింది· వాళ్ళ కోసం మీరు చేశారు? వెరకు ధర ఒక టన్ను రూ· 325లు కనీస ధర రూ· 1,200 ఉంది· ఎక్కడి న్యాయం? దీని గురించి ఇక్కడ ఆలోచించమనే అడుగుతున్నాను· యు·పి·లో గతంలో ఉన్న బీజేపి ప్రభుత్వాన్ని కళ్యాణ్ సింగ్‌ను మీరే పంపించారు· యు·పి· మంత్రి పదవిని వారే అనుభవిస్తూ ఈ అంశాన్ని ఇవ్వాళ ప్రస్తావించి కాం

ఇవ్వాళ మన ప్రధానమంత్రి దక్షిణ భారతదేశం నుంచీ, ప్రధానంగా మన తెలుగు రాష్ట్రం నుంచీ దక్షిణ భారతదేశ నడిబొడ్డునుంచీ ప్రధానమంత్రి అయ్యారు· సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ స్టేట్స్‌లో ఉండే ధరలను కంపేర్ చేయండి· సౌత్ ఇండియా, నార్త్ ఇండియా అన్న బేధభావంతో మాట్లాడాలని నా అభిమతం కాదు· ఎందుకంటే ఇంతకు ముందు ఒక రీజన్ ఎస్టాబ్లిష్ చేశారు పొలిటికల్‌గా· అక్కడ నార్వరన్ స్టేట్స్‌లో వాళ్లే ప్రధానమంత్రిగా ఎన్నిక అయ్యేవాళ్లు· అందుకని వాళ్లవే చేసుకుంటున్నారని అన్నారు· కానీ ఇవాళ జరుగుతున్నదేమిటి? మినిమమ్ పే స్కేల్స్ యు·పి·లో కేంద్ర ప్రభుత్వం రూ 420 లు ఇస్తున్నది· బీహార్‌లో రూ· 390 లు ఇస్తున్నది· కర్నాటకలో రూ 320 లు తమిళనాడులో రూ· 270 లు అంటే కేంద్ర ప్రభుత్వం మినిమమ్ సపోర్టింగ్ పే స్కేల్స్ తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· సపోర్టింగ్ పే స్కేల్స్ ఈ విధంగా ఇవ్వడం జరుగుతోంది· ఏ·పి·కి వచ్చే సరికి దానిని రూ 260 మాత్రమే ఇవ్వడము జరుగుతుంది కారణం ఏమిటి అని అడిగితే ఇవ్వాళ యు·పి· లో కేవలం ఒక ఎకరానికి 5, 6 టన్నులకన్నా ఎక్కువ పండడం లేదు· ఆంధ్రప్రదేశ్‌లో 30 నుంచీ 40 టన్నులు పండుతోంది అందుకని వాళ్లు నష్టపోతున్నారని వాళ్లకు ఇస్తున్నాము అన్నారు· ఒక రీజన్ ఎస్టాబ్లిష్ చేశారు· నష్టపోతున్నారని అదుకుంటున్నారు కాని ఈ రాష్ట్రానికి జరుగుతున్నది ఏమిటి? ఇన్నూరు మున్నూరు కాలం కష్టపడి అహర్నిశలు శ్రమించి చెరకు పండించే రైతుకు మీరు ఇస్తున్న ధర రూ· 260లు· మీరు ప్రోత్సాహకం ఇవ్వరా? ఇన్సెంటివ్స్ ఇవ్వరా? మీరు ఇస్తున్న దరతో చెరకు రైతులు ఎలా బ్రతుకుతారు? ప్రభుత్వం ఈ విధమయిన నిర్లక్ష్యాన్ని రైతులపట్ల ఎందుకు చూపుతోందని ఈ సందర్భంగా అడుగుతున్నాను· ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మీకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను· మనకు బచావత్ అవార్డు ప్రకారం కృష్ణా మిగులు జలాలు 200 సంవత్సరం వరకూ మాత్రమే ఉంటాయి· అంటే కేవలం 7 సంవత్సరాలు మాత్రమే ఉంది· ఈ మిగులు జలాలు 2000 సంవత్సరం లోపల మనం ఏ విధంగా వినియోగించుకుంటాము· ప్రాజెక్టుల క్లియరెన్సు తెచ్చుకునే దానికి మీరు ప్లాన్స్ ఏమి వేస్తున్నారు? అంతేకాదు 75 శాతం డిపెండబిలిటీ మీద అంటే 100 ఏళ్లలో 75 ఏళ్లు నార్మల్ వాటర్స్ మీదనే పండి 25 ఏళ్లు కరువుకాటకాలను దృష్టిలోపెట్టుకుని అనాడు బచావత్ అవార్డ్ పాస్ చేసింది· కాని ఇవ్వాళ మీరేం చేస్తున్నారు? రెడ్డిగారు వచ్చారు మళ్లీ మొదలు అన్నట్లుగా చెన్నారెడ్డిగారు వచ్చారు ఒక సమావేశం· జనార్దనరెడ్డిగారు వచ్చారు మరొక సమావేశం· ఇవ్వాళ విజయభాస్కరరెడ్డిగారు వచ్చారు మహాబలేశ్వరంలో ఇంకొక ంం సమావేశం· అసలు ఈ సమావేశాలు దేనికి అని నేను అడుగుతున్నాను· దేరీజ్ ఏ క్లియర్). ట్రిబ్యునల్ అవార్డ్· విత్ వాజ్ పాస్ బై ది బచావత్· ఇవాళ మొత్తం అన్ని రాష్ట్రాలు యాక్సెప్టెడ్ బై ఆల్ స్టేట్స్ విత్ కమ్స్ అండర్ దిస్ బచావత్ అవార్డ్ ట్రిబ్యునల్· వారికి వస్తున్న దాని క్రింద రాష్ట్రాల అంగీకారంతో ఇది చివరి రాష్ట్రం, టెలెండ్ స్టేట్ గనుక ఈ మిగులు జలాలు వాడుకునే సర్వమ్మైన, సంపూర్ణమ్మైన అధికారాన్ని రెండు వేల సంవత్సరాల వరకుమనకు ఇస్తే తిరిగి వారు సమావేశాలకు పెడతారా? అంటే ఈ రాష్ట్రం తాలూకు ఇంటెగ్రిస్టీను, శ్రేయస్సును, రైతుల శ్రమను వారు ఫణంగా పెట్టాలని అనుకుంటున్నారా? ఈ ప్రజల ఇంటెగ్రిస్టీను, స్టేట్ ఇంటెగ్రిస్టీను చర్చల ద్వారా ఇంకో దగ్గర ధారాదత్తం

చేయాలనుకుంటున్నారా? అలా జరుగుతే చూస్తూ వూరుకోడానికి ప్రజలు సిద్ధంగా లేరు. ఇవాళ ప్రతిపక్షాలు కూడా సిద్ధంగా లేవని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అసలు సమావేశాలు పెట్టవలసిన అవసరం మనకు లేదు. మనకు భచావత్ ఒక స్పష్టమైన హక్కును ఇవాళ కల్పించడం జరిగింది. మరి దీనిని అసరాగా తీసుకునే 330 టి.ఎం.సి. మిగులు జలాలు వున్నట్లు తేలినప్పుడు దానిని వినియోగించుకోడానికి ప్రభుత్వం దగ్గర వున్న మాస్టర్ ప్లాన్ ఏమిటో దయచేసి సభకు సమర్పించగలరా? అసలు ప్రభుత్వం ఏ మేజర్స్, ఏ స్కెమ్స్ తీసుకుంటున్నది? కేంద్ర ప్రభుత్వం దగ్గర క్లియరెన్స్ కోసం 7 సంవత్సరాల నుంచీ పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను తీసుకోడానికి ఇవాళ ఏమయినా ప్రయత్నం చేస్తున్నదా అని అడుగుతున్నాను. మరి అనాడు తెలుగుదేశ ప్రభుత్వంలో తెలుగుగంగ కానీ, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కానీ, కృష్ణా జలాలలో కానీ ఈ ఆంధ్ర రాష్ట్రంలో వున్న బీడువారిన భూములను, నెర్రులుబారిన నేలను సస్యశ్యామలం చేయాలన్న బృహత్తరమైన ఆలోచనతో ఆ నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, ఆ నాటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.జి. రామచంద్రన్‌గారు, ఆనాటి మన ముఖ్యమంత్రి రామారావుగారు కలిసి దానికి శంఖు స్థాపనచేసి పనులు ప్రారంభంచేస్తే వీరు ఇంతవరకు క్లియరెన్స్ తెచ్చుకోలేకపోయారు. మాది ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అని అంటున్నారు. క్రింద, మీద అంటున్నారు కానీ జనాన్ని మాత్రం క్రింద, మీద పెట్టి నలిపివేస్తున్నారు. ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని బలహీనమైన ప్రభుత్వం ఇదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మేము తుంగభద్రా కానీ, అలాగే తుంగభద్రా హై లెవల్ బ్యాంక్ కెనాల్ కానీ, గాలేరు, నగిరి కానీ, పిండీ నీవా కానీ కృష్ణా మిగులు జలాలు కానీ పరిపూర్ణంగా ఒకమక్క కూడా వేస్ట్ కాకుండా వుండేందుకు ప్రయత్నం చేశాం. కానీ ఇప్పుడు వీరు ఎంతవరకు ప్రయత్నం చేశారు? ఎందుకు క్లియరెన్స్ తేలేకపోతున్నారు. వీరికి రాజకీయమైన ముఖమాటలే కారణం. కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం తప్పితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంట్రెస్ట్ వీరికి ఏమి వుందని అడుగుతున్నాను. అయ్యా కేంద్ర ప్రభుత్వంలో జగడం అడుగుతున్నారు. అందుకు తెచ్చుకోలేకపోతున్నారని అనాడు రామారావుగారిని వీరు అన్నారు. ఇవాళ మరి వీరు ఏమి చేస్తున్నారు? శుష్క వాగ్దానాలు చేసి, కేవలం ఆకర్షవంతులైన నాయకులను చూపించి ఎన్నికలలో చక్కిలిగింతలు పెట్టి ఓట్లు సంపాదిస్తున్నారు తప్ప ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సువిశాల ప్రయోజనాలను తీర్చడం కోసం వీరు తీసుకున్న నిర్దిష్టమైన చర్యలు ఏమిటో ఈ సభ ముందు వుంచగలరా?. అసలు వీరికి ఆ కమిట్‌మెంట్, టార్గెట్ వున్నదా అని అడుగుతున్నాం. ఈ గవర్నమెంట్‌కు ఒక దిక్కు లేదు, ఒక డైరెక్షన్ లేదు, ఒక గమ్యం లేదని ఈ సందర్భంగా మేము మనవిచేస్తున్నాం. పాపం మొన్న మన గవర్నర్‌గారు సారా నిషేధం పైన పోరాడుతున్న మహిళా లోకానికి నా సెల్యూట్ అన్నారు. ఈయన సెల్యూట్ చూస్తే పాపం ఈయన ఏదో మ్మె గవర్నమెంట్, మ్మె గవర్నమెంట్, మ్మె గవర్నమెంట్ అని డబ్బా వాయింపుతున్నట్లు వున్నది. గవర్నరుగారు ఏమయినా హ్యూమిలియేషన్ డిక్లేర్ చేస్తారేమో అని అశించాము. కానీ పాపం ఆయన హెల్ప్‌లెస్ గవర్నరు. ఇది హోపిలెస్ గవర్నమెంట్. హెల్ప్‌లెస్, హోపిలెస్ గవర్నమెంట్‌తో మేము ఎంత కాలం ఎలా వేగేది? మేము మొదటినుంచీ ఈ గవర్నమెంట్ వ్యవస్థ మీద మాకున్న అభిప్రాయాలను చాలా స్పష్టంగా చెప్పాం. 'ఇటీజ్ నథింగ్ బట్ వేస్ట్ ఎలిఫెంట్'. ఈ ఐరావతాన్ని పోషించడానికి

రాష్ట్ర ప్రభుత్వం తక్కువ ఖర్చు పెడుతుందా బాబు? చాలా ఖర్చు పెడుతుంది· కనీసం ఖర్చు పెడుతున్నందుకు అయినా తన గవర్నమెంట్‌లో స్వతంత్రంగా తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఇవాళ హ్యూమిలియేషన్‌ను డిక్లేర్ చేయలేని అయోమయమైన, బలహీనమైన పరిస్థితిలో పాపం ఈ రాష్ట్ర గవర్నరు కొట్టుమిట్టాడుతున్నారు· ఏమండీ, ఐక్య వేదికలో గవర్నర్‌గారు కూడా వెళ్లిపోయారని అంటే – పాపం ఐక్య వేదికకు ఆహ్వానించబడినప్పుడు ముఖ్య మంత్రిగారు, మంత్రులు వీళ్లంతా ముందు రోజు సమావేశమై అన్ని రాజకీయ పార్టీల వారు స్వచ్ఛంద సంస్థలు అన్నీ హాజరు అవుతాయి కాబట్టి రేపు మనం ఒక పాలసీ స్టేట్‌మెంట్ యివ్వవలసి వస్తుందేమో అనే ఆలోచనతో విధిలేక హాజరై కేవలం ఒక ప్లాన్డ్‌గా రసాభాస చేసుకుని ఈ ఆంధ్ర రాష్ట్రంలో వున్న స్త్రీ శక్తి తాకిడికి తట్టుకోలేక పరిగెత్తిన ముఖ్యమంత్రి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ తారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను·

(చప్పట్లు)

నిజంగా మేము గాంధేయవాదికి వెల్‌కం చెబుతున్నాం· వెల్‌కం· వారు నిజంగా గాంధేయవాది అయితే సారాను నిషేధించవచ్చు· అయ్యా, వారే గదా గ్రామ, గ్రామానికి ఆనాడు పంపిచారు· ఈ సభలో రికార్డులు తిరగవేయమని అంటున్నాం· తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు కల్లు సారాను నివారించాలని ఆనాటి ప్రధాన ప్రతిపక్షంలో వున్న నాయకుడు భాగారెడ్డిగారు సూచించారు· దానిని నివారించాలనే దృక్పథంతో తెలుగుదేశ ప్రభుత్వం పాకెట్లు పెట్టడం జరిగింది తప్ప వేరే కాదు తెలుగుదేశ ప్రభుత్వం ఎందుకు చేయలేదని అంటున్నారు· మా గవర్నమెంట్ వచ్చే నాటికే ఆ పాలసీ ఈ రాష్ట్రంలో వున్నది· ఆ సంగతి మరిచిపోతే ఎలా? బ్రహ్మానందరెడ్డి క్యాబినెట్‌లో విజయభాస్కరరెడ్డిగారు ఆర్థికమంత్రిగా వున్నప్పుడే ఈ సారాని ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన విషయం మరచిపోతే ఎలా? మరచిపోతారేమో అని ఒకసారి గుర్తు చేస్తున్నాం· అడల్ట్రేషన్ వల్ల జరుగుతున్న ఈ సంఘటనలను నివారించడం కోసం మేము ఆనాడు చేశాము· కానీ ఇలాంటి ఉద్యమమే ఏ మాత్రం అయినా ప్రచారం వల్ల వచ్చివుంటే మేము తప్పనిసరిగా నివారించి వుండేవాళ్లం· ఇటీజ్ అవర్ కమిట్‌మెంట్· దీనిని వీరు రాజకీయం చేస్తున్నారు· రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటున్నారు· ఎందుకు రాజకీయ లబ్ధి పొందేందుకు చూస్తున్నారని అడుగుతున్నాము· క్లియర్‌గా దానిని నిషేధించి పూర్తి రాజకీయ లబ్ధి పొందవచ్చు గదా అని అడుగుతున్నాము· నిన్ననే ఒక అడుగు ముందుకు వేసి నేషనల్ ఫ్రంట్ నాయకులు వి·పి· సింగ్‌గారు ఒకమాట అన్నారు· ఇది జాతీయ విధానంగా ప్రకటించమన్నాము· సంపూర్ణ మద్యపాననిషేధాన్ని జాతీయ విధానంగా ప్రకటించమని అడుగుతున్నాను· దానికి మీకు సత్తా ఉందా? ధైర్యం ఉందా? ధైర్యం చేయవలసిన చిత్తశుద్ధి ఉందా మీకు? ప్లెగా వారు అంటున్నారు సారాను నిషేధిస్తే, దొంగ సారా తయారవుతుంది అని· దొంగ సారా ఎవరు తయారుచేస్తున్నారండీ? మన హోమ్ మంత్రి బండారం అంతా ఈ రోజు ప్రెస్‌లో బయటపడింది· ఆయన స్వంత వెహికల్స్‌లోనే దొంగసారా పోతున్నది· ప్రభుత్వ అండదండలు వారికి ఉన్నాయి· కాబట్టి దొంగ సారా

చేయాలన్నా, కాపు సారా చేయాలన్నా ప్రభుత్వ అండ లేందే ఎవరూ చేయలేరు. ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాలతో, కరుణాకటాక్ష వీక్షణాలతో సారా కాంట్రాక్టర్లు అంతా పెరిగి పెద్దలవుతున్నారుతప్ప వారిని అరికట్టేందుకు ఎవరికీ ధైర్యం లేదు. తమిళనాడులో మద్య పానాన్ని నిషేధిస్తే దొంగ సారా విస్తృతంగా ప్రవహిస్తున్నదంటున్నారు. కాని తమిళనాడుకు, ఇక్కడకు చాలా వ్యత్యాసం ఉంది. అక్కడ ప్రభుత్వమే నిషేధించింది. ప్రజలనుండి ఉద్యమం రాలేదు. కాని ఇక్కడ ప్రజలనుండి ఉద్యమం వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కొంతమంది మంత్రులకు, ఎం.ఎల్.ఏ లకు ఈ సారా కాంట్రాక్టు పాటలలో భాగస్వామ్యం ఉండటం వలన ఏమీ చేయలేని మీ నిస్సహాయతను, మీ బలహీనతను ప్రజలు ఎత్తి చూపుతున్నారు. సారాను నిషేధిస్తే మళ్లీ పార్టీలో అసమ్మతి వస్తుందన్న భయంతో మీరు ఏమి చేయలేకపోతున్నారు. కేవలం మీ రాజకీయ లబ్ధి కోసం, మీ రాజకీయ ఉనికి కోసం సారాను నిషేధించకుండా, తిరిగి మమ్మల్ని రాజకీయ లబ్ధి పొందుతున్నారు అని అంటారా? ఎంత ధైర్యం? ఎంత సాహసం? సారాను నిషేధిస్తే, పార్టీలో అసమ్మతి పెరిగితే, ప్రభుత్వం మారి, మరో రెడ్డిగారు, మూడవ కృష్ణుడు నాలుగవ కృష్ణుడు రంగప్రవేశం చేస్తారు అని మీకు మనవిచేసుకొంటున్నాను. ఈరోజు మిమ్మల్ని అడుగుతున్నాను. కేంద్రంలో ప్రధాన మంత్రి మనవాడు (కాంగ్రెస్ పార్టీ) కేంద్రంలో ఉన్నది మన (కాంగ్రెస్) ప్రభుత్వమే. కాని నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఏమి జరుగుతున్నది? అందుకే అంటారు – "అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని" అని....

ఇక ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. విషయానికి వస్తే – మంత్రిగారు కూడ సభలో ఉన్నారు – వారు గవర్నర్ స్టేట్‌మెంట్‌లో పెంచిన ఛార్జీలను సమర్థించుకోలేక, ఆ విషయమే మెన్షన్ చేసుకోలేకపోయారు. ఛార్జీలు ఎందుకు పెంచారో చెప్పుకోలేని పరిస్థితిలో మీరు ఈవేళ ఉన్నారు. ఏడు సంవత్సరాల మా పరిపాలనలో మేము కిలోమీటరుకు రెండున్నర పైసలు చొప్పున పెంచితే, మీరు బంధుమిత్రసపరివార సమేతంగా అర్ధరాత్రిపూట బస్సాండ్‌లలో కూర్చొని ధర్నాలు చేసారు. కాని మీరు ఈ మూడున్నర సంవత్సరాలలోనే మొత్తంగా పెంచి పారేసి, దానికి కారణాలు చెప్పుకోలేని దయనీయ స్థితిలో మీరు ఉన్నారు. గాంధీయవాదులు అని చెప్పుకొనే మీరు, గాంధీమహాత్ముడు చెప్పిన "చెడు వినకు, చెడు కనకు, చెడు మాట్లాడకు" అన్న మాటలను వదిలివేసి, "చెడు వింటాము, చెడు చూస్తాము, చెడు మాట్లాడతాం" అని ఈవేళ కాంగ్రెస్ పార్టీ చాల స్పష్టంగా చెప్పుతున్నది. మీరు నిజమైన గాంధేయవాదులైతే, అందుకు భిన్నంగా మీరు (కాంగ్రెస్ పార్టీ సభ్యులు) వ్యవహరించ వలసిన అవసరం ఉంది.

ప్రపంచ బ్యాంక్ నిధుల సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులలో 60 శాతం అధికంగా రేట్లు కోట్ చేస్తే, మేమందరం శాసనసభలో గొడవచేస్తే, కంట్రాక్టులను రద్దుచేస్తామని చెప్పిన మీరు ఈవేళ ఏమి చేసారు? 130 శాతం వరకు పెంచుకొంటు పోతే ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. అందుకు కారణం కొంతమంది మంత్రులకు, ఎం.ఎల్.ఏ.లకు కంట్రాక్టులలో భాగస్వామ్యం ఉండటమే. ఖచ్చితమైన షేర్స్ వారు తీసుకొంటున్నారు.

గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాద తీర్మానమును చర్చ.

"కిక్ బ్యాక్" మీకు అందుతున్నాయి. కనుకనే 60 శాతం పెరిగితే కంట్రాక్టులు రద్దుచేస్తామన్న మీరు, ప్రభుత్వం మారిన తరువాత 130 శాతం పెంచితే ఏమీ చేయలేకపోతున్నారు. అంటే అవినీతి టేబుల్స్ ఎట్లా పెరుగుతున్నాయో దయచేసి మీరు ఒకసారి గమనించమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 1986లో ఎన్.టి. రామారావుగారు వరల్డ్ బ్యాంక్ నిధులు తెస్తే, మీరు ఈవేళ వాటిని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో ఒకసారి మీరు ఆలోచించండి.

అలాగే విద్యుచ్ఛక్తి విషయం మీకు మనవిచేయాలి అధ్యక్షా. ఇప్పుడు విద్యుత్ గురించి మాట్లాడితే, మళ్లీ రోశయ్యగారు ఉరి వేసుకుంటారేమోనని భయంగా ఉంది. ఆ ప్రమాదం ఈ సభలో జరగదని మీరు మాకు ఇస్తానంటేనే నేను మాట్లాడుతాను. లేకపోతే మాట్లాడను ఎందుకంటే అయన ఉరి వేసుకొంటే, విద్యాసాగరరావుగారు సంతాప సభలు పెట్టాలంటున్నారు. ఇప్పటికే బాలరాజును కిడ్నాప్ చేసారు, వారి పరిస్థితి ఏమిటో మాకు తెలియదు, మాసి, చూసి ఇప్పుడు ఆయనగారు ఆత్మహత్య చేసుకొంటే, దానికి సభే విట్‌నెస్ అవ్వవలసి వస్తుంది. కాబట్టి దయచేసి మీరు అటువంటి ప్రమాదం జరగదని అస్యూరెన్స్ ఏదైనా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇంకా నేను గట్టిగా మాట్లాడితే అయన ఏమంటారు అంటే, "నేను ఇక్కడే ధర్నా చేస్తాను" అని అంటారు. ఆ ప్రమాదం కూడ ఇప్పుడు లేక పోలేదు. అందుకే విద్యుచ్ఛక్తి గురించి మాట్లాడాలంటే కొద్దిగా భయంగా ఉంది సార్. ప్రతీ మీనిషికి ఒక ఆర్మ్ ఇచ్చి బ్రతకమంటారు. రోశయ్యగారికి నోరిచ్చి బ్రతకమన్నారు. అయన నోటిదాటికి మేము తట్టుకోలేము.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సీతారం టోన్ నేను బయటనుండి వినీ, బహుశా ఇక్కడేదో డ్రామా మంచి రసవత్తరంగా జరుగుతున్నదని లోపలికి పరుగెత్తుకొని వచ్చాను. ఏమైనా నేను వారిని అభినందిస్తున్నాను. అయన ఒక మాట అన్నారు – నేను ఉరి వేసుకొంటానేమోనని ఒకటి గుర్తుపెట్టుకోమని చెప్పుతున్నాను. రాచ పీనుగా ఊరికే పోదు. ముందు ఇద్దరు, ముగ్గుర్ని పంపించిన తరువాతే రాచపీనుగ పోతుంది. దానంతట అది ఎప్పుడూ పోదు.

శ్రీ టి సీతారాం:– అధ్యక్షా, రోశయ్యగారు నన్ను పంపించిన తరువాతే అయన వెళ్ళతానంటున్నారు. కనీసం నా వయస్సునైనా చూడండి. అటువంటి ఆలోచన ఆయనకు రావడం అది అయన తాలూకేమో గాని, నేను ఒకటి మనవిచేస్తున్నాను అధ్యక్షా....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను పొరపాటున కూడ ఆ మాట అనలేదు. జనరల్ సేయింగ్‌గా చెప్పాను. మీరు ఏదైనా ఆ విధంగా పోవడానికి ఉత్సాహం చూపుతున్నారేమో కాని, మేము అంత తేలికగా పోయే వాళ్ళం కాదు, రాచపీనుగ ఊరికే పోదు, ముందు ఇద్దరు, ముగ్గుర్ని పంపించిన తరువాత పోతుంది అన్న సందర్భంలో చెప్పాను.

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా, రోశయ్యగారికి నా సలహా ఏమిటంటే, ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంయొక్క పనితీరును, పరిపాలనను చూసి, జనమే ఉరితీస్తారు తప్ప వేరే గత్యంతరం లేదు సార్· కనుకనే నేను రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను – ఈ శాసన సభ ముందు ఉరితాళ్ల దుకాణం పెట్టుకొంటే లాభసాటిగా ఉంటుందని ఈ సందర్భంగా మీద్వారా వారికి మనవిచేస్తున్నాను· రాజకీయపు ఉరి ముందు ఎవరిని తీయాలో, తరువాత ఎవరిని తీయాలో ప్రజలే ఒక నిర్ణయానికి వచ్చేసారు· వాళ్లు తీయడానికి రెడీగా ఉన్నారు· రాజకీయ ఉరులు ప్రజలే తీస్తారు· కనుక మీరు ఉరితాళ్ల దుకాణం పెట్టుకొంటే లాభసాటిగా ఉంటుందని మనవిచేస్తున్నాను·

మా హయాంలో విద్యుచ్ఛక్తిని అంధకారంలో నెట్టేసామాన్నారు· మీరు గాఢాంధ కారంలో నెట్టారు· ఆ సంగతి మరచిపోతే ఎట్లాగా? ఈ ప్రభుత్వాన్ని నేను చాల స్ట్రెట్‌గా, ఛాలెంజ్‌గా, నిలదీసి అడుగుతున్నాను – ఈ మూడున్నర సంవత్సరాలల్లో మీరు ఒక్క మెగా వాట్ అయినా పెంచారా? ఏది మూపించండి? మేము శ్వేతపత్రం విడుదల చేయమని అడుగు తున్నాం అంతేకాదు మేము క్లియర్ చేసినటువంటి ప్రాజెక్టులను మీరు శంఖుస్థాపనలు చేసి, అవి మావని చెప్పి స్వడబ్బా వాయించుకొంటున్నారు· అలాగే మీరు చెప్పారు – 1994 మార్చి 31వ తేదీ నాటికి 4977 మెగావాట్ల నుండి 5900 మెగావాట్లకు విద్యుచ్ఛక్తిని పెంచు తామని· ఎలా పెంచుతారు? అంతే మొత్తం 933 మెగావాట్ల మీరు పెంచుతామన్నారు· ఏ విధంగా పెంచుతారు? రాయలసీమ థర్మల్ స్టేషన్ నుండి 420 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయాలని మేము అనుకొంటే, దాంట్లో మీరు ఒక్క యూనిట్‌ను ఈవేళ మీరు పూర్తి చేస్తున్నారు· అలాగే విజయవాడ థర్మల్ స్టేషన్‌లో ఒక్క యూనిట్‌ను మాత్రమే మీరు పూర్తిచేయగలుగుతున్నారు· దాని నుండి 210 మెగావాట్ల విద్యుత్ మాత్రమే మనకు సంక్రమించే అవకాశం ఉంది· 420 మెగావాట్ల కన్నా దాటే అవకాశమే లేదు· కాని మీరు ఇప్పుడు 933 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తామంటున్నారు· అంటే మీరు మిగిలిన దానిని ఏ విధంగా ఫుల్‌ఫిల్ చేయాలనుకొంటున్నారు? మీరు తప్పుడు సమాచారాన్ని, మోసపూరితమైన ప్రకటనలు తయారుచేసి మీరు చెప్పితే చెప్పవచ్చు; కాని పాపం అమాయకుడైన ఆ గవర్నర్ ద్వారా చదివించడం ఏ మాత్రం భావ్యంగా లేదని మీద్వారా మనవిచేస్తున్నాను· ఎన్·టి· రామా రావుగారి హయాంలో విజ్జేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసుకొని 100 మెగావాట్ల విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది· అలాగే, విజయవాడ థర్మల్ స్టేషన్ నాలుగవ దశను పూర్తిచేసి, 210 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది· నాగార్జునసాగర్ లెఫ్ట్ పవర్ హౌస్ పవర్ స్టేషన్ పూర్తిచేసి, 60 మెగావాట్ల విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది· ఈ విధంగా మేము కొన్ని వందల మెగావాట్లను రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం పెంచడం జరిగింది· తాల్చేరు నుండి మనకు సరఫరా కావలసిన బొగ్గు తమిళనాడు రాష్ట్రానికి తరలించుకుపోతుంటే ఏమీ చేయ లేని నిస్సహాయ స్థితిలో మీరు ఉన్నారు· కేంద్రం మనది, రాష్ట్రం మనది· కాని మనం అడగలేని స్థితిలో వున్నాం· ఈవేళ బొగ్గు సరఫరా లేక పవర్ ప్లాంట్లు పనిచేయలేని పరిస్థితిలో ఉండి, విద్యుత్ ఉత్పత్తి చేయలేక, ప్లాంట్లు మూతపడే పరిస్థితిలో ఉన్నాయని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను· విశాఖపట్నం పవర్ ప్రాజెక్టుకి 1989లో క్లియరెన్స్ ఇచ్చించి, అప్పటినుంచి 1990 వరకు మీరు బెండర్లు ఎ·పి·ఎస్·ఇ·బి·కి

యివ్వాలా ప్రైవేటు వాళ్లకివ్వాలా, ఎవరికిస్తే లాభసాటిగా వుంటుంది, ఎవరికిస్తే కిక్ బ్యాక్స్ అందుతాయి, యిలాంటి తాత్సారంతో 3 ఏళ్లు చూసి చివరికి అహూజ కంపెనీకి యిచ్చారు· వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు మీరు ఒక మెగావాట్‌కి 7 కోట్ల రూపాయలు యిస్తే మేము యిస్తామని· అదే మన ఎ·పి·ఎస్·ఇ·బి· టేకప్ చేస్తే గతంలో ఒక మెగావాట్‌కి ఒక కోటి రూపాయలకు సప్లై చేసేవారు కాని పెరిగిన ధరలను దృష్టిలో వుంచుకుని 2 కోట్లకు పెరిగే అవకాశం వుంది· మీరు ఇంతటి లాభాన్ని విస్మరించి హిందూజా కంపెనీ వాళ్లకు యిచ్చారంటే ఒక మెగావాట్‌కి 7 కోట్ల రూపాయలు యివేళ ఖర్చుపెట్టి మన రాష్ట్రం తీసుకోవాల్సిన పరిస్థితికి మన ప్రభుత్వం తల వంచిందంటే దానిలో ఔచిత్యం ఏ విధంగా అర్థం చేసుకోమంటారా? మీ బోనఫైడ్ సిన్సియారిని శంకించకుండా ఎలా వుంటామని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· అంతేకాకుండా జపాన్ వాళ్లు విశాఖపట్నానికి ఎయిడ్ యిస్తామని అన్నారు· ప్రెసిడెంట్ ఎలక్షన్స్ గురించి చూస్తే, మన ప్రధానమంత్రిగారు బెంగాల్ ప్రభుత్వంలో అక్కడి మార్క్సిస్టు పార్టీ ఎం·పీ·లను అటు డైవర్టు చేసుకోవడం కోసం, అక్కడ బక్సెసర్ అనే చోటకు వెళ్లి అక్కడ శంకుస్థాపన చేయడం జరిగింది· ఈ విధంగా మన రాష్ట్రానికి రావాల్సిన ఎయిడ్స్‌ని డైవర్టు చేయడం జరుగుతోంది· ఈవేళ బెంగాల్‌లో మార్క్సిస్టు పార్టీ వుండవచ్చు గాని యిక్కడ యింకో పార్టీ వుండవచ్చు· ఇంకొక రాష్ట్రానికి వెడితే ఊరుకుంటారని మేము అనుకోవడం లేదు· అందుకే చెబుతున్నాం· ఈ రాష్ట్ర శ్రేయస్సును, అభివృద్ధిని తాకట్టు పెడుతున్నారని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· అట్లాగే జేగురుపాడు పవరు ప్లాంటు 200 మెగావాట్లు ఉత్పత్తి చేసేదానికి ముఖ్యమంత్రిగారు పునాదిరాయి వేశారు· కాని దాని గురించి అగ్రిమెంటు జరగలేదు· అగ్రిమెంటు జరగకుండా ఫౌండేషన్ స్టోను వేయడం జరిగింది· చాలా స్పష్టంగా అడుగుతున్నాను· ఈవేళ ఎ·పి·ఎస్·ఇ·బి· వాళ్లు యూనిట్‌కు 4 రూపాయలుగా చెప్పినప్పటికీ మీరు పూర్తి ఆలోచన లేకుండా, ఎలాంటి అగ్రిమెంటు లేకుండా కృష్ణారెడ్డిగారు టేకప్‌చేసిన దానికి ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ స్టోనువేశారు· అగ్రిమెంటు చేసుకుంటే ఏమి ఒప్పందం చేసుకున్నారు? ఈ రాష్ట్రానికి ఏ విధంగా పవర్, ఎనర్జీ సప్లై చేయడానికి ఒప్పందం చేసుకున్నారు? మేము అడుగుతున్నాం· ఎ·పి· గ్యాస్ పవర్ కార్పొరేషనుకు ఎందుకివ్వలేదు? అంతకన్నా బేపర్ రేటులో కన్‌స్ట్రక్ట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పచెబుతామని వాళ్లంటే దానిని కాదని, కృష్ణారెడ్డిగారికి యిచ్చారంటే దానిలో వున్న పరిస్థితి ఏమిటని అడుగుతున్నాం· అందుకే మీ ప్రభుత్వంలో అనేక లొసుగులతో, కేవలం అవినీతికి దారితీసేటట్టు కిక్‌బ్యాక్స్ ఆశించి మీరు అది చేయడం జరిగిందని అంటున్నాం· అట్లాగే కృష్ణపట్నం· మీరు మెన్షన్ చేశారు· కృష్ణపట్నానికి అసలు కోల్ లింకేజీ ఎక్కడనుంచి తేవాలనుకుంటున్నారు? ఎవరు దానిని నిర్మిస్తారు? ఎ·పి·ఎస్·ఇ·బి· వాళ్లా ప్రైవేటు వాళ్లా? అది తేలకుండా మేము పూర్తిచేస్తామని చెప్పారు· ఇంతవరకు దాని ప్రాథమికమైన నిర్మాణం కూడ పూర్తికాలేదు· మణుగూరు సూపర్ థర్మల్‌కు సంబంధించి ఎన్·టి·పి·సి· వారు తీసుకున్నారు· కాని ఈ ఐవ పంచవర్ష ప్రణాళికలో కూడ ఈ ఎన్·టి·పి·సి· వారు అది తెల్పలేదు· అది ఎప్పుడు కడతారు? ఎ·పి·ఎస్·యి·బి·కి యిస్తే వాళ్లు పూర్తిచేస్తామన్నారు· మన రాష్ట్రం టేకప్ చేయవలసిన పరిస్థితి పోయి ఎన్·టి·పి·సి·ని మీరు ఇన్‌క్లూడ్ చేశారు· ఆలోచించాల్సిన పరిస్థితి వుంది·

అయ్యా, మీరు 3 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు· 850 కోట్ల రూపాయలు సుమారు పెంచారు· దాదాపు 50 శాతం పెంచారు, అటు ఆర్టీసి పెంచుతున్నారు, పాల ఛార్జీలు పెంచారు, బస్సు ఛార్జీలు పెంచారు· కాని జిల్లా అభివృద్ధి పనుల గురించి మేము అడిగితే డబ్బులు లేవంటున్నారు· ఇవి ఎక్కడికి డైవర్టు అవుతున్నాయని అడుగుతున్నాను· పక్కా యిళ్ల స్థలాలు గురించి లక్షల పట్టాలు పంపిణీ చేశామనీ, వేల పట్టాలు పంపిణీ చేశామనీ అంటున్నారు· కాని ఎక్కడ చేశారు? పాపం దివాకరరెడ్డిగారు వినడానికి బాధపడుతున్నారు· వాస్తవాలు చేదుగానే వుంటాయి మంత్రిగారూ! మేము వెబుతున్నాం· మీరు సెట్‌రైట్ చేసుకోండి· మీకు మాకు ఎన్నికల రణరంగం ఎదురుపడుతోంది· మెరుగుపరచుకుంటే జనానికి ముఖం చూపించగలరు, లేకపోతే ఈ విధంగా మొహం చూపించలేరు· దయచేసి ఓపికగా వినండి· ఎంతవరకు వీటిని సెట్‌రైట్ చేసుకోగలరో చేసుకోండి· లేకపోతే చేతులు ఎత్తెయ్యండి· అంతేగాని స్పీకరుగారికి మీరు డైరెక్షన్ యివ్వడం మాత్రం భావ్యంగా లేదు· అలాగే అగ్రికల్చర్‌కి 18 గంటలు మేము యిచ్చాం· కాని మీరు 13 గంటల పాటు కరెంటు యిస్తున్నామని అంటున్నారు· అది కూడ యివ్వడం లేదు· 10 గంటలు యిస్తున్నారు· అందులో లో వోల్టేజీ వుంది· ఈవేళ ట్రాన్స్‌ఫారాలు కాలిపోవడం జరుగుతోంది· అగ్రికల్చర్ రంగంలో గాని, విద్యుత్‌రంగంలో గాని పరిస్థితిని తమద్వారా ఈ ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాం· పారిశ్రామికాభివృద్ధి గురించి మేము ఆశించింది గవర్నరుగారి స్పీచిలో పొందు పరచలేకపోయారు· పార్లమెంటులో ప్రశ్నవేస్తే చెప్పారు· మన రాష్ట్రంలో వున్న సిక్ ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, ఈ స్టేట్‌లో వున్నంతగా భారతదేశంలోనే యింక ఏ రాష్ట్రంలో కూడ లేవని మంత్రిగారే సాక్షాత్తూ పార్లమెంటులో ఒప్పుకున్నారు· 29,977 స్మాల్ స్కేల్ సిక్ యూనిట్స్ ఉన్నాయని సాహిగారు సెలవిచ్చారు· మీరు ఒకవైపు ఆంధ్ర రాష్ట్రాన్ని సత్వరంగా సమగ్రంగా పారిశ్రామికాభివృద్ధి చేస్తున్నామని యిందులో చెప్పారు· ఉన్న యూనిట్లను మూసివేయడమా అభివృద్ధి అంటే? మాకు తెలియక అడుగుతున్నాం· ఎన్నో వేల సంఖ్యలో యూనిట్లను మూసివేసూ అభివృద్ధి సాధిస్తున్నామని అంటున్నారు· ఎంప్లాయిమెంటు విషయానికి వస్తే మీ ఎన్నికల మానిఫెస్టోలో యిచ్చారు – మేము సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు యిస్తామనీ· కాని ఎన్ని ఉద్యోగాలు ఈ మూడున్నర ఏళ్లలో యివ్వగలిగారు? ఒక కోటి ఉద్యోగాలలో ఆంధ్రరాష్ట్రానికి రావాల్సిన వాటా ఎంత? ఎన్ని ఉద్యోగాలు మీరు కల్పించగలుగుతున్నారు? ఈవేళ నిరుద్యోగులు రోడ్లమీద తిరుగుతున్నారు· వాళ్లు ఎంతో ఆశతో మీ ప్రభుత్వానికి పట్టంగడితే కనీసం వాళ్ల ఆశలను వమ్ము చేసిన పరిస్థితిలో మీరున్నారు· అనాడు పార్లమెంటులో యలమంచిలి శివాజీగారు ఎం·పి·గా క్వశ్చను వేస్తే చాలా స్పష్టంగా చెప్పారు మినిస్టర్ ఫర్ స్టేట్ లేబర్ పి·ఏ· సంగ్మాగారు· Sri P.A. Sangma told Dr. Yalamanchili Sivaji that 32.6 lakh job-seekers are on the live register of Employment exchange in Andhra Pradesh, as on 30.4.1992. 1992 ఏప్రిల్ 30 నాటికి 32·5 లక్షల మంది ఆంధ్రరాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ రిజిస్టరు చేసుకున్నారని· ఉద్యోగాల కోసం మీరు ఏం ప్రయత్నం చేస్తున్నారు? కనీసం ఆలోచించాలి? మీ ప్రభుత్వం మీద ఎంతో ఆశతో యువతరం ముందువరసలో నిలబడి గెలిపించారే?

వాళ్లకు యిచ్చిన ప్రతిఫలం యిదా అని అడుగుతున్నాం· ఈవేళ స్కూల్ టీచర్లు పోస్టులు లేవు· స్కూలు బిల్డింగ్సు లేవు· ఈవేళ సెకండరీ గ్రేడు గురించి చెబుతున్నారు· బీ·ఇడ్·లో ఎంతమంది ఖాళీగా వున్నారు? ఎంప్లాయిమెంటు సెక్షనులో ఖాళీగా వున్నవి ఎన్ని? డిపార్టుమెంటల్‌గా? దయచేసి ఒక పత్రాన్ని సభకు సమర్పించాల్సిందిగా కోరుతున్నాం· ఈవేళ ఇండస్ట్రీస్‌కు సంబంధించి స్ట్రైకులు, ధర్నాలు, ర్యాలీలు, లాకవుట్‌లు భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగలేనివి జరుగుతున్నాయని కేవలం నేను వేగ్‌గా చెప్పడం లేదు, పార్లమెంటులో చెప్పిన అంశం మనవిచేస్తున్నాను· 1,270 స్ట్రైకులు, 532 లాకవుట్లు 1990-91 నాటికి అయితే అందులో 340 స్ట్రైకులు, 200 లాకవుట్లతో మన రాష్ట్రం లిస్టులో టాప్‌లో ఉందని డెప్యూటీ మినిస్టర్ ఫర్ లేబర్ హౌస్‌లో ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు·

30 అట్లాగే లా అండ్ ఆర్డర్ గురించి చెబుతాను· అధ్యక్ష, లా అండ్ ఆర్డర్ అంటే శాంతిభద్రతలు· కానీ ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలకు మారుగా అశాంతి, అభద్రత మాత్రమే రాజ్యం చేస్తోంది· 1989 నాటికి ఇప్పటికే కంపేరిటివ్ స్టేట్‌మెంట్ చదివి ప్రభుత్వానికి విన్నవిస్తాను· శాంతిభద్రతలు ఘనంగా జరిగాయని కమ్యూనిటీ డిస్ట్రిబ్యూన్స్ సందర్భంగా బాగా మెయిన్‌టెయిన్ చేశారని వారు చెప్పుకున్నారు· అందుకే తమకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను· 1989నాడు 2291 మర్డర్స్ అయితే ఈ సంవత్సరం 3472, అలాగే రేప్స్ అప్పుడు 764 కాగా ఇప్పుడు 882· కిడ్‌నాప్‌లు అబ్డక్షనులు 1989 సంవత్సరంలో 546 అయితే, ఇప్పుడు, 786, రాబరీలు అప్పుడు 957 అయితే, 1992 నాటికి 4752· డెకాయిటీలు 364 కాగా ఇప్పుడు 984· బీటింగ్ కేసులు 708 అయితే ఇప్పుడు 984, ఇదే విధంగా అన్నీ విషయాలలోనూ లా అండ్ ఆర్డర్ పరిస్థితి దిగజారి పోయింది· అధ్యక్ష, రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏవిధంగా పరిరక్షించబడుతున్నాయో వీటిని గమనిస్తేనే తెలుస్తుంది· ఇది రికార్డెడ్ ఎవిడెన్స్·

ఇక లా అండ్ ఆర్డర్ గురించి ప్రస్తావించినప్పుడు కేంద్ర మంత్రి శ్రీ వెంకట స్వామిగారు ఉన్నారు· వారి మనవడు పాపం ఎక్కడ వున్నాడో, ఎలా ఉన్నాడో, 'విక్రాస్' గురించి ఇంతవరకు అతీ గతీ లేదు· రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, మరీ కేంద్ర క్యాబినెట్‌లో, క్యాబినెట్ ర్యాంకులో వున్నారు ఆయన· పేరుకు మాత్రమే అక్కడ వున్నారుగానీ, వారు ఎటువంటి దయనీయ పరిస్థితిలో వున్నారో పాపం· రాష్ట్రంలో శాంతిభద్రతలు నిర్వహణ· ఎందుకు వున్నావు అంటే ఏ మొగుడయినా పీల్చిపిప్పి పలకడానికి ఉన్నాను, నేనేమి చేయగలను అన్న పరిస్థితిగా వుంది హోం మినిస్టరుగారి పరిస్థితి· నగరం నడిబొడ్డులో నిన్నగాక మొన్న డి·ఐ·జి· క్యాడర్‌లో వున్న నీతి, నిజాయితీ, ఉత్తమ అధికారిని పట్టపగలు 5·30, 6·00 గంటల ప్రాంతంలో పోలీస్‌కంట్రోల్ రూం దగ్గరలో లాల్ బహదూర్ స్టేడియం దగ్గర, మనం చట్టాలు చేసే శాసనసభ దగ్గరలో కాల్చి చంపితే పట్టించుకోని పరిస్థితులు శాంతిభద్రతలు ఉన్నాయంటే వాటి స్థితి గురించి ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను· కృష్ణ ప్రసాద్, డి·ఎస్·పి·ని· జె·కె·ఎల్·ఎఫ్· వారు కాల్చి చంపితే, వారు నగరంలో ప్రవేశించిన

విషయమే మనకు తెలియదు. మన ఇంటలీజెన్స్ పరిస్థితి ఆ విధంగా ఉంది. ఇకపోతే శాసన సభ్యుడు బాలరాజ్ కిడ్‌నాప్ సంగతి మనకు తెలిసిందే. అధికారులను, ఎగ్జిక్యూటివ్ స్నేడ్, జర్నలిస్ట్స్ రసూల్‌ను వంపితే దానిమీద పి.ఎల్.ఎస్. రెడ్డిగారిని కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీగా వేస్తే ఇంతవరకు ఆ కమిటీకి ప్రిలిమినరీ సిట్టింగ్ అయినా వేశారా? ఇంతవరకు రిపోర్టు ప్రభుత్వానికి పంపారా అని అడుగుతున్నాను. పంపితే అందులో అంశాలు ఏమిటని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రజాప్రతినిధిని, ఒక ట్రైబల్ శాసనసభ్యుడిని కిడ్‌నాప్ చేశారు ఇప్పుడు. ఒకప్పుడు సుధీర్‌కుమార్‌ని కిడ్‌నాప్ చేస్తే స్పెషల్ కండిషన్స్ మీద విడుదల చేయించి తెచ్చారు. ఈ విధంగా ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఏమి చేస్తుంది. వితల్‌రెడ్డిని కిడ్‌నాప్ చేస్తే ప్రభుత్వం విడిపించింది. కానీ దీనికి మేరు అసమ్మతి పేరుతో కేవలం తాత్సారం చేస్తున్నారు. మీ పార్టీలో జరిగే కుమ్ములాటలలో, ముఠా తగాదాలతో ఇప్పటికి 12 రోజులు కావస్తున్నా కూడా బాలరాజును విడిపించుకోలేని అలసత్వం, దుర్బలత్వం, నిస్సహాయత మీ పార్టీలో చోటుచేసుకున్నాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. బాల రాజు ఏ పార్టీకి చెందిన శాసనసభ్యుడు అని కాదు ప్రశ్న. ఒక ప్రజాప్రతినిధిని విడిపించ కోలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమా అని అడుగుతున్నాను. సిగ్గుగ్గులు వదిలి నిర్లజ్జగా వ్యవహరిస్తున్నారు. బాలరాజును విడిపించే పరిస్థితి మీకు ఉందా అని అడుగుతున్నాను. అసమ్మతి, చేతకానితనం, నిస్సహాయతలో మీరు మునిగిపోయి వున్నారు. వీటిని గమనించ మని కోరుతున్నాను. ఈ పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కాదు. సోషియో ఎకనమిక్ కండిషన్ ఇది తెలియచేస్తున్నాను.

ప్రకటన

శాసనసభ్యులు సర్వశ్రీ ఎ. నరేంద్ర, బద్దం బాల్‌రెడ్డిగారి అరెస్టు మరియు విడుదల గురించి

Chairman:- I am to announce to the House that Sri A. Narendra and Sri Baddam Bal Reddy were arrested at 10.45 a.m. today near "Telugu Thali" and released at 12.30. p.m."

- శ్రీ టి. సీతారాం:- సర్, ఒకనాడు అప్పటి భారతదేశ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ స్వయంగా అన్నారు. 'తెలుగుదేశం మెడాన్ ఫోడ్‌కే చలే గయా' అని. ఎక్స్‌ట్రీమిస్ట్‌ల గురించి మాట్లాడుతూ వారు అన్నారు. మరి ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చి చేతులెత్తే శారు. మీ అధికారంలో ప్రభుత్వం తలవంచిందని అంటున్నాను. రాజీవ్ హత్యకేసులో కానీ, వంగవీటి మోహనరంగ హత్యకేసులో జరిగిన అల్లర్ల మీద కానీ మీరు ఏమి విచారణ చేశారని అడుగుతున్నాను. మీ ఇష్టం వచ్చినట్లుగా కేసులన్నింటినీ ఒక్క పెన్నుపోటుతో వదిలివేశారు. ఈ ప్రభుత్వానికి సపోర్టుచేసే అటువంటి వారికి కొమ్ముకాస్తూ, అటువంటి హంతకులకు కాన్ఫిడెన్స్ కలిగిస్తున్నారు. మీరు ఒక పెన్నుపోటుతో కేసులన్నీ ఎత్తివేసి, ఈ రాష్ట్రంలో లెసెన్స్‌డ్ కిల్లర్స్‌ను తయారు చేస్తున్నారు.

ఛైర్మన్:- ఈ సమావేశాన్ని వాయిదావేస్తూ, తిరిగి సోమవారం ఉదయం 8.30 లకు శాసనసభ సమావేశమవుతుందని ప్రకటిస్తున్నాను.

(The House then adjourned at 1.40 p.m. to meet again at 8.30 a.m. Monday, the 15th February, 1993)